PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 353 | విజయవాడ, శుక్రవారం 25 జులై 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 25 July 2025 | Rs

హైడ్రో ప్రాజెక్టులతో ఆదివాసీలకు ప్రమాదం

- అదాని ఏజెన్సీగా 'అల్లూరి'ని మార్చిన ప్రభుత్వం
- రేగులపాలెం, చింతలపూడి సభల్లో వి.శ్రీనివాసరావు

2

మనకే మహిళా చెస్ కిరీటం

- ఫైనల్లో దివ్యతో తలపడనున్న హంపి
- రెండో సెమీస్ టై బ్రేక్‌లో టింగ్జీ–లీపై గెలుపు

8

సింగపూర్‌తో మైత్రి

- గత ప్రభుత్వం స్నేహాన్ని విచ్ఛిన్నం చేసింది
- మంత్రివర్గ సహచరులతో సిఎం చంద్రబాబు

మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, లోకేష్ తదితరులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి – అమరావతి

సింగపూర్‌తో పాత మైత్రిని పునర్ధరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తన సహచర మంత్రులకు వివరించారని సమాచారం. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో చంద్రబాబు విడిగా భేటీ అయ్యారు. దీనికోసమే తాను సింగపూర్ పర్యటనకు వెళ్తున్నట్లు ఆయన చెప్పారని తెలిసింది. రాష్ట్ర విభజన అనంతరం సింగపూర్ ప్రభుత్వం ముందుకువచ్చి ఎంతో సహకారం అందించిందని గుర్తు చేశారు. రాజధాని నిర్మాణం, స్టార్టప్ ఏరియా అభివృద్ధికి కన్సార్టియంతో చేయూతనిచ్చిందన్నారు. అయితే తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం సింగపూర్ కన్సార్టియంను వెళ్లగొట్టారని ఆరోపించారు. వారిపై అవినీతి ముద్ర కూడా వేశాని, చివరికి కేసులు పెట్టేందుకు కూడా ప్రయత్నించారని విమర్శించారు. ఆ దేశంతో అన్ని సత్సంబంధాలను చెడగొట్టారని ఆరోపించారు. అందుకే మళ్లీ వారితో సంబంధాలను మెరుగుపరచుకునేందుకు ప్రయత్నించాల్సి ఉందని, సీడ్ క్యాపిటల్ మినహా మరే ఇతర ప్రాజెక్టు పనులైనా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటికే సింగపూర్ ప్రతినిధులు చెబుతున్నారని సిఎం అన్నట్టు తెలిసింది.

రాష్ట్రంలో అక్రమ భవనాల క్రమబద్ధీకరణపైనా మంత్రులు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. పెట్టుబడులు, పేదలకు ఇళ్ల స్థలాలు, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, నీటి పన్ను వంటి అనేక ఇతర అంశాలు ఈ అంతర్గత భేటీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా అక్రమంగా నిర్మిస్తున్న భవనాలపై ఇన్నాళ్లూ అనుసరిస్తున్న క్రమబద్ధీకరణ విధానంపై పలువురు మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అక్రమ కట్టడాలను కూల్చివేసే అంశంపైనా చర్చ జరిగింది. ఇటువంటి నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి కూడా అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం క్రమబద్ధీకరణ చేసి తరువాత చట్టం తీసుకురావాలని నిర్ణయించారు. అవసరమైతే బిల్డింగ్ డిమాలిషన్ డ్రైవ్‌ను కూడా నిర్వహించాలని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమ కట్టడాలు నిర్మాణం కాకుండా చూడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

త్వరలో పేదలకు ఇంటి స్థలాలు

రాష్ట్రంలో నిరుపేదలకు త్వరలోనే ఇంటి స్థలాలు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు చంద్రబాబు చెప్పారు. గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని నిర్ణయించామని, ఈ కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని సహచరులకు సూచించారు. మంత్రులు దీనిపై నిశితంగా దృష్టి సారించాలన్నారు. అలాగే నాలా పన్నుపైనా చర్చ జరిగింది.

తిరుపతి తొక్కిలాటపై క్రిమినల్ చర్యలు

తిరుపతిలో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనపై జస్టిస్ సత్యనారాయణమూర్తి ఇచ్చిన నివేదికపైనా చర్చించారు. ఇందులో భాగంగానే గోసంరక్షణ అధికారి, ఒక డిఎస్‌పిపైనా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీపైనా చర్చించారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిన బాధ్యతను మంత్రులు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

నేడు 'మెట్రో'లకు టెండర్లు

విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో మెట్రో రైళ్ల నిర్మాణంపైనా చర్చ జరిగింది. శుక్రవారం ఈ రెండు మెట్రోలకు టెండర్లను పిలువన్నట్లు మంత్రులకు చంద్రబాబు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో ఏభై శాతం వాటాతో ఈ పనులు జరుగుతాయని, ఇందులో భాగంగానే విశాఖ మెట్రోకు 4,101 కోట్లు, విజయవాడ మెట్రోకు 3,497కోట్లు ప్రభుత్వ వాటాగా ఇవ్వనున్నట్లు చెప్పారు.

పొగాకు కొనుగోళ్లు పరిమితి 20 క్వింటాలే

- నిబంధన తీసుకొచ్చిన మంత్రివర్గం
- విశాఖలో పలు సంస్థలకు 128 ఎకరాలు కేటాయింపు
- రాజధానిలో రోడ్ల నిర్మాణానికి 24 గ్రామాల్లో భూ సేకరణ
- ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మ్యాన్యుఫాక్చరింగ్ పాలసీకి ఆమోదం

2

భారతీయులకు ఉద్యోగాలివ్వొద్దు

- గూగుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ హుకుం

వాషింగ్టన్ : భారత్‌సహా విదేశాల నుంచి ఉద్యోగులను నియమించడం ఆపాలని అమెరికా టెక్ కంపెనీలపై ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. స్వదేశంలోని ప్రజలకు మరింతగా ఉపాధి కల్పించేలా అమెరికన్ కంపెనీల చర్యలు వుండాలని స్పష్టం చేశారు. చైనాలో ఫ్యాక్టరీలు నిర్మిస్తూ, భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటూ, ఐర్లాండ్‌లో లాభాలు దాచుకుంటూ, అమెరికాలో అందే, సదుపాయాలు, సౌకర్యాలు అనుభవిస్తామంటే కుదరదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వదేశంలోని ఉద్యోగులను తొలగించడం లేదా తగ్గించడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. ఇకపై ఆ రోజులు చెల్లవని హెచ్చరించారు. అమెరికాను అగ్రస్థానంలో వుంచాలని సదస్సుకు హాజరైన టెక్ కంపెనీల అధిపతులను ట్రంప్ కోరారు. వాషింగ్టన్‌లో బుధవారం జరిగిన ఎఐ సదస్సులో ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా టెక్ పరిశ్రమ ప్రపంచీకరణ విధానాలను అనుసరిస్తున్నందు వల్ల తమను విస్మరిస్తున్నారనే భావన లక్షలాది మంది అమెరికన్లకు కలుగుతోందని అన్నారు.

ఎఐపై కొత్త బ్లూ ప్రింట్

ట్రంప్ ప్రభుత్వం బుధవారం ఎఐపై బ్లూ ప్రింట్‌ను విడుదల చేసింది. క్లిష్టతరమైన సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో భాగంగా పర్యావరణ నిబంధనలను సడలించింది. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ 'ఎఐ రేసును ప్రారంభించిన దేశం అమెరికాయే. గెలవబోయేది కూడా మనమే' అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మూడు కార్యనిర్వాహక ఆదేశాలపై సంతకాలు చేశారు. ఈ మార్పుల వల్ల భారత్ ఐటి నిపుణులు, ఔట్‌సోర్సింగ్ సంస్థలు మరిన్ని ఆంక్షలను, అడ్డంకులను ఎదుర్కొనే ప్రమాదం పొంచి వుంది.



స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాల అనంతరం కరచాలనం చేస్తున్న భారత, బ్రిటన్ ప్రధానులు మోడీ, కెయిర్ స్టార్మర్

భారత మార్కెట్లపై మళ్లీ బ్రిటన్ ఆధిపత్యం..!

- 90 శాతం సుంకాలు తగ్గింపు
- ప్రధానుల సమక్షంలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇలపై పెను ప్రభావం

ప్రజాశక్తి – బిజినెస్ డెస్క్

ప్రధాని నరేంద్ర మోడీ అధికారికంగా, చట్టబద్దంగా ఆంగ్లేయుల చేతికి భారత మార్కెట్‌ను అప్పగించారు. విశాల భారత మార్కెట్‌ను బ్రిటన్‌కు కట్టబెట్టేలా ఆ దేశంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం వల్ల భారత్ కంటే బ్రిటన్‌కే ఎక్కువ మేలు జరగనుందని పలు అంశాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఒప్పందం ద్వారా భారత పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థపై బ్రిటన్ ఆధిపత్యాన్ని పెంచుకోనుంది. భారత మేధో హక్కులు హరించుకుపోవడంతోపాటు ఆ దేశ ఉత్పత్తులపై సుంకాలను 90 శాతం మేర తగ్గించడంతో అవి విరివిగా దిగుమతి కానున్నాయి. దీంతో భారత్‌లో ఉపాధి దెబ్బతింటుంది.

ప్రస్తుతం బ్రిటన్‌లో పర్యటిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ, బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ సమక్షంలో గురువారం ఇరు దేశాల వాణిజ్య శాఖ మంత్రులు ఈ కీలక ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు ఇరు దేశాల మధ్య ప్రతి ఏడాది 34 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.3 లక్షల కోట్లు) మేరకు వాణిజ్యం జరుగుతుందని అంచనా. మూడేళ్లకు పైగా సుదీర్ఘంగా సాగిన చర్చల అనంతరం గత మేలో దీనిపై స్పష్టత రాగా, మోడీ పర్యటన సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. "భారత్ – బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్–2035 లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ఇరు దేశాల భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఎఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాల్లో కలిసి సాగుతాం. ఆరు బ్రిటన్ యూనివర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. క్రికెట్ తరహాలో భారత్ – బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా." అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ ఒప్పందం భారత రైతులకు, ఎంఎస్‌ఎంఇ రంగం, ఫుట్‌వేర్, ఆభరణాలు, సీఫుడ్, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులకు ప్రయోజనం చేకూరుస్తుందని మోడీ పేర్కొన్నారు. "ఈ ఒప్పందం స్కాట్లాండ్‌లోని విస్కీ డిస్టిలర్లు, లండన్, మాంచెస్టర్, లీడ్స్‌లోని సేవా రంగంలో బ్రిటిష్ కార్మికులకు మేలు చేస్తుంది" అని బ్రిటన్ ప్రధాని స్టార్మర్ పేర్కొన్నారు. బ్రెగ్జిట్ తర్వాత బ్రిటన్‌కు ఇది అతిపెద్ద వాణిజ్య ఒప్పందమని బ్రిటన్ వాణిజ్య మంత్రి జోనాథన్ రేనాల్డ్స్ తెలిపారు.

21వ శతాబ్దంలో ఈస్ట్ ఇండియా కంపెనీ

7

రాష్ట్రంలో ఎస్ఐఆర్ వద్దు

- దొడ్డిదారిన సిఎఎ అమలు చేస్తారా?: సిపిఎం
- బీహార్‌లా అయితే ప్రజాస్వామ్యానికి చేటు: టిడిపి
- బ్యాలెట్‌తోనే ఎన్నికలు: వైసిపి

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

రాష్ట్రంలో బీహార్ తరహా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పలు పార్టీలు వ్యతిరేకించాయి. ఈ విధానం వల్ల రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును లక్షలాది మంది కోల్పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశాయి. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో చీఫ్ ఎలక్టోరల్ అధికారి(సిఇఒ) వివేక్ యాదవ్ ఆధ్వర్యంలో సచివాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.జయరామ్‌లు హాజరై పార్టీ వాదనలు వినిపించారు. బీహార్‌లో ఎస్ఐఆర్‌ను సిపిఎం వ్యతిరేకించిందని, ఇటువంటి ప్రక్రియ దేశ వ్యాప్తంగా చేపట్టబోతున్నట్లు ఇసిఐ ప్రకటించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ చేపట్టే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. ఇసిఐ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలన్నారు. బీహార్ తరహా ఎస్ఐఆర్ వల్ల ఓటర్ల పౌరసత్వ హక్కును పరిశీలించే అధికారాన్ని ఇసి తన పరిధిలోకి తీసుకోవడం తీవ్ర అభ్యంతరకరం, రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. విదేశీయులను తొలగించే పేరుతో అర్హులైన మైనార్టీలను, వివిధ సామాజిక గ్రూపుల ఓట్లను తొలగించే ప్రమాదం ఉందన్నారు. కొన్నేళ్ల కిందట ఎన్ఆర్‌సిని అమలు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించినట్లు చెప్పారు. దానిని దొడ్డిదారిన అమలు చేసేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపయోగించుకుంటున్నట్లు పేర్కొన్నారు. త్వరలో తమ పార్టీ ప్రతినిధి బృందం సిఇఓను కలిసి ఈ విషయాలను వివరిస్తామని తెలిపారు.

ఓటు హక్కును పౌరసత్వంతో ముడిపెట్టరాదని టిడిపి వంటి పార్టీలు ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి వివరించినట్లు సిఇఒ దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం అమలు చేస్తున్న అప్రజాస్వామ్యక ప్రక్రియ ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా వచ్చే నెల 8వ తేదీన విజయవాడతోపాటు, రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ చేపడితే 2002 జాబితాలను పరిగణలోకి తీసుకోకుండా, 2014 విభజన దృష్టిలో ఉంచుకుని, తగు మిగతా 7లో

అనిల్ అంబానీకి ఇడి షాక్

- ఆయన గ్రూపునకు చెందిన కంపెనీలపై దాడులు
- ముంబయి, ఢిల్లీ నగరాల్లో 35కి పైగా చోట్లలో సోదాలు
- రూ.3000 కోట్ల రుణాలను క్లియర్ చేసేందుకు బ్యాంకు ఉన్నతాధికారులకు అనిల్ అంబానీ లంచాలు?

3

ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకుకోవాల్సిందే

- పార్లమెంట్ ఉభయ సభల్లో నినాదాల హోరు
- చర్చకు అంగీకరించని మోడీ సర్కారు

బీహార్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలు

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను వెనక్కి తీసుకోవాలని పార్లమెంట్ ఉభయ సభల్లో నినాదాలు హోరెత్తాయి. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మొండివైఖరి అనుసరిస్తూ, చర్చించేందుకు అనుమతించక పోవడంతో... పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నాలుగోరోజు కూడా ఎలాంటి చర్చా లేకుండానే వాయిదా పడ్డాయి. ఓటు హక్కుకు రక్షణ కల్పించాల్సిందేనని, బిజెపియేతర పార్టీల ఓటర్లను తొలగించే ప్రక్రియను నిలిపివేయాలని ప్రతిపక్ష ఎంపిల నిరసనలు కొనసాగించారు. దీంతో, రాజ్యసభ, లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితాపై చర్చను నిర్వహించాలని ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేబూని ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకెళ్లి ప్రభుత్వానికి, ఇసికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. వాయిదా తీర్మానాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చకు పట్టుబట్టారు. ప్లకార్డులు ఉపయోగించడం, సభలోని వెల్‌లోకి దూసుకెళ్లడంపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రవర్తన పార్లమెంటరీకి విరుద్ధమని, ప్రజా ధనాన్ని వృథా చేయడమేనని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా బీహార్‌లో వ్యవహరిస్తున్నారని, వెంటనే దానిపై చర్చ జరగాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు. ఓటు హక్కుకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో 11 గంటలకు ప్రారంభమైన సభను ఏడు నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటల వరకు సభను వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలోనూ అదే పరిస్థితి కొనసాగింది. దీంతో సభను శుక్రవారానికి వాయిదా వేశారు.

రాజ్యసభలోనూ ప్రతిపక్ష సభ్యుల నిరసనలు కొనసాగాయి. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ నిబంధన 267 కింద సభ్యులు సమర్పించిన నోటీసులను అనుమతించలేదు. గురువారం రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తున్నందున సభా కార్యకలాపాలు కొనసాగించడానికి అనుమతించాలని డిప్యూటీ చైర్మన్ సభ్యులను కోరారు. రాజ్యసభలో పదవీ విరమణ చేసిన సభ్యులకు వీడ్కోలు పలికారు. ఎం. మొహమ్మద్ అబ్దుల్లా, ఎన్. చంద్రశేఖరన్, ఎం. షణ్ముగం, వైకో, పి. విల్సన్ తమ పదవీకాలం ముగియడంతో సభలో తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ప్రతిపక్ష సభ్యులు నిరసన కొనసాగించారు. సముద్రపు వస్తువుల రవాణా బిల్లుపై మిగతా 7లో

బలపడనున్న అల్పపీడనం

- మూడురోజులు కోస్తాంధ్రలో భారీ వర్షాలు !
- మత్స్యకారులు వేటకు వెళ్లరాదు

శ్రీశైలం రెండు గేట్ల ద్వారా విడుదలవుతున్న వరద

ప్రజాశక్తి– యంత్రాంగం

ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతూ, వాయువ్య బంగాళాఖాతంలో మరింత బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ తెలిపారు. రానున్న 48 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా తీరాలవైపు అల్పపీడనం కదిలే అవకాశం ఉందని, దీని ప్రభావంతో కోస్తా ఆంధ్రలో ఆదివారం వరకూ అక్కడక్కడా భారీ వర్షాలు నమోదవుతాయని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అల్పపీడనం ప్రభావంతో శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందన్నారు. శనివారం ఉత్తరాంధ్రలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అల్పపీడన ప్రభావంతో అల్లూరి జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షం కురిసింది. ముంచంగిపుట్టు మండలంలో 11.5 మిల్లీమీటర్లు, హుకుంపేటలో 27.3, జి.మాడుగులలో 23.3, పెదబయలులో 19.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పాడేరులో ఏకధాటిగా కురిసిన వర్షానికి కాలువలు పొంగిపొర్లాయి. రంపచోడవరం ఏజెన్సీలో ముసురు వాతావరణం అలుముకుంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా చిరుజల్లులతో వర్షం కురుస్తోంది. గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఏజెన్సీలో వాగుల్లో ప్రవాహం పెరిగింది. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో కామయ్యపాలెం వాగు, అశ్వారావుపేట వాగుల గుండా వరద ప్రవాహం పోటెత్తుతోంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో ముసురు వాతావరణం ఏర్పడింది. వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వాతావరణం మేఘావృతమై ఉంది.



ఐఆర్‌డిఎఐ ఛైర్మన్‌గా అజయ్ సేథ్

న్యూఢిల్లీ : ఇన్సూరెన్స రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డిఎఐ) నూతన ఛైర్మన్‌గా ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి అజయ్ సేథ్ నియమితుల య్యారు. 1987 బ్యాచ్ కర్ణాటక క్యాడర్ ఐఎఎస్ అధికారి అయిన అజయ్ సేథ్‌కు ఈ బాధ్యతలను అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర ఆర్థిక సేవల విభాగంలో సేథ్ నాలుగేళ్ల కార్యదర్శిగా పని చేశారు. ఈ ఏడాది జూన్‌లో పదవీ విరమణ చేశారు. మూడేళ్ల పాటు ఐఆర్‌డిఎఐ ఛైర్మన్ పదవిలో కొనసాగుతారు. దేవాశిష్ పాండా పదవీకాలం నాలుగు నెలల క్రితమే ముగియగా.. అప్పటి నుంచి ఇది ఖాళీగా ఉంది.

'హరిహర వీరమల్లు' పై ప్రజలకు వాస్తవాలు చెప్పాలి

- చారిత్రక ఆధారాల్లేని కాల్పనిక కథ
- ప్రజల మధ్య విద్వేషాలు పెంచేలా సినిమా తీశారు
- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

'హరిహర వీరమల్లు' చిత్రం చారిత్రక వాస్తవాలపై ఆధారపడి కాకుండా ఊహాజనితమైన కాల్పనిక కథతో తీశారని, వపన్‌కల్యాణ్ అభిమానులు, ప్రజలు దీన్ని ఒక చారిత్రక ఘట్టంగా భావిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. ఈ మేరకు గురువారం డిప్యూటీ సిఎం, హరిహరవీరమల్లు సినిమా హీరో పవన్‌కల్యాణ్‌కు ఆయన లేఖ రాశారు. అపోహలతో కూడిన ఈ ఊహజనిత చిత్రం ముస్లిం వ్యతిరేక విద్వేషాలు పెరగడానికి దారి తీస్తుందని తెలిపారు. ఇది జాతీయ ఐక్యత, సమగ్రతలకు ఏమాత్రం తోడ్పడే విషయం కాదని, ఈ చిత్రం కాల్పనిక కట్టుకథ అని ప్రజలకు స్పష్టం చేయాలని పవన్ కల్యాణ్‌ను కోరారు. బాధ్యతాయుతమైన రాజకీయ హోదాలో ఉన్న పవన్ ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరముందని తెలిపారు. హరిహర వీరమల్లు పాత్రకు ఎలాంటి చారిత్రక ఆధారాలు లేవని, ఇది ఒక ఫాంటసీ సష్టి మాత్రమేనని పేర్కొన్నారు. దీంతో ముడిపడి ఉన్న మొఘల్ సామ్రాజ్యం, కోహినూర్ వజ్రం లాంటివి వాస్తవాలని, వాస్తవాలకు కట్టుకథలను జోడించడంవల్ల ప్రజలకు చరిత్రపై అపోహలు ఏర్పడతాయని తెలిపారు. కష్ణానది పరివాహ ప్రాంతంలో లభించిన కోహినూర్ వజ్రం ఆనాడు (దాదాపు 700 సంవత్సరాల క్రితం) కాకతీయుల సామ్రాజ్యానికి చేరిందని, ఆ తర్వాత ఢిల్లీ సుల్తానులకు, వారి నుండి మొగల్ చక్రవర్తులకు, వారి నుండి నాదిర్‌షాకు, వారి నుండి ఆఫ్ఘనిస్తాన్ రాజులకు, వారి నుండి పంజాబ్ సిక్కురాజుకు, అక్కడినుండి బ్రిటిష్ వారికి లభించిందని పేర్కొన్నారు. బ్రిటిష్‌వారు దానిని దొంగతనంగా లండన్ తరలించారని, ఇది చరిత్ర చెబుతున్న వాస్తవమని తెలిపారు. ఇంతవరకు అది తిరిగి భారతదేశానికి రాలేదని,. బ్రిటిష్ వారి పాత్ర గురించి ఈ సినిమాలో ఎలాంటి ప్రస్తావనా చేయకపోవడం దురదష్టకరమని పేర్కొన్నారు. మొఘలుల కాలంలో సష్టించిన సంపద వారి తదనంతరం కూడా ఇక్కడే ఉండిపోయిందని, వారు భారతదేశంలో మిగతా 7లో

హైడ్రో ప్రాజెక్టులతో ఆదివాసీలకు ప్రమాదం

అదాని ఏజెన్సీగా 'అల్లూరి'ని మార్చిన ప్రభుత్వం

రేగులపాలెం, చింతలపూడి సభల్లో వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అనంతగిరి, దేవరాపల్లి విలేకరులు

అల్లూరి ఏజెన్సీని అదాని ఏజెన్సీగా ప్రభుత్వం మార్చేసిందని, ఆదివాసీల హక్కులను కాలరాసి, వారి ఉనికికే ప్రమాదం తెచ్చిపెట్టిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణంతో గిరిజనుల, రైతుల ఉనికికే ప్రమాదమన్నారు. తక్షణం హైడ్రో పవర్ ప్రాజెక్టుల జిఒ 51ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ అల్లూరి జిల్లా అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ రేగులపాలెంలో సిపిఎం జెడ్‌పిటిసి దీసరి గంగరాజు అధ్యక్షతన, అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం చింతలపూడిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న అధ్యక్షతన బహిరంగ సభలు జరిగాయి. వీటికి పెద్ద సంఖ్యలో గిరిజనులు, ప్రజలు తరలివచ్చారు. ఆయా చోట్ల జరిగిన సభల్లో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ... పెదకోట వద్ద తలపెట్టిన హైడ్రోపవర్ ప్రాజెక్టు వల్ల ఆదివాసీ ప్రాంతాలు, పర్యావరణం దెబ్బతింటాయన్నారు. గ్రామసభ అనుమతి లేకుండా, పర్యావరణ ప్రభావాలపై సమగ్ర అధ్యయనం చేయకుండా హైడ్రోపవర్ ప్రాజెక్టులకు అనుమతులివ్వడం దారుణమన్నారు. గిరిజన సలహా మండలిలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల రద్దు కోసం తీర్మానం చేయాలన్నారు. పోడు భూములకు హక్కు పట్టాలు జారీ చేయాలని కోరారు. హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల ఉపాధి అవకాశాలు కలుగుతాయని ప్రభుత్వం చెబుతున్న మాటల్లో ఎంత మాత్రమూ నిజం లేదన్నారు. ఇప్పటికే నిర్మించిన అనేక ప్రాజెక్టుల్లో ఆదివాసీలకు ఉద్యోగాలు కల్పించలేదని విమర్శించారు. అనంతగిరి మండలంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మూడుసార్లు పర్యటించి ఆదివాసీలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారన్నారు. 300 మందికి చెప్పులు పంపిణీ చేసి మండలంలో సుమారు ఏడు వేల ఎకరాల భూమిని అదానికి ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం హైడ్రోపవర్ ప్రాజెక్టులకు అనుమతులివ్వగా వాటిని రద్దు చేయాల్సిందిపోయి సామర్థ్యాన్ని పెంచుతూ టిడిపి కూటమి ప్రభుత్వం జిఒ 51 జారీ చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల వేలాది కుటుంబాలు నిర్వాసితులుగా మారతాయన్నారు. అటవీ వనరులు, శారద, రైవాడ జలాలకు తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. ఆదివాసీల హక్కులకు భంగం కలిగితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ.. అదానికి భూములను కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తహతహలాడుతోందన్నారు. గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు ప్రజల భూములను కార్పొరేట్ సంస్థలకు ఎలా ధారాదత్తం చేసిందీ వివరించారు. ఆయా బహిరంగ సభల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, హైడ్రో పవర్ ప్రాజెక్టుల ప్రభావిత ప్రాంతాల్లోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పీసా కమిటీ సభ్యులు, ఆదివాసీ గిరిజన సంఘం, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

రేగులపాలెం సభలో అభివాదం చేస్తున్న వి.శ్రీనివాసరావు, లోకనాథం, సురేంద్ర తదితరులు

ప్రాజెక్టుల రద్దు కోసం ఏకగ్రీవ తీర్మానం

హైడ్రో పవర్ ప్రాజెక్టులను రద్దు చేయాలని, జిఒ 51ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రేగులపాలెం, చింతలపూడిల్లో జరిగిన బహిరంగ సభల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేశారు.

వారంలో డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్

- కళాశాల యాజమాన్య అసోసియేషన్‌తో ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను వారంలోపు విడుదల చేస్తామని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య అసోసియేషన్ నాయకులతో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. అసోసియేషన్ నాయకులతో రాష్ట్రసచివాలయంలో గురువారం ఆయన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశ నిర్ణయాలను అసోసియేషన్ నాయకులు మీడియాకు తెలిపారు.

డిగ్రీ కోర్సుల్లో సింగిల్ మేజర్‌లో ఎంచుకొన్న కోర్సులకు వెంటనే ఉత్తర్వులు ఇచ్చి సరళీకృత విధానాలలో అఫిలియేషన్ ప్రక్రియ ముగిస్తామన్నారు. జివో 36 మార్గదర్శకాలు సమీక్ష చేసి రూల్స్ సడలింపు చేస్తామని తెలిపారు. 30 ఏళ్ల రిజిస్టర్ లీజు సబ్మిట్ చేసిన వారికి ఐదేళ్ల గుర్తింపు అమలు చేస్తామని పేర్కొన్నారు. ఫీజులపై సమీక్ష చేస్తామని తెలిపారు. 30శాతం మేనేజ్‌మెంట్ కోటా విధానంపై విద్యాశాఖ మంత్రి తుదినిర్ణయం తీసుకోవాల్సివుందన్నారు. ఆర్‌టిఎఫ్ పెండింగ్ ఫీజులను వచ్చే నెల నుంచి విడతల వారీగా ఇస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వి చిరంజీవిరావు, రామ్‌గోపాల్ రెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు విజయ్‌భాస్కర్ రెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణజీ, రాజకుమార్ చౌదరి, ఫైనాన్స్ సెక్రటరీ రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరారెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఆగస్టు 15 నాటికి దత్తత లక్ష్యం పూర్తి

- సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో '4పి' పథకంలో భాగంగా పేదలను సంపన్నులు దత్తత తీసుకొనే తొలి విడత లక్ష్యాన్ని వచ్చే ఆగస్టు 15కు పూర్తి చేయాలని సంబంధిత జిల్లా కలెక్టర్లకు, శాఖల అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శకులు' దత్తత తీసుకునే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్, సిటీ గ్యాస్ పంపిణీ నెట్ వర్క్‌లకు సంబంధించి సచివాలయం నుంచి గురువారం జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. పి4లో ఇప్పటి వరకూ 6.57 లక్షల కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకున్నారని చెప్పారు. మిగతా లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా నీడ్ అసెస్మెంట్ సర్వే ఆగస్టు 5లోగా పూర్తి చేయాలన్నారు. 540 కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను గుర్తించి అన్ని శాఖలకు పంపామని, వాటికి అనుగుణంగా లక్ష్య సాధనకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతపురం, చిత్తూరు, కడప, సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్‌కు సంబంధించి ఆ జిల్లాల కలెక్టర్లతో సిఎస్ సమీక్షించారు. ఈ సమావేశంలో ఐటి శాఖ ముఖ్య కార్యదర్శి కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాకలాపాలకు సంబంధించిన పత్రాలన్నింటినీ డాక్యుమెంట్ అప్లోడ్ ఏజెంట్ స్పేస్‌లో అప్లోడ్ చేయాలని, ఆర్‌టిజిఎస్ లెన్స్ ప్లాట్ ఫాంను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ పి4పై కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో జెఎండి కీర్తి, ప్రణాళిక శాఖ జెఎస్ అనంత శంఖర్ తదితరులు పాల్గొన్నారు.

'నూర్‌బాషా దూదేకుల ఆర్థిక సంస్థ' ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని నూర్ బాషా దూదేకుల సామాజిక తరగతి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఆర్థిక సంస్థను ఏర్పాటు చేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడటం పట్ల టిడిపి నేత ఎస్పి సాహెచ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధీనంలో ఉన్న ఎపి నూర్‌బాషా దూదేకుల సంక్షేమం, అభివృద్ధి సంస్థ స్థానంలో నూతనంగా ఆర్థిక సంస్థను తీసుకురావడం సంతోషకరమన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి శుక్రవారం రాష్ట్రంలో ఉన్న నూర్‌బాషా, దూదేకుల వారు పాలాభిషేకాలు చేస్తారని ఆయన తెలిపారు.


క్యుపీ ఎఐ సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

క్వాంటం వ్యాలీలో క్యుపీ ఎఐ భాగస్వామ్యం

- సిఎంతో సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్ భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వ్యాలీలో క్యుపీ ఎఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం వ్యాలీ మిషన్లో భాగంగా తొలిసారి అమరావతిలో ఏర్పాటు చేస్తున్న వ్యాలీలో ఈ సంస్థ 8 క్యూబిక్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. దీనిపై గురువారం సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్ సిఎం చంద్రబాబునాయుడుతో చర్చించారు. ప్రజలకు అవసరమైన ఆవిష్కరణలు, విద్యార్థుల పరిశోధనకు ఉపయోగడే కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీంతోపాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. దీనివల్ల విద్యార్థులు, పరిశోధకులు స్టార్టప్ క్వాంటం ఆల్గారిథమ్స్ అప్లికేషన్లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలు

రాష్ట్రంలో వివిధ పంటల సాగులో ఖచ్చితత్వం, తెగుళ్లకు సబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అలాగే వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వడం ద్వారా రైతుల ఆదాయాలు మెరుగుపడేలా సాంకేతికత దోహదపడాలని సిఎం పేర్కొన్నారు. అలాగే నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ అంశాల్లో క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందని సిఎం పేర్కొన్నారు.

పిపిపి విధానంలో రాష్ట్ర హైవేలు

- రూ.వెయ్యి కోట్లతో 2 వేల కిలోమీటర్ల కొత్త రోడ్లు
- 15 రోజుల్లో సమగ్ర నివేదిక
- సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర హైవేలను పిపిపి విధానంలో అభివృద్ధి చేసేందుకు మరింత అధ్యయనం చేసి తుది నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. 20 కిలో మీటర్ల కంటే పొడవైన రాష్ట్ర హైవేలు 260 వరకూ ఉండగా, 10,200 కిలో మీటర్ల పొడవైన వీటిని పిపిపి విధానంలో చేపట్టేందుకు మూడు ఫేజ్‌లుగా అధికారులు రూపొందించిన ప్రతిపాదనలపై సిఎం సానుకూలంగా స్పందించారు. రోడ్లు, భవనాల శాఖకు సంబంధించి సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2 వేల కిలో మీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.వెయ్యి కోట్లతో కొత్తగా నిర్మించాలని సిఎం అధికారులను ఆదేశించారు. మరో రూ.500 కోట్లతో దెబ్బతిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ అంశాలపై 15 రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబరు నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రతి 50 కిలో మీటర్లకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

రేపు సింగపూర్‌కు చంద్రబాబు

- పట్టణాభివృద్ధి, పెట్టుబడులపై చర్చలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పట్టణాభివృద్ధి ప్రణాళిక, సుందరీకరణ, పెట్టుబడులపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటి, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో కూడిన బృందం ఈ నెల 26న సింగపూర్ వెళ్లనుంది. ఈ బృందంలో మంత్రులు నారాయణ పలువురు అధికారులు కూడా ఉండనున్నారు. ఈ నెల 31 వరకు ఆరు రోజుల పాటు పర్యటించనున్నారు. అక్కడి ప్రభుత్వ ప్రతినిధులు, పెట్టుబడిదారులతో వివిధ అంశాలపై చర్చలు జరపనున్నారు. వీరి పర్యటన నేపథ్యంలో ప్రవాసాంధ్రులు నిర్వహించే కార్యాక్రమాల్లోనూ వీరు పాల్గొంటారు.

పొగాకు కొనుగోళ్లు పరిమితి 20 క్వింటాలే

- నిబంధన తీసుకొచ్చిన మంత్రివర్గం
- విశాఖలో పలు సంస్థలకు 128 ఎకరాలు కేటాయింపు
- రాజధానిలో రోడ్లు నిర్మాణానికి 24 గ్రామాల్లో భూ సేకరణ
- ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీకి ఆమోదం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసే నల్ల బార్లీ పొగాకుపై రాష్ట్ర మంత్రివర్గం పరిమితి విధించింది. ఒక్కో రైతు నుంచి 20 క్వింటల్ మాత్రమే కొనుగోలు చేసేలా నిబంధన విధించింది. ఈ అంశంతో పాటు మొత్తం 48 అంశాలపై మంత్రివర్గంలో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రమంత్రివర్గ సమావేశం రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార,పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్ధసారధి విలేకరులకు వెల్లడించారు. మొత్తంగా 20 మిలియన్ టన్నుల పొగాకు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకునట్లు తెలిపారు. ఒక్కో రైతు నుంచి 1 నుంచి 20 క్వింటల్ వరకు తీసుకుంటామని, అత్యల్పం నుంచి అత్యధిక క్రమంలో సేకరిస్తామన్నారు. ఈ నెల 14వ తేది షెడ్యూల్ చేయబడిన రైతులకు ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు. డిఎల్‌పిసి నిర్ణయం ప్రకారం మరిన్ని సేకరణ కేంద్రాలను ప్రారంభిస్తుందని తెలిపారు. విశాఖపట్నంలో పలు ప్రైవేట్ సంస్థలకు 128.79 ఎకరాలు కేటాయించేందుకు ఆమోదం తెలిపామని వివరించారు. రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల కోసం 24 గ్రామాల్లో భూ సేకరణకు కింద నష్టపరిహారం ప్యాకేజ్‌కు అందించాలని నిర్ణయం తీసుకునట్లు చెప్పారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ మెట్రోపాలిటన్ కమిషనర్‌కు విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో ల్యాండ్ పూలింగ్‌లో 1941.19 ఎకరాలు సేకరించేందుకు ఆమోదం తెలిపామని చెప్పారు. రూ.10,118 కోట్ల అంచనా వ్యయంతో విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు తొలిదశ కింద రెండు కారిడార్లతో అనుమతి మంజూరు చేశామని తెలిపారు. 50:50 ప్రభుత్వ జాయింట్ వెంచర్ ఈక్విటీ ఫండింగ్ మోడల్ ప్రకారం ప్రాజెక్టు ఖర్చులో 40శాతం వరకు టెండరింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు సూత్రప్రాయం అంగీకారం తెలిపామని, ఇది కేంద్ర గృహ, అర్బన్ మంత్రిత్వ శాఖ అనుమతికి లోబడి ఎన్‌టిపి ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ-4(2025-2030)కు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్‌ఐపిబి) సమావేశంలో సుమారు రూ.80వేల కోట్లకు సంబంధించిన పెట్టుబడులకు ఆమోదం తెలిపామని వెల్లడించారు. దీనిద్వారా 1.50లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. భవిష్యత్తులో పెట్టుబడిదారులందరికీ అంతిమ గమ్యస్థానం ఎపి అయ్యేవిధంగా విధానాలు తీసుకురావడం, అందుకు అనుగుణంగా వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేశామన్నారు.

మరికొన్ని నిర్ణయాలు

- కురుకుట్టి, కర్రివలసలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు(పిఎస్‌పి)లకు అంతర్‌రాష్ట్ర సరిహద్దు వివాదాలు ఉన్నాయని, వీటిని రద్దు చేయాలని అదానీ గ్రీన్ ఎనర్జీ ప్రతిపాదనకు ఆమోదం.
- ఆరో ఇన్‌ఫ్రా కంపెనీకి సింగనమలలో కేటాయించిన పిఎస్‌పి, కర్నూల్ జిల్లాలో శ్రీజా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు కేటాయించిన విండ్ పవర్ ప్రాజెక్టులు రద్దు.
- కర్నూల్, నంద్యాల్ జిల్లాల్లో డోన్ పశ్చిమ ప్రాంతంలో 600 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును రీన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్ధనకు ఆమోదం.
- అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ప్రతిపాదనకు ఆమోదం.
- బిసి సంక్షేమ శాఖ అధీనంలో ఉన్న ఎపి నూర్‌బాషా/దూదేకుల సంక్షేమ, అభివృద్ధి సంస్థ స్థానంలో కొత్తగా ఎపి నూర్‌బాషా/దూదేకుల ఆర్థిక సంస్థ ఏర్పాటు
- సత్యసాయి జిల్లా మడకసిర మండలం ఆర్ అనంతపురము గ్రామంలోని ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఎపిఐఐసికి 439.27 ఎకరాల భూమి ఉచితంగా కేటాయింపు.
- ఆంధ్రప్రదేశ్ అనధికృత లేఅవుట్లు, ప్లాట్లు నియంత్రణ నిబంధనలు-2020(ఎల్‌ఆర్‌ఎస్) సవరణలకు ఆమోదం.
- అనకాపల్లి చేర్లోపల్లికందం గ్రామంలో 58.18 ఎకరాల ల్యాండ్ పూలింగ్ చేసేందుకు విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ కమిషనర్‌కు అనుమతి.
- ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్స్, ఎంఐజి లేఅవుట్లలో నిర్దిష్ట మార్పులను ఆమోదించేందుకు రాష్ట్రస్థాయి కమిటీ చేసిన ప్రతిపాదనలకు ఆమోదం.
- ఎపిఎండిసి 2025-26 రెండో ట్రాంచ్ బాండ్ జారీ ప్రక్రియలో రూ.5526.18 కోట్ల సబ్‌స్క్రిప్షన్ మొత్తాన్ని స్వీకరించడానికి 9.3శాతం కూపన్ రేట్‌తో బిడ్స్‌కు ఆమోదం.
- పిఎస్‌డిఎఫ్ కింద బేస్ ప్రాజెక్టు అమలుకు అవసరమైన కార్యకలాపాలను చేపట్టడానికి ఎపిట్రాన్స్‌కోకు యుటిలిటీల వినియోగానికి అధికారం ఇచ్చేందుకు ఆమోదం.
- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వన్యప్రాణులు, సాహసం, వారసత్వం, పర్యావరణ, టెంపుల్ టూరిజం సర్క్యూట్‌లను స్థాపించి ఉపాధి కల్పనకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయం.

శ్రీశైలానికి కొనసాగుతున్న వరద ప్రవాహం

ప్రజాశక్తి - యంత్రాంగం

శ్రీశైలం జలాశయం రెండు రేడియల్ క్రస్ట్‌గేట్ల ద్వారా యథావిధిగా దిగువకు నీటి ప్రవాహం కొనసాగుతోంది. రెండుగేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువ నాగార్జునసాగర్‌కు 54,406 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ జూరాల నుంచి 67,695 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 43,790 క్యూసెక్కులు కలిపి 1,01,785 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి చేరుతుంది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడుకు 24,166 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 1,598 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అదే సమయానికి జలాశయ నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 883.10 అడుగులుగా ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిలకు గాను 205.2258 టిఎంసిలుగా నమోదైంది. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో గడిచిన 24 గంటల్లో 38,119 క్యూసెక్కుల నీటితో 17.730 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను, కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో 31,508 క్యూసెక్కుల నీటితో 16.684 మిలియన్ యూనిట్ల విద్యుత్ ద్వారా, శ్రీశైలం రెండు గేట్ల ద్వారా కలిపి 1,21,056 క్యూసెక్కుల నీటిని దిగువ నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు.

మళ్లీ పెరుగుతున్న గోదావరి వరద

మూడు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, ప్రాజెక్టుల్లో సామర్థ్యానికి మించి ఉన్న నీటిని దిగువకు వదులుతుండటంతో గోదావరికి భారీగా వరద నీరు చేరుతుంది. భద్రాచలంలో గోదావరి నీటిమట్టం 21 అడుగులకు చేరి క్రమంగా పెరుగుతుండటంతో ఏలూరు జిల్లాలో పోలవరం ముంపు మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే రైతులు పత్తి సాగులో నిమగ్నమై ఉన్నారు. వరద ముంచెత్తితే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టులోకి వస్తున్న 2,37,203 క్యూసెక్కుల నీటిని జలవనరుల శాఖాధికారులు 48 స్పిల్‌వే గేట్ల నుంచి దిగువకు విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ఎగువన 28.330 మీటర్లు, స్పిల్‌వే దిగువన 18.530 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్ ఎగువన 28.500 మీటర్లు, దిగువ కాఫర్ డ్యామ్ దిగువన 17.900 మీటర్లు, ప్రాజెక్ట్ ఎగువ, దిగువ కాఫర్ డ్యాముల మధ్య 15.990 మీటర్లు నీటిమట్టం నమోదైనట్లు చెప్పారు. పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం 6.78 మీటర్లు నమోదైనట్లు సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు.

డిమాండ్ ఆధారంగా పంటల సాగు

- వ్యవసాయం రంగం సరైన దారిలో సాగాలి
- ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గవర్నర్ నజీర్
- విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం

ప్రజాశక్తి - ఉంగుటూరు (కృష్ణా జిల్లా)

వ్యవసాయం తప్పు దారిపడితే, మరేదీ సరైన మార్గంలో వెళ్లే అవకాశం ఉండదని భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్.స్వామినాథన్ చెప్పిన విషయాన్ని గమనంలో ఉంచుకుని ముందుకు సాగాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విద్యార్థులకు సూచించారు. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టు ప్రజా మందిరంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 57వ స్నాతకోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. స్వామినాథన్ చెప్పిన విషయాలను దృష్టిలో ఉంచుకొని రసాయన ఆధారిత వ్యవసాయ దుష్ప్రభావాలను గ్రహించి, నేటి వ్యవసాయ రంగం అధిక దిగుబడి, ఒత్తిళ్లను తట్టుకునే జన్యుపరంగా రూపొందించిన పంటలు, భిన్న వాతావరణాన్ని తట్టుకునే సాంకేతికతలు, పర్యావరణకు అనుకూల సాంకేతికతల వైపు వ్యవసాయ రంగం కదులుతోందని తెలిపారు. ఉత్పత్తి, ధరల ముందస్తు అంచనాలకు సంబంధించిన మార్కెట్ ఇంటెలిజెన్స్‌పై ప్రయత్నాలను ముమ్మరం చేయాలని, తద్వారా రైతులు మార్కెట్ డిమాండ్ ఆధారంగా సరైన పంటలను ఎంపిక చేసుకొని సాగు చేసి మెరుగైన ధరలను పొందాలని ఆకాంక్షించారు. పోషకాహార భద్రతపై కూడా జాగ్రత్త వహించాలన్నారు. పోషకాహారలోప సమస్యల నివారణకు పప్పుధాన్యాల ఉత్పత్తిపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. పంజాబ్ రాష్ట్ర ఎన్‌ఆర్‌ఐ కమిషన్ సభ్యుడు, విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎ వేణు ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయంలో ఉత్పత్తి స్తబ్దత, పెరుగుతున్న సాగు ఖర్చులు, తగ్గుతున్న నికర ఆదాయం, మారుతున్న వాతావరణ పరిస్థితులు, నిస్సారమైన భూములు వంటి అనేక సమస్యలను గమనిస్తున్నామన్నారు. వీటిని అధిగమించి సుస్థిరత సాధించడానికి సాగులో వైవిధ్యం సాధించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం, సేంద్రీయ వ్యవసాయ వనరులను సంరక్షించే సాంకేతికతను ఆచరించడం, బలోపేతం చేయడం వంటి అంశాలపై దష్టి సారించాలన్నారు. స్నాతకోత్సవంలో డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. వ్యవసాయ శాస్త్రంలో అత్యుత్తమ పరిశోధనలకుగాను డాక్టర్ ఎం.వి.రెడ్డి జాతీయ అవార్డు-2024ను డాక్టర్ ప్రశాంత కె.దాష్ (ఎడిజి-కమర్షియల్ క్రాప్స్, ఐసిఎఆర్, న్యూఢిల్లీ)కు, వి.రామచంద్రరావు జాతీయ పురస్కారం-2024ను డాక్టర్ పి.వి.సత్యనారాయణ (పరిశోధన సంచాలకులు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం)కు ప్రదానం చేశారు.

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తున్న గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

కడప మేయర్‌కు కమిషనర్ నోటీసు సస్పెన్షన్

- హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి, అమరావతి

మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశ నిర్వహణకు తేదీలు ప్రతిపాదించాలని కడప మేయర్‌కు కమిషనర్ ఇచ్చిన నోటీసులను హైకోర్టు గురువారం సస్పెండ్ చేసింది. గత నెల 20న మేయర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్ చేసిన తీర్మానాల అమలుకు కమిషనర్ చొరవ చూపాలంది. విచారణను ఆగస్టు 28కి వాయిదా వేస్తూ, జస్టిస్ ఎన్.హరినాథ్ గురువారం మధ్యంతర ఆదేశాలిచ్చారు. కడప మున్సిపల్ కమిషనర్ జూన్ 30, జూలై 1న ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ మేయర్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. మేయర్ తరఫున సీనియర్ లాయర్ వీఆర్ రెడ్డి కొవ్వూరి వాదనలు వినిపించారు. ఏపీ మున్సిపల్ చట్టం ప్రకారం జనరల్ బాడీ మీటింగ్ నిర్వహణ పూర్తిగా మేయర్ పరిధిలోని అంశమన్నారు. సమావేశంలో తీసుకునే నిర్ణయాలను ఎగ్జిక్యూటివ్ అధికారిగా కమిషనర్ అమలు చేయాల్సిందేనని చెప్పారు. కౌన్సిల్ హాల్‌కు తాళం వేసి ఉన్నందున కాన్ఫరెన్స్ హాల్లో గత జూన్ 20న మేయర్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారని చెప్పారు. ఈ పిటిషన్‌కు వ్యతిరేకంగా కడప మున్సిపల్ కార్పోరేషన్ తరఫున స్టాండింగ్ కౌన్సిల్ పి.వెంగళరెడ్డి ప్రతివాదన చేస్తూ, జనరల్ బాడీ మీటింగ్ నిర్వహణకు వారం రోజుల ముందు సమావేశ స్థలం, సమయం వంటి వివరాలు నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. ఎక్స్ ఆఫీసియో సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు కౌన్సిల్ హాలులో ఉన్నప్పటికీ మేయర్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం పెట్టారన్నారు. టీడీపీ ఎమ్మెల్యే మాధవీ రెడ్డి తరుపున న్యాయవాది జి. శరత్ చంద్ర వాదనలు వినిపిస్తూ ఎక్స్ ఆఫీసియో సభ్యురాలి హోదాలో ఎమ్మెల్యేకు ఇచ్చిన జనరల్ బాడీ సమావేశం జరుగుతుందనే సమాచారంలో సమావేశంలో గత నెల 18న జరుగుతుందని ఉందని, ఆ తేదీని 20వ తేదీకి మార్చినట్లు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

వేతనాల ఊసెత్తని కేబినెట్ : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మే, జూన్ నెలలో జరిగిన రీ-అపోర్షన్‌మెంట్, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో నూతన పోస్టుల ఏర్పాటుపై మంత్రివర్గంలో ఆమోదానికి నోచుకోకపోవడం, జివో లభించకపోవడం బాధాకరమైన అంశమని ఎపిటిఎఫ్ తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

31 వరకు పేర్ని, రైలేలపై కఠిన చర్యలొద్దు

- హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి

వైసిపి కార్యకర్తల సమావేశంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ మాజీ ఎమ్మెల్యేలు పేర్ని నాని, రైలే అనిల్ కుమార్‌లపై పామర్రు పోలీసులు నమోదు చేసిన కేసు విచారణ ఈ నెల 31కి వాయిదా పడింది. అప్పటి వరకు వారిద్దరిపై కఠిన చర్యలు తీసుకొవద్దని పోలీసులకు ఇచ్చిన గత ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. వైసీపీ కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం, జనసేన కార్యకర్తల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మచిలీపట్నం టీడీపీ పట్టణ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి ఫిర్యాదు మేరకు పామర్రు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లను జస్టిస్ వై.లక్ష్మణరావు గురువారం విచారించారు.

ఎంఎ విద్యార్థులకు పాఠ్యాంశంగా 'యాలై పూడ్సింది'

ప్రజాశక్తి - సత్యవేడు

అనంతపురం కేంద్రీయ విశ్వ విద్యాలయం ఎంఎ విద్యార్థులకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు రచించిన 'యాలై పూడ్సింది' కవితా సంపుటిని చేర్చారు. ఈ రచనను రెండో సెమిస్టర్‌లో పాఠ్యాంశంగా బోధించనున్నారు. చిత్తూరు జిల్లా సత్యవేడు మండలం రాజగోపాలపురం వాస్తవ్యులైన పల్లిపట్టు నాగరాజుకు 2022లో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారాన్ని ఈ రచనకే అందజేశారు. ఎంఎ విద్యార్థులకు తన కవితా సంపుటిని పాఠంగా చేర్చడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అట్టడుగు కుటుంబాల గ్రామీణ జీవితాలకు, వారి భాషకు, ముఖ్యంగా రాయలసీమ పలుకుబడికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు సబ్‌కోటా ఇవ్వాలి

- బిసి సంక్షేమ సంఘం

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లో బిసి మహిళలకు సబ్‌కోటానిస్తూ సవరణ చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంగళగిరిలో ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ... జాతీయస్థాయిలో జనగణనలో కులగణన జరిగి, ఆపై నియోజకవర్గాల పునర్విభజన చేసిన అనంతరమే మహిళా రిజర్వేషన్లను అమలు జరపాల్సి ఉందన్నారు. మహిళా రిజర్వేషన్లను దేశంలోని అన్ని తరగతుల మహిళలతో కలిపి 33 శాతం ఇవ్వడం వలన, బలహీన వర్గాలకు చెందిన ఒబిసి మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఒబిసి మహిళలకు సబ్ కోటానిస్తూ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ వెనుకబడిన తరగతుల మహిళలు ఉద్యమించాలని కోరారు. ఈ నెల 28న విజయవాడలో జరిగే ఒబిసి మహిళల రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అసమానతలపై పోరాడిన జాషువా

- వైసిపి కార్యాలయంలో ఘన నివాళులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సామాజికంగా అణగారిన వర్గాల అణచివేతపై తన సాహిత్యంతో సమరం చేసిన గొప్పవ్యక్తి గుర్రం జాషువా అని మాజీ మంత్రి వైసిపి నాయకులు ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో జాషువా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గుంటూరులో జాషువా కళాపీఠం ఏర్పాటుకు జగన్ మూడు కోట్లు ఇస్తే కూటమి ప్రభుత్వం దాన్ని నిలిపేసిందని అన్నారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ గబ్బిలం, ఫిరదౌసి, స్వేచ్ఛ, సమానతద్వం ఇలా అనేక రచనల ద్వారా అంటరానితనం, సామాజిక వివక్షపై గుర్రం జాషువా గళమెత్తారని పేర్కొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం దళితుల ఆత్మగౌరవాన్ని కాలరాస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు మరోసారి జగన్ పాలనను కోరుకుటున్నారని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు టిజెఆర్ సుధాకర్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, డాక్టర్ తిప్పేస్వామి, ఆదిమూలపు సతీష్, ఈర లక్కప్ప, కాకుమాను రాజశేఖర్, మందపాటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి 9 వైమానిక శిక్షణా సంస్థలు

- మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో విమానయాన రంగంలో భారీగా పెట్టుబడులు పలు సంస్థలు ఆసక్తి వ్యక్తం చేస్తున్నాయని, త్వరలోనే 8 వైమానిక (ఫ్లయింగ్) శిక్షణా సంస్థలు రాష్ట్రానికి రానున్నాయని రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి చెప్పారు. గురువారం ఆయనతో పలువురు పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేతలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.600 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు స్కై బర్డ్ ఏవియేషన్ లిమిటెడ్ సంస్థ ముందుకొచ్చిందని తెలిపారు. అలాగే ఎఫ్‌టిఓ-హెలీ ట్యాక్సీ సర్వీసెస్ సంస్థ రూ.210 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబర్చిందని పేర్కొన్నారు. వీటితో పాటు ఫ్లైయింగ్ శిక్షణ సంస్థ ఏర్పటుకు ఫెలిక్స్ ఏవియేషన్ సంస్థ ముందుకొచ్చిందన్నారు. ఇది శుభపరిణామని మంత్రి వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఇ-ప్లేన్ కంపెనీ, బ్లూజే ఏవియషన్, మాగ్నమ్ వింగ్స్, సర్ల ఏవియేషన్, గోల్డెల్ ఎపిలెట్స్ ఏవియేషన్ లిమిటెడ్, హరిబన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వంటి సంస్థలు పెట్టుబడులకు ముందుకు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. మరో రెండు విమాన తయారీ సంస్థలు, ఐదు ఇవి సంస్థలు, రెండు ఎంఆర్ఓ సంస్థలు, మూడు సిమ్యులేషన్స్ కేంద్రాలు కూడా రానున్నట్లు మంత్రి చెప్పారు.

సెప్టెంబర్ 15న కార్మిక శాఖ కమిషనరేట్ ముట్టడి

- ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభ అల్టిమేటం
- నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

నూతనంగా ఎన్నికైన ఆఫీసర్స్ బేరర్స్‌తో సిఐటియు నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, లేనిపక్షంలో సెప్టెంబర్ 15న కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయాన్ని వేలాది మంది కార్మికులతో ముట్టడిస్తామని ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభ హెచ్చరించింది. ఈ మేరకు గుంటూరులో రెండు రోజులపాటు జరిగిన మహాసభ నిర్ణయాలను చివరి రోజు ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు. గురువారం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మహాసభలో ప్రసంగించారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని నమ్మించి ఎన్నికల్లో గెలిచిన తర్వాత టిడిపి కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కూటమి ప్రభుత్వం కూడా సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లిస్తోందని, మరోవైపు కొత్త సెస్ వసూలు చేయడంలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. 63 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా, వారిలో 17 మందితో ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్.రమణరావు, ఆర్.వి.నరసింహారావు, కోశాధికారిగా కె.వి.గోపాలరావు, ఉపాధ్యక్షులుగా అనసూయమ్మ, సుందరబాబు, మందా సూరిబాబు, అప్పారావు, అవులయ్య, ఎ.గోపాల్, నరసింహులు, సహాయ కార్యదర్శులుగా శ్రీనివాస్, రాజు, సాంబశివ, ఈశ్వరరావు, నాగమ్మ, ఆర్.శ్రీనివాస్, రాంజీ ఎన్నికయ్యారు. మహాసభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మణరావు, డి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిబిజి ప్లాంట్ల నిర్మాణం వేగవంతం చేయండి

- రిలయన్స్ ప్రతినిధులను కోరిన మంత్రి గొట్టిపాటి రవి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్న కంప్రెస్డ్ బయోగ్యాస్(సిబిజి) ప్లాంట్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తయ్యే విధంగా పనులను వేగవంతం చేయాలని ఆ సంస్థ ప్రతినిధులను రాష్ట్ర ఇంధన శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ రిలయన్స్ ప్రతినిధులను కోరారు. ఈ ప్రాజెక్టులకు స్థలాల కేటాయింపు తదితర అంశాలపై సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. సిబిజి ప్లాంట్లతో రైతులకు మెరుగైన కౌలు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వాయుమడుగు, పిసిపల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ప్లాంట్లను మార్చి నాటికి ప్రారంభించాలని ఈ సమావేశానికి హాజరైన రిలయన్స్ ప్రతినిధులను మంత్రి కోరారు. ఇందుకు అవసరమైన సహాయం ప్రభుత్వం నుంచి అందుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో శ్రీసత్యసాయి, నంద్యాల, అనంతపురం జిల్లాల్లోనూ సిబిజి ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ట్రాన్స్‌కో జెఎండి కీర్తి చేకూరి, నెడ్‌క్యాప్ ఎండి ఎం కమలాకర్ బాబు, రిలయన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితులకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పద్మనాభం (విశాఖపట్నం)

భద్రయ్యపేటలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వపరంగా అండగా నిలుస్తామని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ జిల్లా రెడ్డిపల్లి పంచాయతీ భద్రయ్యపేటలో కిడ్నీ సంబంధిత వ్యాధులు వెలుగుచూస్తున్న నేపథ్యంలో ఆయన గురువారం ఆ గ్రామంలో పర్యటించారు. కెజిహెచ్‌లో 50 మందికి పరీక్షలు చేయగా 29 మంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదిక ద్వారా తెలిసిందన్నారు. భద్రయ్యపేటలో రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బందితో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామని, అవసరమైన వారికి తగిన వైద్యం అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ కుమార్, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కె.రామస్వామి నాయుడు తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ 'మూలపేట'కు విశాఖ పోర్టు నిధులు

- రూ.1,500 కోట్ల పెట్టుబడికి ఆసక్తి
- ఎపి మారిటైం బోర్డుకు విపిటి లేఖ

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

దేశంలోని మేజర్ పోర్టుల్లో ముఖ్యమైన విశాఖపట్నం పోర్టు అథారిటీ (విపిఎ) తన సొంత నిధులతో శ్రీకాకుళం జిల్లా మూలపేట (గతంలో భావనపాడు) పోర్టును అభివృద్ధి చేసి మెగా పోర్టుగా మారుస్తామని ఎపి మారిటైం బోర్డుకు ఇటీవల లేఖ రాయడం పోర్టుల రంగంలో చర్చనీయాంశ మైంది. రెండు వేల ఎకరాల ఉప్పు (సాల్ట్) భూములను అప్పగిస్తే, అక్కడ పోర్టు వల్ల మౌలిక వసతుల అభివృద్ధికి, పరిశ్రమల స్థాపనకు అవకాశం కలిగి ఆర్థిక కార్యకలాపాలకు తోడ్పడుతుందని పేర్కొంది. విపిఎ అభివృద్ధికి ఊతమిచ్చేలా ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)ని అభివృద్ధి చేయడానికి రూ.1500 కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు విశాఖ పోర్టు పేర్కొన్నట్లు తెలుస్తోంది. శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టు దక్షిణ తీరంలో ఉండడంతో తూర్పు తీరం నుంచి సరుకు రవాణాను అటువైపు చేర్చడం, వైజాగ్ పోర్టు ఐరన్ ఓర్, కోల్ నిల్వలను కొంతమేర అటువైపు బదలాయించడం ద్వారా కార్గోను సులభతరం చేసుకునే ప్రణాళిక పోర్టుకు ఉన్నట్లు సమాచారం.

శ్రీకాకుళం జిల్లా మూలపాడు వద్ద కొనసాగుతున్న పోర్టు పనులు (ఫైల్)

మూలపేట కథేమిటి!

2018 సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా భావనపాడు వద్ద పోర్టు నిర్మాణానికి రూ.5,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు కార్పొరేట్ కంపెనీ అదాని పోర్ట్స్ సెజ్ (ఎపిసెజ్) సిద్ధమైంది. ఈ కంపెనీపై మన దేశంలోనూ, విదేశాల్లోనూ అనేక ఆర్థిక నేరాలకు పాల్పడిన ఆరోపణలు ఉన్నాయి. అయినా, ఈ కంపెనీతో చంద్రబాబు ప్రభుత్వం ఎంఒయు కుదుర్చుకుంది. అయితే, ఎటువంటి పనులనూ ఎపిసెజ్ చేపట్టలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం భావనపాడు నుంచి కొద్దిగా ప్రదేశాన్ని జరిపి మూలపేట (అత్యంత లోతైన ప్రాంతం)లో పోర్టు నిర్మాణం 2019లో రూ.4362 కోట్లతో చేపట్టి మూడేళ్లలో పూర్తి చేసింది. విశాఖ పోర్టులో ఇక్యూ-1 బెర్తును అద్దెకు తీసుకుని ఎనిమిదేళ్లపాటు వ్యాపారం చేయకుండా వైజాగ్ పోర్టుకు ఆర్థికంగా అదాని నష్టం కలిగించారు. అదాని నుంచి ఆ బెర్తును స్వాధీనం చేసుకోవడానికి విపిఎ అధికారులు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. గంగవరం పోర్టులోని ప్రభుత్వ వాటాను జగన్ ప్రభుత్వం అదానికి కట్టబెట్టింది. దీంతో, ఈ పోర్టు అదానిపరమైంది. ఒడిశాలోని గోపాల్‌పూర్ పోర్టు కూడా అదాని ఖాతాలోనే ఉంది. ముంద్రా పోర్టు కూడా ఆయనదే. దేశంలోని ప్రధానమైన తీర ప్రాంతాన్ని అదాని వంటి కార్పొరేట్లు గుప్పిట్లో పెట్టుకునే వ్యూహానికి ప్రభుత్వ పోర్టులు వేదికగా మారుతున్నాయి. తాజాగా మూలపేట పోర్టు కోసం సైతం అదాని అర్రులు చాస్తూ కేంద్ర మంత్రివర్గం, మారిటైం బోర్డు ద్వారా విశాఖ పోర్టుపై ఒత్తిడి తెస్తున్నారనే చర్చ జరుగుతోంది. మూలపేట పోర్టుకు రూ.1.500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైన విపిఎ... పోర్టు ఆస్పత్రిని రూ.230 కోట్లకు పిపిపిలో ఇచ్చేయడానికి సిద్ధం కావడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మూలపేట పోర్టు ఎవరి ఆధీనంలో ఉంది?

2024లో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం మూలపేట పోర్టును విశ్వ సముద్ర ఇంజనీరింగ్ (విఎస్ఇ) లిమిటెడ్ సివిల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించింది. ఎపి మారిటైం బోర్డు పర్యవేక్షణలో నిర్వహణ సాగుతోంది. ఈ కంపెనీ ఇక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చేస్తోంది. ఈ కంపెనీకి ఎయిర్ పోర్టు రన్‌వేలు, నేషనల్ హైవేల నిర్మాణంలో అనుభవం ఉన్నట్లు తెలుస్తోంది. మెరైన్ డ్రెడ్జింగ్ ఆపరేషన్స్ చేస్తోంది. సొంతంగా డ్రెడ్జ్‌లు కలిగి ఉంది. మూలపేట లోతైన సహజసిద్ధమైన ఓడరేవుగా ఉండడంతో ప్రైవేట్ ఇన్వెస్టర్లు అక్కడికి చేరిపోతున్నారని ప్రచారం జరుగుతోంది. చంద్రబాబు ప్రభుత్వం పోర్టుల అభివృద్ధి, మౌలిక వసతులకు తమ వద్ద డబ్బుల్లేవని చేతులెత్తేసింది. దీంతో, మూలపేటలో బెర్తుల నిర్వహణ సహా పలు పనులను పిపిపిలో పెడుతున్నట్లు పోర్టు అధికారి ఒకరు 'ప్రజాశక్తి'కి తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన బిమ్‌స్టెక్-2025 కాన్‌క్లేవ్‌లో మూలపేట పోర్టుపై షిప్పింగ్, ఓడరేవులు, జలమార్గాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి టికె.రామచంద్రన్ విశాఖ ఎంపీ శ్రీభరత్‌తో చర్చించారు. మూలపేటలో విపిఎ పెట్టుబడి పెట్టేందుకు ఎపి మారిటైం బోర్డును ఒప్పించాలని, ఉప్పు భూముల్లో పెట్టుబడికి కేంద్రం నుంచి గ్రీన్‌సిగ్నల్ లభించేలా తాను చేస్తానని మంత్రి భరోసా ఇచ్చినట్లు సమాచారం.

దీక్షా శిబిరంలో నినదిస్తున్న గిరిజనులు, నేతలు

ఆర్అండ్ఆర్‌కు గిరిజనుల భూములే దొరికాయా?

- సాగు భూములివ్వం - తక్షణమే కొనుగోళ్లు ఆపాలి
- ఆదివాసీ గిరిజన సంఘం, సిపిఎం రిలేదీక్షలు

ప్రజాశక్తి - బుట్టాయిగూడెం (ఏలూరు జిల్లా)

పోలవరం నిర్వాసితులకు పరిహారం, పునరావాసం పథకం (ఆర్అండ్ఆర్ ప్యాకేజీ) కోసం గిరిజనుల సాగులో ఉన్న అటవీ భూములను సేకరించరాదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ, గిరిజన సంఘం, సిపిఎం డిమాండ్ చేశాయి. గిరిజనులు సాగుచేస్తున్న భూములను బలవంతంగా కొనుగోలు చేయడాన్ని తక్షణమే ఆపలని కోరుతూ ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం రిలేదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మొడియం నాగమణి, జిల్లా నాయకులు తెల్లం రామకృష్ణ, అందుగుల ఫ్రాన్సిస్ మాట్లాడారు. బుట్టాయిగూడెం మండలంలోని రెడ్డి గణపవరం పంచాయతీలో జగ్గిశెట్టిగూడెం గ్రామ గిరిజనులు సాగు చేస్తున్న ఎల్‌టిఆర్ 1/70 చట్ట భూములకు సంబంధించి సర్వే నంబర్ 87/3, 90/1, 90/3, 66/1, 64.60/3, 60/2, 58/2, 58/1, 92/5, 91/4, 54/3లో మొత్తం 35 ఎకరాల 20 సెంట్లు భూమి గత 37 సంవత్సరాల నుంచి స్థానిక గిరిజనులు సాగు చేస్తున్నారన్నారు. సదరు భూములను గిరిజనేతర భూస్వాములు ఆర్అండ్ఆర్‌లో పెట్టి పెద్దఎత్తున సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని, దీనికి బుట్టాయగూడెం మండల రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే నిలిపివేసి గిరిజనుల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు ఆపకపోతే ఆందోళన ఉధృతం

వివాదాస్పద భూముల్లో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు భూసేకరణ ఆపకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని నేతలు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎల్‌టిఆర్, 1/70 చట్ట భూములు తీసుకోబోమని చెబుతూనే దొడ్డిదారిలో కొనుగోలు చేయడానికి అన్ని ప్రయత్నాలూ చేస్తోందని ఆరోపించారు. పెద్దమొత్తంలో కమీషన్ల కోసం వివాదాల్లో ఉన్న భూములను రెవెన్యూ శాఖ ఆర్అండ్ఆర్‌లో పెట్టే ప్రయత్నం చేస్తోందని, ఈ విధానం తక్షణం విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, గిరిజన సంఘం నాయకులు ఉనుముల సూర్యచంద్రం, కొరసా జలపాలు, పూనెం దుర్గారావు, జగ్గుశెట్టిగూడెం గ్రామస్తులు ఉనుముల బాబూరావు, లక్ష్మయ్య, వెంకన్న, ఉనుముల నాగమ్మ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వీలునామా పత్రాలను టిటిడికి సమర్పించిన ట్రస్టీలు

వీలునామాతో టిటిడికి భారీ విరాళం

- మరణానంతరం రూ.3 కోట్ల విలువైన గృహం, రూ.66 లక్షలు సమర్పణ

ప్రజాశక్తి - తిరుమల

హైదరాబాద్‌కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి వైవిఎస్ఎస్ భాస్కర్‌రావు తన మరణానంతరం వీలునామా ద్వారా టిటిడికి రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతోపాటు తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షలను విరాళంగా అందించారు. హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో ఉన్న 'ఆనంద నిలయం' అనే 3,500 చదరపు అడుగులు గల భవనాన్ని ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో ఆయన టిటిడికి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. తను బ్యాంకులో దాచుకున్న సొమ్మును టిటిడి శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.36 లక్షలు, శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షలు విరాళంగా అందించాలని సంకల్పించారు. భాస్కర్‌రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్‌రెడ్డి, వి.సత్యనారాయణ, బి.లోకనాథ్‌లు వీలునామా ప్రకారం టిటిడికి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ సిహెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు.

అనిల్ అంబానీకి ఇడి షాక్

- ఆయన గ్రూపునకు చెందిన కంపెనీలపై దాడులు
- ముంబయి, ఢిల్లీ నగరాల్లో 35కి పైగా చోట్లలో సోదాలు
- రూ.3000 కోట్ల రుణాలను క్లియర్ చేసేందుకు బ్యాంకు ఉన్నతాధికారులకు అనిల్ అంబానీ లంచాలు?

న్యూఢిల్లీ : వ్యాపారవేత్త అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఊహించని షాకిచ్చింది. అనిల్ అంబానీ గ్రూపు కంపెనీలపై దర్యాప్తు సంస్థ దాడులు జరిపింది. ముంబయి, ఢిల్లీ నగరాల్లో 35కి పైగా చోట్ల, 50 కంపెనీలు, 25 కంటే ఎక్కువ మందిపై ఏకకాలంలో సోదాలు నిర్వహించినట్టు ఏజెన్సీ వర్గాలు తెలిపాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఇటీవల అనిల్ అంబానీ సంస్థ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) లోన్ ఖాతాలను ఫ్రాడ్‌గా తేల్చిన విషయం తెలిసిందే. ఇది జరిగిన కొన్ని రోజులకే ఇడి ఈ చర్యలకు దిగటం విశేషం. ప్రస్తుత ఈ సోదాలు మనీలాండరింగ్‌కు సంబంధించినవిగా తెలుస్తోంది.

సిబిఐ నమోదు చేసిన రెండు ప్రాథమిక సమాచార నివేదికల ఆధారంగా ఇడి దర్యాప్తు సాగింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్‌తో పాటు ఇతర అనుబంధ సంస్థలపై దర్యాప్తు సంస్థ ప్రధానంగా దృష్టి పెట్టినట్టుగా తెలుస్తున్నది. అనిల్ అంబానీ చేసిన మోసాలపై ది నేషనల్ హౌజింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ (ఎన్‌ఎఫ్ఆర్ఎ), బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ఇతర ఏజెన్సీలు, సంస్థలు ఈడీతో సమాచారాన్ని పంచుకున్నాయని ఏజెన్సీ వర్గాలు చెప్పాయి. "బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడిదారులు, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేయటం ద్వారా ప్రజా ధనాన్ని మళ్లించటానికి, దోచుకోవటానికి చాలా ప్రణాళికబద్ధంగా పథకం వేసినట్టు ఈడీ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఎస్ బ్యాంక్స్ లిమిటెడ్ ప్రమోటర్స్‌తో సహా బ్యాంకు

అధికారులకు లంచం ఇచ్చిన ఆరోపణల పైనా దర్యాప్తు జరుగుతుంది" అని వివరించాయి. విస్తృత దర్యాప్తులో భాగంగా అనిల్ అంబానీ గ్రూపుతో సంబంధం ఉన్న సీనియర్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లను కూడా విచారించినట్టు తెలుస్తున్నది.

అక్రమ రుణ మళ్లింపులు..

2017-2019 మధ్య ఎస్ బ్యాంకు నుంచి సుమారు రూ.3000 కోట్ల అక్రమ రుణ మళ్లింపు జరిగిందని ఆరోపణలున్నాయి. అనిల్ అంబానీ గ్రూపు కంపెనీలకు రుణాలు మంజూరు చేయటానికి ముందు.. ఎస్ బ్యాంకు ప్రమోటర్లకు, వారితో సంబంధం ఉన్న సంస్థలకు నిధులు బదిలీ అయ్యాయని ఇడి గుర్తించింది. ఈ విషయంలో లంచాలు, రుణం సంబంధాన్ని ఇడి దర్యాప్తు చేస్తోందని ఏజెన్సీ వర్గాలు చెప్పాయి. రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపు కంపెనీలకు ఎస్ బ్యాంకు లోన్ అప్రూవల్స్‌లో తీవ్రమైన ఉల్లంఘనలు జరిగినట్టు ఇడి గుర్తించింది. ఇందులో పాత క్రెడిట్ అప్రూవల్ మెమోరాండమ్స్ (సిఎఎంలు), బ్యాంకుల క్రెడిట్ పాలసీని ఉల్లంఘించి ఎలాంటి క్రెడిట్ విశ్లేషణ లేకుండా పెట్టుబడులను ప్రతిపాదించటం వంటివి ఈడీ కనుగొన్నది. రుణ నిబంధనలలో ఉల్లంఘన జరిగి.. ఈ లోన్లు అనేక గ్రూపు కంపెనీలు, షెల్ కంపెనీలకు మళ్లించబడ్డాయని ఇడి దృష్టికి వచ్చింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.3,742.60 కోట్లుగా ఉన్న రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్) కార్పొరేట్ రుణ వితరణ.. 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.8,670.80 కోట్లకు పెరిగిందనీ, ఇది ఇడి పరిశీలనలో ఉందని ఆ ఎజెన్సీ వర్గాలు వెల్లడించాయి.

ముసురులో 'తెలంగాణ'

- ముూడ్రోజులుగా వర్షాలు - హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలు గ్రామాల రోడ్లు, గ్రామాలన్నీ చిత్తడిగా మారాయి. పట్టణాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మురికి కాలువలు, డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారాయి. హైదరాబాద్‌లో బుధవారం రాత్రి నుంచి ముసురు పట్టింది. గురువారం సాయంత్రానికి కుంభవృష్టిని తలపించింది. రహదారులన్నీ జలమయమయ్యి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్‌బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, మియాపూర్, మాదాపూర్, టీహబ్, నాలెడ్జ్ సిటీ తదితర ప్రాంతాల్లో రోడ్లపై వర్షపునీరు నిలిచి కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. నిజామాబాద్ జిల్లా రామారెడ్డి మండలంలో కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల ఇళ్లు కూలిపోవడంతో అధికారులు పరిశీలించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, గంగారం మండలాల్లోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులు, కుంటలు నిండి అలుగుపారుతున్నాయి. పాకాల సరస్సుకు వరద నీరంతా చేరడంతో నిండుకుండలా మారింది. హనుమకొండ జిల్లా పరకాలలో చలివాగు అలుగుపోస్తుంది. పంటపొలాలు నీట మునిగాయి. చత్తీస్‌గఢ్, ఒడిశాతో పాటు తెలంగాణలోనూ కురుస్తున్న వర్షాలతో రిజర్వాయర్లలోకి వరదనీరు చేసి జలకళను సంతరించుకున్నాయి. కాగా, మరో రెండు రోజులపాటు వర్షాలు ఉండటంతో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

మహబూబాబాద్ జిల్లా దొర్నకల్ సమీపంలో పొంగి పొర్లుతున్న మున్నేరువాగు

నిండుకుండలా జలాశయాలు

రాష్ట్రంలోని జలాశయాలన్నీ నిండుకుండలా తొణికిసలాడుతున్నాయి. నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే మరో మూడు రోజుల్లో సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంటుంది. నాగార్జున సాగర్ జలాశయ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, గురువారం రాత్రికి 577 అడుగులకు చేరుకుంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు 1,21,400 క్యూసెక్కుల నీరు వస్తుండగా సాగర్ కుడికాలువ ద్వారా 511 క్యూసెక్కులు, ఎడుమ కాలువ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 3972 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు మొత్తంగా 6283 క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. అలాగే, జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి వరద తగ్గడంతో గేట్లను మూసివేశారు. జూరాల సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా 8.9 టీఎంసీల నీరు ఉంది. నెట్టెం పాడుకు 750, బీమాకు 650, కోయిల్‌సాగర్‌కు 315, కుడి కాలువకు 820, ఎడమ కాలువకు 550 క్యూసెక్కులు మొత్తం 42134 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు.

సంపాదకీయం

ఇదా 'సంక్షేమం'?

రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని నిలదీయడంతో సాంఘిక సంక్షేమ వసతి గృహాల దుస్థితి మళ్లీ చర్చలోకి వచ్చింది. పేద విద్యార్థులకు కనీస వసతులు కల్పించటంలో మన పాలకులు ఎంత నిర్లక్ష్యంగా, నిర్బాధ్యతగా... నిర్లక్ష్యంగా, నిర్బూచీగా వ్యవహరిస్తారో చెప్పటానికి హైకోర్టు ధర్మాసనం ఉదహరించిన లెక్కలే సాక్ష్యం. మచ్చుకు ఐదు హాస్టళ్లను పరిశీలిస్తేనే ఇన్ని వైఫల్యాలూ, విస్తు పోయే విషయాలూ బయటపడ్డాయి. మారుమూల మండలాల్లో, గిరిజన ప్రాంతాల్లో వసతి గృహాలను సందర్శిస్తే మరిన్ని దుర్భర పరిస్థితులు కళ్లకు కడతాయి. నామమాత్రపు నిధుల కేటాయింపుతో, అరకొర వసతుల కల్పనతో సంక్షేమ విద్యార్థులు ఎలాంటి సమస్యల మధ్య చదువుకోవాల్సి వస్తుందో తెలిసొస్తుంది. అసలు ఇవి చదువుకు ఆసరా కేంద్రాలా? లేక చిన్నపాటి కారాగారాలా? అన్న సందేహాన్ని కలిగిస్తాయి.

రాష్ట్రంలోని దాదాపు ఐదు వేల సంక్షేమ హాస్టళ్లలో ఆరు లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ విద్యార్థుల కోసం ఎన్ని నిధులు కేటాయిస్తున్నారో, ఏయే వసతులు కల్పిస్తున్నారో, క్షేత్రస్థాయి పరిస్థితులు ఎలా ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియంది కాదు. రెండొందల మంది విద్యార్థులకు రెండే టాయిలెట్లు ఉండడం, 16 మంది విద్యార్థులు ఒకే గదిలో పడుకోవాల్సి రావడం ... హైకోర్టు నియమిత బృందం పరిశీలనలో వెల్లడైన నిజాలు. ఆ కమిటీ సందర్శించని వేలాది హాస్టళ్లలోనూ ఇదే దుస్థితి ఏళ్ల తరబడి కొనసాగుతోంది. చుట్టూ రక్షణ గోడ లేకపోవడం, వాష్‌రూముల కొరత, తాగునీటి ఇబ్బందులు, స్నానానికి సమీప వాగులను ఆశ్రయించటం, అన్నంలో పురుగులు, కిటికీలు తలుపులూ సరిగ్గా లేని గదులూ ... రాష్ట్రంలో ఏ సంక్షేమ హాస్టల్‌ను సందర్శించినా ఇందులో రెండో, మూడో సమస్యలు తారసపడకుండా ఉండవు. చలికాలంలో నేల మీద పడుకొని గజగజా వణకటం తప్ప వేరే ఏర్పాట్లు లేని వసతి గృహాలు ఎన్నో! 'మీ పిల్లలనైతే ఇలాగే పడుకోబెడతారా?' అంటూ హైకోర్టు ధర్మాసనం సంబంధించిన అధికారులను, తద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయటంలో ఆవేదనతో కూడిన ఆగ్రహం ఉంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వమూ, అధికార యంత్రాంగమూ నిండు మనసుతో స్వీకరించి, తదనుగుణంగా స్పందిస్తాయా అన్నది సందేహమే! ఎందుకంటే- స్వయంగా హైకోర్టు ఇలా జోక్యం చేసుకొని, ప్రశ్నించటం, పరిస్థితిని చక్కదిద్దమని ఆదేశించటం ఇదే మొదటిసారి కాదు. గతేడాది కూడా ఒక కేసులో తీర్పునిస్తూ- సంక్షేమ హాస్టళ్లను ఎంత బాధ్యతాయుతంగా నిర్వహించాలో చాలా వివరణాత్మకంగా సూచనలు చేసింది. వాటిని ఆచరించటంలో పాలకుల పట్టింపులేని తనం నేటికీ కొనసాగుతూనే ఉంది.

నయా ఉదారవాద ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాక - సంక్షేమానికి కోత పెట్టటం, కార్పొరేట్లకు దోచి పెట్టటం ప్రభుత్వాలకు ఒక అలవాటుగా మారిపోయింది. ఇందులో భాగమే అరకొర నిధులతో హాస్టళ్లను నిర్వహించటం, విద్యార్థులు అవస్థలతో సతమతమవుతున్నా తమకేమీ పట్టనట్టు వ్యవహరించటం. ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థి సంఘాలు హాస్టళ్లలో సర్వేలు నిర్వహించి, సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తున్నాయి. ఇప్పుడు హైకోర్టు ప్రస్తావించిన సమస్యలు వంటి వాటినే సోదాహరణంగా అధికారుల ముందు ఏకరువు పెడుతున్నాయి. యూనివర్సిటీల్లో, ట్రిపుల్ ఐటిల్లో, సంక్షేమ హాస్టళ్లలో కొలువై ఉన్న సమస్యలపై ఏటా విద్యార్థులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. చదువుకోవాల్సిన విద్యార్థులు కనీస వసతులపై పోట్లాడాల్సిన స్థితిలోకి ప్రభుత్వ నిర్వాహకమే నెట్టి వేస్తోంది. హైకోర్టు తాజా జోక్యంతోనైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలి. విద్యార్థులు నిశ్చింతగా చదువుకునే వాతావరణాన్ని కల్పించాలి. జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలి. హాస్టళ్లకు రక్షణ గోడలు, అవసరమైనన్ని మరుగుదొడ్లు, గదులు; విద్యార్థినులకు ప్రత్యేక రక్షణ వంటివి ఏర్పాటు చేయాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలి. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణను మొక్కుబడిగా తీసుకోకుండా- మెరుగైన సమాజ నిర్మాణానికి అది అత్యంత కీలకమైన బాధ్యతగా తీసుకోవాలి. అప్పుడే బడుగు, బలహీన వర్గాల బతుకుల్లో విద్యా ప్రకాశం వెల్లివిరిస్తుంది.

మహనీయుల మాట

విజ్ఞానం ద్వారా
బలమైన తాత్వికత,
నిజాయితీ, బుద్ధి కుశలత
లభిస్తాయి.
శ్రమ పట్ల
గౌరవం ఏర్పడుతుంది.

- గోర్కీ
ప్రసిద్ధ రష్యన్ రచయిత.

అంతర్జాతీయం

పాలస్తీనాను తుడిచిపెట్టే పన్నాగం

2023 సెప్టెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు ప్రసంగిస్తూ 'గ్రేటర్ ఇజ్రాయిల్' భౌగోళిక హద్దుల గురించి వివరించాడు. అందులో పాలస్తీనా, లెబనాన్‌ల ఊసే లేదు. చివరికి ప్రస్తుతం సిరియా ఆధీనంలో ఉన్న గోలన్ హైట్స్‌ను కూడా 'గ్రేటర్ ఇజ్రాయిల్'లో అంతర్భాగంగా నిస్సిగ్గుగా ప్రకటించాడు. ఇజ్రాయిల్ దురాక్రమణ పూరిత విస్తరణ కాంక్షకు కళ్ళెం వెయ్యాల్సిన అమెరికా ఒక వైపున తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం జరగాలంటూ ప్రకటనలు ఇస్తూ రెండో వైపు నుండి ఇజ్రాయిల్‌కు భారీగా ఆయుధ, ఆర్థిక సాయాన్ని అందిస్తూ రెండు నాల్కల వైఖరి ప్రదర్శిస్తున్నది. అమెరికా ఇస్తున్న ఊతంతో ఇజ్రాయిల్ మరింత పేట్రేగిపోతున్నది. పాలస్తీనా ప్రజానీకాన్ని ఆకలితో మాడ్చి చంపాలనే దిగజారుడు వ్యూహం పన్నుతున్నది.

ఆర్. అరుణ్ కుమార్

'పాలస్తీనా వాసులకు మెరుగైన భవిష్యత్తు అందించడానికి కలిసి వచ్చే దేశాలతో పని చెయ్యడానికి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు కృషి చేస్తున్నాయి' అని 2025 జులై 7న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సమావేశంలో ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించాడు. పాలస్తీనియన్లకు మెరుగైన భవిష్యత్తు అందిస్తామని ప్రకటించిన దేశాలను గుర్తించడానికి అమెరికాతో కలిసి అతి సన్నిహితంగా కృషి చేస్తున్నామని, ఈ దిశగా అనేక దేశాలకు భాగస్వామ్యాన్ని కల్పించడం దాదాపు ఖరారు కావస్తుందని కూడా స్పష్టం చేశాడు.

తద్వారా ఆక్రమణదారు దేశం మరింత పరాయి భూభాగాన్ని కలిపేసుకోవాలన్న పన్నాగాన్ని నిస్సిగ్గుగా బయట పెట్టాడు. గాజా, వెస్ట్‌బ్యాంక్ భూభాగంలో నివసిస్తున్న పాలస్తీనియన్లను తరిమేసి 'గ్రేటర్ ఇజ్రాయిల్'ను నెలకొల్పుకోవాలన్న ఇజ్రాయిల్ దుష్ట బుద్ధికి ఇది తార్కాణం. ప్రపంచ భౌగోళిక పటం నుండి పాలస్తీనాను తుడిచి పెట్టాలన్న దుర్మార్గపు ఆలోచన ఇది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన అనంతరం 1948లో ఐకరాజ్యసమితి తీర్మానం ద్వారా పాలస్తీనా భూభాగం నుండి వేర్పాటు చేసిన దేశం ఇజ్రాయిల్ అన్న వాస్తవాన్ని అంతర్జాతీయ సమాజం మరిచిపోవాలని ఇజ్రాయిల్ పాలకులు ఆశిస్తున్నారు. పాలస్తీనా ప్రజలు చెల్లిస్తున్న మూల్యం ద్వారా ఇజ్రాయిల్ నానాటికీ తన సరిహద్దులను విస్తరిస్తూ వస్తున్నది.

ఇజ్రాయిల్ దురాక్రమణదారీ అణచివేతను ప్రపంచ దేశాల్లోని లక్షలాది మంది ప్రజానీకం తీవ్రంగా నిరసిస్తున్నారు. కానీ మితవాద శక్తులు ఇజ్రాయిల్ దురాక్రమణ వైఖరిని మరింతగా ప్రోత్సహిస్తున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లోపాయకారీగా ఇజ్రాయిల్‌తో కుమ్మక్కయ్యింది. ఇజ్రాయిల్ దురాక్రమణ విధానాలకు కొమ్ము కాసే బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసం మితవాద శక్తులన్నీ దగ్గరవుతున్నాయి. ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనా ప్రత్యేక ప్రతినిధిగా ఉన్న ఫ్రాంచెస్కా అల్బనీస్ ఇజ్రాయిల్ సాగిస్తున్న జాతి హత్యాకాండకు ఏయే బహుళజాతి కంపెనీలు తోడ్పడుతూ, అందుకు బదులుగా పొందుతున్న వ్యాపార ప్రయోజనాలను కళ్ళకు కట్టినట్లుగా వివరిస్తూ ఒక నివేదిక విడుదల చేశారు. పాలస్తీనాలో కొనసాగుతున్న దారుణ మానవ మారణకాండ, విస్థాపన, పునరావాస కల్పనలను లాభాలు దండుకునే వ్యాపారంగా ఎలా మార్చేశారో ఈ నివేదిక బట్టబయలు చేసింది.

లాక్‌హీడ్ మార్టిన్, ఎల్బిట్ సిస్టమ్స్ (ఈ కంపెనీ అదాని గ్రూప్‌తో కలిసి హైదరాబాద్‌లో డ్రోన్ల ఉత్పత్తి సాగిస్తున్నది), గూగుల్, ఐ.బి.యం, అమెజాన్, మైక్రోసాఫ్ట్, హెవ్‌లెట్ పాకర్డ్, కాటర్ పిల్లర్ ఇన్ కార్పొరేషన్, హెచ్.డి హ్యూండాయ్, వోల్వో గ్రూప్, చెవ్రాన్, బిపి ఎయిర్ బినిబ్, బుకింగ్ డాట్ కమ్ వంటి సంస్థలతో పాటు ఆర్థిక దిగ్గజ కంపెనీలైన బ్లాక్ రాక్, వాన్‌గార్డ్ కంపెనీలు కూడా ఈ దుర్మార్గంలో పాలు పంచుకుంటున్నాయి.

డొనాల్డ్ ట్రంప్ సమక్షంలోనే నెతన్యాహు చేసిన ప్రకటనను బట్టి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు రెండూ పాలస్తీనా దేశాన్ని గుర్తించడానికి గానీ, రెండు రాజ్యాల పరిష్కారానికి గానీ సిద్ధంగా లేవని స్పష్టమవుతుంది. గ్రేటర్ ఇజ్రాయిల్ స్థాపన ద్వారా పాలస్తీనాను ఉనికిలో లేకుండా చెయ్యాలనేదే వాటి లక్ష్యంగా కనబడుతున్నది. అందుకు అవసరమైతే పాలస్తీనా ప్రజానీకం మొత్తాన్నీ తుడిచి పెట్టడానికి కూడా అవి సిద్ధపడినట్లుగా మనం అర్థం చేసుకోవచ్చు.

గత 22 నెలలుగా ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజానీకం మీద దారుణ మారణకాండకు పాల్పడుతున్నది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయిల్ మీద హమాస్ చేసిన దాడికి ప్రతిగా చేపట్టిన సైనిక చర్య ఉగ్రవాదాన్ని అంతమొందించడానికి ఉద్దేశించినదే అని తొలుత ఇజ్రాయిల్ నమ్మబలికింది. కానీ రాను రాను దాని అసలు లక్ష్యం గాజా, వెస్ట్ బ్యాంక్‌ల సహా మొత్తం పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించుకోవడం అని బట్టబయలు అయ్యింది.

2025 జులై 10 నాటికి గాజాలో 57,680 మంది మరణించారు. 137,409 మంది గాయాల పాలయ్యారు. మరో 14,000 మంది ఆచూకీ లేకుండా పోయారు. ప్రతి 20 నిమిషాలకు ఒక శిశుమరణం సంభవిస్తున్నది. యూనివర్శిటీ ప్రొఫెసర్ల బృందం చేపట్టిన క్షేత్ర స్థాయి అధ్యయనం ప్రకారం మరణించిన వారిలో 56.2 శాతం మంది మహిళలు, పిల్లలు, వృద్ధులు ఉన్నారు. 2023 అక్టోబరు నుండి 25 జులై వరకూ ఇజ్రాయిల్ గాజా మీద 85,000 టన్నుల బాంబులు కురిపించింది. అంటే గాజా లోని ప్రతి కిలోమీటరుకు 233 టన్నుల బాంబులు కురిపించినట్లు. గాజా ప్రపంచంలోనే అత్యధిక జన సాంద్రతగల ప్రదేశం. ప్రతి చదరపు కిలో మీటరులో 5,967 మంది జనాభా నివసించే ప్రాంతం గాజా. ఈ లెక్కన గాజాలో నివసించే ప్రతి పాలస్తీనా పౌరుడి మీద 39 టన్నుల బాంబులు కురిపించింది ఇజ్రాయిల్. క్రూరత్వానికి ఇంతకుమించిన నిర్వచనం మరొకటి ఉండదు.

వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ సైనికులు, సెటిలర్లు కలిసి 202 మంది పిసిపిల్లల సహా 1000 మంది పాలస్తీనియన్లను హతమార్చారు. 9,230 మంది గాయపడ్డారు. అక్టోబరు 2023-జులై 2025 మధ్య కాలంలో వెస్ట్ బ్యాంక్ మీద 1800 దాడులు జరిగాయి. ఈ దాడులు మూలంగా 3,091 మంది పాలస్తీనియన్ల నివాస గృహాలు ధ్వంసం అయిపోయాయి. 3091 మంది నిరాశ్రయులు అయ్యారు.

ఇజ్రాయిల్ దురాక్రమణ దాడులు పాలస్తీనాతో పాటు దక్షిణాసియా ప్రాంత దేశాలకూ విస్తరించాయి. లెబనాన్, సిరియా, యెమన్, ఇరాక్ దేశాల మీద విచక్షణా రహితంగా వైమానిక దాడులకు పాల్పడింది. తాజాగా ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని యుద్ధానికి తెగబడింది. ఈ దాడులు మూలంగా రోజురోజుకీ పౌరమరణాల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. ఇరాన్ మీద 12 రోజుల పాటు సాగించిన దాడుల మూలంగా 4000 మంది పౌరులు మరణించారు. మొత్తంగా చూస్తే దక్షిణాసియా దేశాల మీద ఇజ్రాయిల్ చేసిన దాడులతో 65,000 మంది పౌరులు మృతి చెందారని ఒక అంచనా.

విస్తృత విధ్వంసం

ఇజ్రాయిల్ దాడులు మూలంగా గాజా ప్రాంతంలో నివసిస్తున్న 23 లక్షల మంది జనాభాలో 90 శాతం మంది అనేక మార్లుగా విస్థాపనకు గురయ్యారు. ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం గాజాలోని ప్రతి 10 ఇళ్ళలో తొమ్మిది ఇళ్ళు ధ్వంసమైపోయాయి. 92 శాతం ప్రధాన రహదార్లు ఎందుకూ కొరగాకుండా పోయాయి.

ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ చేసిన దాడులు మూలంగా గాజాలో 84 శాతం ఆరోగ్య సేవా కేంద్రాలు శిథిలాల కుప్పలుగా మారాయి. దాదాపుగా ప్రతి ఆసుపత్రి కూడా బాంబు దాడులకు గురికావడం వల్ల ప్రస్తుతం గాజాలో ఏ ఆసుపత్రీ పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందించే పరిస్థితిలో లేదు. ఇంటెన్సివ్ కేర్, సర్జికల్, ఎమర్జెన్సీ కేంద్రాలకు కూడా తగినన్ని మందుల సరఫరా లేని మూలంగా కనాకష్టంగా నడుస్తున్నాయి.

గాజాలో 70 శాతం తాగునీరు, మురుగునీటి పారుదల సౌకర్యాలు దెబ్బతినిపోయాయి. 88.8 శాతం పాఠశాలలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ప్రాథమిక సౌకర్యాల నష్టానికి తోడు గాజా వెస్ట్ బ్యాంక్‌లో నివసిస్తున్న పాలస్తీనా ప్రజానీకం జీవనోపాధులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పాలస్తీనా సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ అంచనాల ప్రకారం నిరుద్యోగం ఆందోళనకర స్థాయికి ప్రబలిపోయింది. 2023 అక్టోబరు నాటికి 45 శాతంగా ఉన్న నిరుద్యోగిత రేటు 2024 చివరి నాటికి 68 శాతానికి చేరుకుంది. ఇందులో 15-29 సంవత్సరాల వయసులో ఉన్నవారు 74 శాతం మంది. వీరంతా చదువులు, శిక్షణ పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం వేచి ఉన్నవారే. వెస్ట్‌బ్యాంక్‌లో కూడా ఇజ్రాయిల్ దాడులు నిర్బంధాల మూలంగా స్థానిక ఆర్థిక వ్యవస్థ దెబ్బతినిపోయింది. 2023 చివరి నాటికి 1,83,000గా ఉన్న నిరుద్యోగుల సంఖ్య 2024 నాటికి 3,13,000కు చేరింది. 18 శాతం నిరుద్యోగం 31 శాతానికి పడిపోయింది.

ఒక్క ఉత్తర గాజా ప్రాంతంలోనే మొత్తం వ్యవసాయ యోగ్య భూమిలో మూడోవంతు సాగుకి లాయకీ అయిన భూమి ఉన్నది. ఆహార పంటలు, కూరగాయలు, పండ్లు, ఆలివ్ చెట్లు విస్తారంగా పండే భూములు ఇవి. ఇజ్రాయిల్ దాడుల మూలంగా రోజుకి 20 లక్షల డాలర్ల వ్యవసాయ నష్టం వాటిల్లుతుంది. ఐక్యరాజ్యసమితి అనుబంధ ఆహార, వ్యవసాయ సంస్థ నివేదిక ప్రకారం ఆహారానికి వినియోగించే పాడి పశువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. గొర్రెలు 36 శాతం, మేకలు 39 శాతం తగ్గిపోయాయి. ఆవులు 3.8 శాతానికి పడిపోయాయి. ఇక కోళ్లు దారుణంగా 1.4 శాతానికి పడిపోయాయి.

ఇజ్రాయిల్ దాడుల మూలంగా గాజాలో సాగునీటి వ్యవస్థ మూడింట ఒక వంతు దెబ్బతిని పోయింది. అటు ఆదాయ వనరు ఇటు పౌష్టికాహార వనరుగా ఉన్న చేపల వేట ఘోరంగా దెబ్బతిని పోయింది. 70 శాతం వేట పడవలు ధ్వంసమయ్యాయి.

మానవతా సాయంగా వివిధ సంస్థలు, దేశాలు పంపిన ఆహార పదార్థాల సరఫరాలను గాజా, వెస్ట్ బ్యాంక్‌లలో ప్రవేశించకుండా ఇజ్రాయిల్ నిలిపివేస్తున్నది. 2025 ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకూ రెండు నెలల పాటు గాజాలోకి ఎలాంటి ఆహార పదార్థాల సరఫరాలూ అందకుండా ఇజ్రాయిల్ నిలువరించింది. గాజా ప్రజానీకం క్షామం బారినపడే తీవ్ర ప్రమాదంలో ఉందని ఐక్యరాజ్యసమితి హెచ్చరించినా ఇజ్రాయిల్ లెక్క చేయలేదు.

ఆహారాన్ని ఆయుధంగా వాడుతున్న తీరు

అమెరికా దన్నుతో గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జి.హెచ్.ఎఫ్) పేరిట ఒక ప్రైవేటు ఎన్జీఓ సంస్థ 2025 మే 26న గాజాలో ఆహార పదార్థాల సరఫరా కార్యక్రమ నిర్వహణకు పూనుకున్నది. అయితే ఈ సంస్థ ఇజ్రాయిల్ పక్షపాత వైఖరిని అనుసరిస్తున్న కారణంగా ఐక్యరాజ్య సమితిగానీ, అపన్న దేశాలు గానీ జి.హెచ్.ఎఫ్ తో సమన్వయం చేసుకుని పని చెయ్యడానికి నిరాకరించాయి. జి.హెచ్.ఎఫ్ సాకున ఇజ్రాయిల్ ఆహారాన్ని ఆయుధంగా వాడుతున్నదనీ, ఇది 'యుద్ధ నేరం' అని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది.

ఇజ్రాయిల్ మాత్రం ఐక్యరాజ్యసమితికి అనుమతి నిరాకరిస్తూ జి.హెచ్.ఎఫ్ మాత్రమే ఆహార పదార్థాల సరఫరాను నిర్వహించడానికి అనుమతిస్తున్నది. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హైకమిషనర్ అధికారిక ప్రతినిధి థామీన్ అల్ ఖీతాన్ జి.హెచ్.ఎఫ్ కార్యకలాపాల గురించి వివరిస్తూ సాయం కోసం పంపిణీ కేంద్రాలకు వచ్చిన పాలస్తీనియన్ల మీద ఇజ్రాయిల్ సైనికులు జరిపిన కాల్పులలో 410 మంది చనిపోయినట్లు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి తదితర దాతలు పంపిన మానవతా సాయాన్ని అందుకోవడానికి వచ్చిన పాలస్తీనియన్ల మీద కూడా ఇజ్రాయిల్ సైనికులు జరిపిన కాల్పులలో మరో 93 మంది మరణించారని, మరో 3000 మంది తుపాకి కాల్పుల వల్ల తీవ్రంగా గాయపడ్డారని కూడా వివరించారు.

పాలస్తీనా శరణార్థులకు సాయం అందించే ఐక్యరాజ్య సమితి విభాగం యు.ఎన్.ఆర్. డబ్ల్యూ.ఎ అధిపతి ఫిలిప్పీ లాజ్జరినీ ఇజ్రాయిల్ సైన్యం దురాగతాలను తీవ్రంగా ఖండించారు. జి.హెచ్.ఎఫ్ నడుపుతున్న పంపిణీ కేంద్రాలు మృత్యు కుహరాలుగా మారాయనీ, అవి కాపాడిన ప్రాణాల కంటే తీసిన ప్రాణాలే ఎక్కువగా ఉన్నాయని ఘాటుగా విమర్శించారు.

పాలస్తీనాలో జరుగుతున్న ఈ దారుణ మానవ మారణకాండను నిలవరించడానికి ఇజ్రాయిల్‌ను అదుపు చెయ్యాల్సింది పోయి మితవాద దేశాధినేతలు బహుళజాతి కార్పొరేషన్‌ల దన్నుతో 'గ్రేటర్ ఇజ్రాయిల్' లక్ష్యాన్ని సాకారం చేసుకోమని ప్రోత్సహిస్తున్నాయి. 2023 సెప్టెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు ప్రసంగిస్తూ 'గ్రేటర్ ఇజ్రాయిల్' భౌగోళిక హద్దుల గురించి వివరించాడు. అందులో పాలస్తీనా, లెబనాన్‌ల ఊసే లేదు. చివరికి ప్రస్తుతం సిరియా ఆధీనంలో ఉన్న గోలన్ హైట్స్‌ను కూడా 'గ్రేటర్ ఇజ్రాయిల్'లో అంతర్భాగంగా నిస్సిగ్గుగా ప్రకటించాడు. ఇజ్రాయిల్ దురాక్రమణ పూరిత విస్తరణ కాంక్షకు కళ్ళెం వెయ్యాల్సిన అమెరికా ఒక వైపున తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం జరగాలంటూ ప్రకటనలు ఇస్తూ రెండో వైపు నుండి ఇజ్రాయిల్‌కు భారీగా ఆయుధ, ఆర్థిక సాయాన్ని అందిస్తూ రెండు నాల్కల వైఖరి ప్రదర్శిస్తున్నది. అమెరికా ఇస్తున్న ఊతంతో ఇజ్రాయిల్ మరింత పేట్రేగిపోతున్నది. పాలస్తీనా ప్రజానీకాన్ని ఆకలితో మాడ్చి చంపాలనే దిగజారుడు వ్యూహం పన్నుతున్నది.

పాలస్తీనా భూభాగాన్ని పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఇజ్రాయిల్ దూకుడుగా పనిచేస్తున్నది. రాబోయే రెండు నెలల్లో (2025 జులై చివరి నాటికి) గాజాలో 75 శాతం భూభాగాన్ని స్వాధీనం చేసుకుంటామని ఇజ్రాయిల్ సైనిక వర్గాలు చెబుతున్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ 2025 మే 25 సంచికలో ఒక వార్తను ఇచ్చింది. గాజాలో 40 శాతం భూభాగం ఇప్పటికే తమ ఆధీనంలో ఉన్నదని ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది.

ఇజ్రాయిల్ దుష్ట పన్నాగాలను ఎట్టి పరిస్థితులలోనూ నిలవరించి తీరాలి. ఇజ్రాయిల్‌ను కట్టడి చెయ్యకపోతే దక్షిణాసియాలోనూ, ప్రపంచంలోనూ శాంతికి స్థానం ఉండదు. పాలస్తీనా మీద ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని నిలవరించడానికి జరిగే ఉద్యమాలకు అండగా నిలవడం కేవలం పాలస్తీనా ప్రజా ప్రయోజనాల కోసం కాదు, మానవాళి భవిష్యత్తు నిలుపుకోవడం కోసం అవసరం, అనివార్యం. ఇది మానవత్వానికి పరీక్షా కాలం.

(వ్యాసకర్త సి.పి.ఐ(యం) పొలిట్‌బ్యూరో సభ్యులు)

ధన్‌ఖడ్‌కు ధోకా

పీపీ



హఠాత్తుగా అపాయింట్‌మెంట్ లేకుండా రాత్రి పది గంటల ప్రాంతంలో రాష్ట్రపతి భవన్ వెళ్లి రాజీనామా ఇచ్చేశారు. మిగిలిన రెండేళ్ల కాలం మరెవరైనా కావలసిన వారికి పదవి ఇచ్చుకోవచ్చని వారూ భావించారు. అంత వరకూ బాగానే వుంది గానీ వెంటనే అధికార నివాసం ఖాళీ చేయాలని వెంటపడ్డారట. దీనిపై దుమారం వచ్చాక అందరిలాగే నెల రోజుల గడువుంటుందని వివరణ జారీ చేశారు. అంతేగానీ గతంలోని వీర విధేయతకు వీసమెత్తు విలువ లేకుండా చేశారే అని ధన్‌ఖడ్ మహాశయుడు విచారిస్తున్నారు. కాగా అంతటి రాజ్యాంగ పదవిలోని వ్యక్తులపై ఒత్తిడి, ఉద్వాసన కూడా ఇంత తేలిగ్గా జరిగిపోతే ఎలా? అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. కనీసం ఆయనైనా నోరు విప్పరా?

మాజీగా మారిపోయిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కథ చూస్తే మోడీ సర్కారు ఎంత ఏకపక్షమో తెలుస్తుంది. ఆయన కూడా అతి విశ్వాసంతో శ్రుతి మించి ప్రతిపక్షాలపై, న్యాయ వ్యవస్థపై దాడులు చేసిన మాట నిజమేగానీ..జస్టిస్ వర్మ అభిశంసన విషయంలో చొరవ తీసుకోవడమే కేంద్రానికి నచ్చలేదట. రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేకు ముందుగా మాట్లాడే అవకాశం ఇవ్వడం మింగుడు పడలేదు. దాంతో పిలిచి కోప్పడటమే గాక ఆయన పెట్టిన సమావేశాలకు రాకుండా బెదిరింపులకు దిగారట. అంతకు ముందు కూడా తదుపరి రాష్ట్రపతి ఆఫర్ రాకపోవడం అటుంచి విదేశీ టూర్లకు అవకాశం పెద్దగా ఇవ్వకపోవడం ఆయనకూ నచ్చలేదట. హఠాత్తుగా అపాయింట్‌మెంట్ లేకుండా రాత్రి పది గంటల ప్రాంతంలో రాష్ట్రపతి భవన్ వెళ్లి రాజీనామా ఇచ్చేశారు. మిగిలిన రెండేళ్ల కాలం మరెవరైనా కావలసిన వారికి పదవి ఇచ్చుకోవచ్చని వారూ భావించారు. అంత వరకూ బాగానే వుంది గానీ వెంటనే అధికార నివాసం ఖాళీ చేయాలని వెంటపడ్డారట. దీనిపై దుమారం వచ్చాక అందరిలాగే నెల రోజుల గడువుంటుందని వివరణ జారీ చేశారు. అంతేగానీ గతంలోని వీర విధేయతకు వీసమెత్తు విలువ లేకుండా చేశారే అని ధన్‌ఖడ్ మహాశయుడు విచారిస్తున్నారు. కాగా అంతటి రాజ్యాంగ పదవిలోని వ్యక్తులపై ఒత్తిడి, ఉద్వాసన కూడా ఇంత తేలిగ్గా జరిగిపోతే ఎలా? అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. కనీసం ఆయనైనా నోరు విప్పరా?

ధర్మస్థలం.. పోలీసు కేంద్రం ఏదైనా..?

మహిళల భద్రత విషయానికి వస్తే ఎక్కడైనా ఒక్కటే అన్నట్టు తయారైంది పరిస్థితి. కర్ణాటకలోని ధర్మస్థలం పెద్ద పుణ్యక్షేత్రం. మంజునాథ స్వామి ఆలయం కోసం భక్తులు ఎప్పుడూ వస్తుంటారు. అలాంటి చోట భయంకరమైన సమాచారం రావడంతో దేశం నివ్వెరపోయింది. 1998-2014 మధ్య అక్కడ మూడు వందల మందికి పైగా మహిళల, పిల్లల మృతదేహాలను రహస్యంగా పాతి పెట్టానంటూ ఒక పారిశుధ్య కార్మికుడు చెబుతున్నాడు. వారిపై అత్యాచారాలు జరిగిన ఆనవాళ్లు వున్నాయని కూడా చెప్పాడు. ఇన్నేళ్లు భయపడి పారిపోయి ఎక్కడెక్కడో తిరిగి తట్టుకోలేక మళ్లీ వచ్చానంటుంటున్నాడు. గట్టి అధికారులుగా పేరున్నవారితో సిట్ వేశారు. ఈలోగా మీడియాలో ఈ వార్త పెనుసంచలనం కలిగించింది. వెంటనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆలయ ధర్మాధికారి వీరేంద్ర హెగ్గడే దీని వెనక వున్నారని కథనాలు పరంపరగా వస్తున్నాయి. ఇంకేముంది? ఆయన తమ్ముడినంటూ ఒక వ్యక్తి స్థానిక కోర్టులో కేసు వేశారు. మీడియా కథనాలు తన సోదరుడి పరువుకు భంగం కలిగించేలా వున్నాయి గనక వెంటనే నిలిపేయాలని అడిగితే వెంటనే కోర్టు గ్యాగ్ ఆర్డర్ ఇచ్చేసింది. 8000 లింకులకు పైగా తొలగించారు. విచిత్రమేమంటే దేవాలయ బోర్డు దర్యాప్తునకు అంగీకారం తెల్పింది. తమకేమీ సంబంధం లేదని కూడా చెబుతున్నది. వ్యక్తిగతంగా ధర్మాధికారి కోసం ఆయన సోదరుడే చక్రం అడ్డు వేశాడన్నమాట. అయితే సుప్రీం కోర్టులో థర్డ్ ఐ అనే యూట్యూబ్ ఛానల్ ఇప్పుడు ఈ గ్యాగ్ ఆర్డర్‌ను సవాలు చేసింది. మరోవైపున యు.పి ప్రదేశిక్ ఆర్మ్‌డ్ కన్‌స్టబ్లరీ (పిఎసి)లో శిక్షణ పొందుతున్న మహిళల హాస్టల్‌లో తనిఖీల పేరుతో ఇష్టానుసారం కెమెరాలు అమర్చి వేధించడం ఇప్పుడు చర్చకు వచ్చింది. యోగి ఆదిత్యనాథ్ మహిళల రక్షణ గురించి గొప్పలు చెబుతుంటే పోలీసు ట్రైనీలకే రక్షణ లేదని విమర్శలు హోరెత్తాయి.

మళ్లీ అత్తాకోడళ్ల స్మృతిలో..

పాలక వర్గాల నేతలకు రాజకీయాల్లో పెద్ద సిద్ధాంత విలువల కంటే వ్యక్తిగత అస్తిత్వమే ప్రధానంగా ప్రభావం చూపిస్తుంటుంది. తమ ప్రయోజనాల కోసం వారు ఎంత దూరమైనా వెళతారు. ఏదైనా మాట్లాడతారు. అంతే తేలిగ్గా మార్చేసుకుంటారు. అవతలివారిపై విరుచుకు పడుతూ వీర పురుషుల్లానో వీర నారుల్లానో మాట్లాడిన వారు ఎంత వేగంగా వెనక్కు తగ్గుతారో లేక రంగు మారుస్తారో చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. అందులోనూ నటనతో కూడా ప్రత్యక్ష సంబంధం వున్నవారి గురించి చెప్పేదేముంది? ఉదాహరణకు మాజీ కేంద్రమంత్రి స్మృతి ఇరానీ. గతంలో పట్టుచీరల బిజెపి బహెన్‌గా సుష్మా స్వరాజ్, కాషాయం కార్పొరేట్ మిశ్రమంతో నిర్మలా సీతారామన్ వంటి వారు ప్రతిపక్షాలపై దాడి చేసిన తీరు ఎవరూ మరచిపోలేరు. ఆ కోవలో మరో నాలుగాకులు ఎక్కువే చదివారు స్మృతి ఇరానీ. ముఖ్యంగా యూనివర్సిటీలపై సంఘ పరివార్ కక్షగట్టి దాడులకు దిగినప్పుడు విద్యార్థులను వేధించినప్పుడు పార్లమెంటులో ఆమె చిందులు తొక్కడం ఎవరు మర్చిపోతారు? రాజ్యసభలో సీతారాం ఏచూరి సోదాహరణంగా సమగ్రంగా తిప్పికొడితే తట్టుకోలేక ఉక్రోషం వెలిగక్కడం ఇంకా గుర్తుంది. గాంధీ కుటుంబానికి పెట్టని కోటగా చెప్పుకునే అమేథీలో రాహుల్ గాంధీని ఓడించడం ఆమె క్రేజ్ పెంచింది. అదే చోట 2024లో ఓడిపోవడం తలకిందులు చేసింది. ఇప్పుడు రాహుల్ మీద దాడి తగ్గించేశారే అంటే అది నా పని కాదు, ఆయన అమేథీలో పోటీ చేయలేదు కదా అంటారు. పాతికేళ్లనాటి క్యోంకి సాస్ బీ కభీ బహు థీ (అత్తా ఒకంటి కోడలే) అన్న జీడిపాకం సీరియల్ 2 లో నటించేందుకు మళ్లీ పీఛే ముడ్ అంటూ తెరకెక్కేశారామె. అయితే కిందపడినా నాదే గెలుపన్నట్టు మాట్లాడుతున్నారు. ఈ సీరియల్ నన్ను జనానికి దగ్గర చేసింది గనక మళ్లీ వచ్చానంటారు. కానీ ఆ విద్వేష దాడుల నేపథ్యంలో అంతగా విషం కక్కిన తీరు మాత్రం ఎవరు మర్చిపోగలరు? రాజ్యసభ రూట్‌లో చోటు లభిస్తే చక్కగా పాత దాడులే కొనసాగించేవారే కదా? ఇంతకూ ఆమె తండ్రి కాంగ్రెస్ నాయకుడట. తల్లిగారి తండ్రి అంటే తాత ఆరెస్సెస్ అట. వాజ్‌పేయిని ఒక్కసారైనా కలవని ఆమె తండ్రి తన కూతురికి పదవి ఇచ్చినందుకు మాత్రం మోడీని కలిసి కృతజ్ఞతలు చెప్పి వెళ్లాడట. మరి ఇప్పుడే మంటారో?

★

నిజానికి శీర్షికేల

ప్రజల కళ్ళను పీకేస్తున్నారు
గుడ్డి వాళ్ళను చేసేస్తున్నారు
విదేశీ మార్కెట్లలో అంగాంగం
తాకట్టు పెట్టి తెచ్చిన అప్పు
వడ్డీల భారాలను నడ్డివిరిచి
ప్రజలకు వడ్డించడానికి
వాళ్ళ కళ్ళు పీకేస్తున్నారు
ఏదీ తెలీకుండా దాచేస్తున్నారు
నోరెత్తనీకుండా దోచేస్తున్నారు.
అధిక రేట్లకు కొన్న విద్యుత్ వల్ల
సంస్థలకు కలిగే నష్టాలెత్తడానికి
"ట్రూ అప్"ల పేర కష్టాలకు నెట్టి
కొల్లగొట్టి ప్రజల గుల్లచేస్తున్నారు.
సాగు సాయంగా చెయ్యి వెయ్యరు
పంట మద్దతుకు పద్ధతి నొప్పరు
రైతు అప్పుల కుప్పలు పెంచి
ఫైనాన్సర్ల హింసలో ముంచేశారు
నష్టాల సాగులో నిజాలను దాచి
కష్టాలెందుకు భూములివ్వండని
పల్లెను వల్లకాడు చేసేస్తున్నారు.
పచ్చ'ధనాన్ని' కార్పొరేట్లకు కట్టేసి
వెచ్చ 'ధనం'లో ముంచేస్తున్నారు
ఏ ఊరూ వాడకెళ్ళినా ఈ నిజాలే
గజాలుగా తిరుగాడుతున్నాయి
భూ సేకరణ, స్మార్ట్ మీటర్ల రూపం
కంటి మీద కునుకును కాజేస్తున్నయ్.
వెలుగంటే చీకటికి భయం కదా!
అందుకే దీపం కింద దాగుండేది
పోరాటమంటే పాలనకంతే కదా!
అందుకే ఖాకీ వెనుక దాగుండేది
పాలకుల దొంగా పోలీసు ఆటలో
కష్టజీవి ఉరుమై పిడుగై పడకుంటే
నష్టం చుట్టమై చుట్టేసే పేరంటాలే
పేదను సొంతం మింగేసే దొరసానే.

- ఉప్పల వెంకటేశ్వర్లు

'వ్యభిచార' నిర్వాహకురాలిని అరెస్టు చేయాలి

- ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పెద్దాపురంలో వ్యభిచార గృహ నిర్వాహకురాలు భారతిని అరెస్టు చేయాలని ఐద్వా రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాన ముద్దాయి భారతిని అరెస్టు చేయకపోవడం పోలీసుల వైఫల్యమా? లేక నేరా నేరం అంటే ఆధాయమా అని పెద్దాపురం ప్రజానీకం చర్చించుకోవడం పోలీస్ వ్యవస్థకు సిగ్గుచేటని విమర్శించారు. పెద్దాపురం ప్రజలకు ఇబ్బందికరంగా మారి నేరాలకు కారణమవుతున్న వ్యభిచార గృహాలను నిర్మూలించాలని, అందుకు ప్రత్యేక పరిశీలన బృందాన్ని విశ్వసనీయ న్యాయ నిపుణులతో వేయాలని కోరారు. బాధిత మహిళను పోలీసులు రాజీకి ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆమెకు రక్షణ కల్పించాలని కోరినా ఇంతవరకూ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం శోచనీయమని తెలిపారు. బాధిత మహిళ సమస్య వినేందుకు, మహిళా సంఘాల ఐక్యవేదిక నాయకులతో డిజిపి మాట్లాడలేదని, బలమైన వ్యక్తుల పాత్ర కూడా ఇందులో ఉందా అన్న సందేహాలు ఉన్నాయని పేర్కొన్నారు. హోంశాఖ మంత్రి అనిత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి తప్ప బాధిత ఆమెకు రక్షణ ఏర్పాట్లు, నష్టపరిహారం, పునరావాసం గురించి ఏ నిర్ణయం చేయకపోవడం శోచనీయమని తెలిపారు. ఇప్పటికైనా సిట్‌ను ఏర్పాటు చేసి బాధితురాలికి, ఆమెకు ఐదు నెలలుగా ఆశ్రయమిచ్చిన స్నేహితురాలికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. మైనర్‌గా ఉన్నప్పుడే బలవంతంగా అత్యాచారాన్ని ప్రోత్సహించిన భారతితో పాటు ఇతరులపై ఫోక్సో కేసు పెట్టి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యా విధానంలో 'మూఢత్వ' మార్పులు ఆందోళనకరం

'పాఠ్యాంశాల మార్పు - సైన్స్, చరిత్ర' సదస్సులో దేవరాజు మహారాజు

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ దేవరాజు మహారాజు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పేరుతో మూఢత్వ భావనలను ప్రేరేపించేలా, ఆధిపత్య గాథలకే చారిత్రక వాస్తవాలుగా ముద్ర వేసి పాఠ్యాంశాలను మార్పు చేసేనంత మాత్రాన వేల సంవత్సరాల చరిత్ర, శాస్త్ర విజ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్లే సైన్స్ ఎన్నటికీ మారదని ప్రముఖ జీవ శాస్త్రవేత్త, ప్రొఫెసర్, కవి డాక్టర్ దేవరాజు మహారాజు అన్నారు. "పాఠ్యాంశాల మార్పు – సైన్స్, చరిత్ర" అనే అంశంపై విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో గురువారం సదస్సు జరిగింది. ఎంబివికె ఆధ్వర్యాన జరిగిన ఈ సదస్సులో దేవరాజు మహారాజు మాట్లాడుతూ భవిష్యత్తరాలకు మన చరిత్ర గురించి తెలియజేయాలన్నారు. చరిత్రను తొలగిస్తే మన దేశ సంస్కృతీ సంప్రదాయాలు, పాలనా వ్యవస్థ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. చరిత్ర, సైన్స్ పాఠ్యాంశాలను తొలగించినంత మాత్రాన వాస్తవ చరిత్ర తెలియకుండా ఉండబోదన్నారు. సైన్స్ పురోగతి ఆగదని, నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. విద్యా విధానంలో మార్పులు చేయడం వలన రానున్న తరానికి నష్టం చేసే కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల విద్యలో ప్రామాణిక సంస్థ ఎస్‌సిఇఆర్‌టి సూచించిన సిలబస్ ఉండాలన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యలోని పాఠ్యాంశాల నుంచి సైన్స్, చరిత్రకు సంబంధించిన పలు అంశాలను తొలగించిందని తెలిపారు. భారత దేశ చరిత్ర 11 ఏళ్ల నాటిది కాదని, వేల ఏళ్ల నాటిదని అన్నారు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు పాఠ్యాంశాలను మార్చడం సరికాదన్నారు. చరిత్ర మారకుండా రానున్న తరానికి వాస్తవం తెలిసేలా దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన విద్యావేత్త ఎస్.ఆర్.పరిమి మాట్లాడుతూ ఎన్‌సిఇఆర్‌టి చక్కటి విద్యా ప్రమాణాలను అనుసరిస్తూ సిలబస్‌ను రూపొందిస్తోందని తెలిపారు. ప్రస్తుత విద్యా విధానంలో మార్పులు ఎన్‌సిఇఆర్‌టి విద్యా ప్రమాణాలకు అవరోధం కలిగించేలా ఉన్నాయన్నారు. ఇటువంటి మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. విద్యా విధానం శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించేలా ఉండాలని సూచించారు. ఆ దిశగా మార్పులు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంబివికె కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ విస్తృతిపై సమగ్ర సర్వే : మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధి విస్తృతిపై మరింత సమగ్రంగా సర్వే చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ అధికారులను ఆదేశించారు. అసంక్రమిత వ్యాధుల వ్యాప్తిని అంచనా వేయడానికి ఎన్‌సిడి 3.0 సర్వేలో వెల్లడైన ఫలితాలు, అనుభవాల నేపథ్యంలో క్యాన్సర్ వ్యాధి ప్రబలడంపై పూర్తి దృష్టి కేంద్రీకరించి ఎన్‌సిడి 4.0 సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది శిక్షణ కోసం గుంటూరు జిల్లా హాయ్‌ల్యాండ్‌లో నిర్వహిస్తున్న వర్క్‌షాపులో ఆయన గురువారం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్‌సిడి 3.0లో 4.10 కోట్ల మందిని స్క్రీనింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, 3 కోట్ల మందిని పరీక్షించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో స్క్రీనింగ్ చేసే వారిలో నైపుణ్యం, స్క్రీనింగ్ చేసేందుకు రూపొందించిన సుదీర్ఘ ప్రశ్నావళి, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణైతే ఎదురయ్యే సామాజిక అనుభవాల పట్ల అపోహలు ప్రధాన కారణాలుగా మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ వీరపాండియన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ (IKF FINANCE)

హెడ్ ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంక్ ఇమెయిల్ ఐడి: auctions@idffinapp.com, ఫోన్ నం.: 0866-2474633.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం-4-ఎ (రూల్ 6(2)& 8(6)కు నియమాలను చూడండి)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, ఏదైతే, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి. పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు & హామీదారుల నుండి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు మిగతా బకాయిలను రికవరీచేయుట కొరకు వాటిని ఇ-వేలంలో **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతాయి. రుణగ్రహీతలు మరియు హామీదారులు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం రకం, రిజర్వుధర మరియు ధరావత్తు డిపాజిట్ మరియు వేలం సమయం యొక్క వివరాలు కూడా దిగువ ఇవ్వబడినవి:

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారు పేరు: (1) మెసర్స్ ఎపిజె ఇంపెక్స్, ప్రతినిధి యైన దీని మేనేజింగ్ పార్టనర్: శ్రీమతి అన్నబత్తుని పుష్ప, డోర్ నం. 25-17-294, మాచర్ల వారి వీధి, 60అ.ల రోడ్డు దగ్గర, శ్రీనివాస రావు తోట, రెవెన్యూ వార్డు నం.7, గుంటూరు, ఆం.ప్ర-522004. **(2) శ్రీమతి అన్నబత్తుని పుష్ప, భర్త అన్నబత్తుని శివ కుమార్,** డోర్ నం.4-53-24, అన్నబత్తుని వారి వీధి, ఆచార్య ఎన్.జి.రంగా విగ్రహం దగ్గర, ఈరా నగర్, తెనాలి, గుంటూరు జిల్లా-522201, **(3) అన్నబత్తుని శివకుమార్,** డోర్ నం. 25-17-294, మాచర్ల వారి వీధి, 60అ.ల రోడ్డు దగ్గర, శ్రీనివాస రావు తోట, రెవెన్యూ వార్డు నం.7, గుంటూరు, ఆం.ప్ర-522004. **(4) తూనుగుంట్ల శ్రీనివాస శివరామ్, తండ్రి గురు పార్వతీషం, ఎపిజె ఇంపెక్స్ యొక్క పార్టనర్,** ఇ.నం.22-4-41, రెడ్ క్రాస్ బిల్డింగ్ ఎదురుగా, కొత్తపేట, తెనాలి, గుంటూరు జిల్లా-522201.
పూర్తి బకాయి: రూ.3,50,00,000/- (రూపాయలు మూడు కోట్ల యాభై లక్షలు మాత్రమే).
30.06.2025 నుండి వర్తించుతూ తదుపరి వడ్డీ& ఇతర చార్జీలు.
స్వాధీనతా స్థితి (నిర్మాణాత్మక/భౌతికం): భౌతికం స్వాధీనం.

ఆస్తుల వివరణ
తెనాలి సబ్-రిజిస్ట్రీ పరిధిల్లో, గుంటూరు జిల్లా, తెనాలి మున్సిపాలిటీ వద్దగల ఎక.1.13సెంట్ల పూర్తి విస్తీర్ణంనకుగాను 1200చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.672/3 లో ఖాళీ సైటు యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** కడియాల ఉమా మహేశ్వర రావు ఆస్తి, **పడమర:** తల్లూరి రామచంద్రారావు ఆస్తి, **ఉత్తరం:** అన్నబత్తుని సత్యనారాయణ సెమెటరీ సైటు ఆస్తి.

రిజర్వు ధర: రూ. 2,60,00,000/-, ధరావత్తు డిపాజిట్: రూ.26,00,000/-

బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.25,000/-; ధరావత్తు డిపాజిట్‌చేయు తేది: 13.04.2025న లేదా ముందుగా.
వేలం తేది& సమయం: 14.08.2025 & సమయం: మ॥ 12.00గం.ల నుండి మ॥ 12.30గం.లు వరకు.

ధరావత్తు డిపాజిట్ వివరాలు (ధరావత్తు) వివరాలు: ఇందు దిగువ పేర్కొన్న ఖాతా వివరాలకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా ధరావత్తు మొత్తాన్ని డిపాజిట్‌చేయవలెను: **ఖాతా నం.: 11520200015059, ఐఎఫ్ఎస్‌సి: ఎఫ్‌డిఆర్ఎల్0001152, బ్యాంకు పేరు: ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: గవర్నర్‌పేట్, విజయవాడ-520 002 నం. ఎల్ఐఇఎన్ ఖాతా (ఆఫీసు ఖాతా)**

సంప్రదించాల్సిన వ్యక్తి మరియు పరిశీలన తేది: శ్రీ డి. శ్రీనివాస రావు, మొబైల్ నం.**9866509585**. ఏదేని పని దినమున **04.08.2025** నుండి **08.08.2025** వరకు ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** వెబ్‌సైట్ లో ఇవ్వబడిన లింకు **http://auctions@ikffinapp.com** ను పరిశీలించండి.

తేది: 24.07.2025, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్.

'సోషలిజం, లౌకికవాదం' పదాలను తొలగించే ఉద్దేశం లేదు

- కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'సోషలిజం, లౌకికవాదం' పదాలను ప్రవేశిక నుండి తొలగించడానికి, పునఃపరిశీలించడానికి ప్రస్తుతం ప్రణాళిక కాని, ఉద్దేశంకాని లేదని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. గురువారం రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కొన్ని ప్రజా, రాజకీయ వర్గాల్లో చర్చలు ఉండవచ్చని, ఈ నిబంధనలకు సవరణలకు సంబంధించి "ప్రభుత్వం ఎటువంటి అధికారిక నిర్ణయం, ప్రతిపాదనను ప్రకటించలేదని తెలిపారు. రాజ్యాంగ ప్రవేశిక సవరణలకు సంబంధించిన అంశంపై సమగ్ర చర్చ, విస్తృత ఏకాభిప్రాయం అవసరమని, ప్రస్తుతానికి, ఈ నిబంధనలను మార్చడానికి ప్రభుత్వం ఎటువంటి అధికారిక ప్రక్రియను ప్రారంభించలేదని అన్నారు.

డ్రైవర్ హత్య కేసుపై విచారణ ఉత్తర్వులను రద్దు చేయండి

- హైకోర్టులో ఎమ్మెల్సీ అనంతబాబు పిటిషన్

ప్రజాశక్తి, అమరావతి

మాజీ డ్రైవర్ వి. సుబ్రహ్మణ్యం హత్యకేసును తిరిగి దర్యాప్తునకు అనుమతిస్తూ రాజమహేంద్రవరం ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు వేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేపట్టాలని అనంతబాబు తరఫు న్యాయవాది సి.రఘు గురువారం హైకోర్టును కోరారు. శుక్రవారం విచారణ చేపడతామని న్యాయమూర్తి ప్రకటించారు. 2022 మే 19న కాకినాడకు చెందిన సుబ్రహ్మణ్యాన్ని హత్య కేసులో అనంతబాబును మాత్రమే నిందితుడిగా చేర్చారని, ఇతరుల పాత్ర కూడా ఉందంటూ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చారు. దీంతో తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు అనుమతివ్వాలంటూ ప్రాసిక్యూషన్ ఎస్సీఎస్టీ కోర్టులో పిటిషన్ వేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల 22న కోర్టు ఉత్తర్వులు ఇవ్వడాన్ని పిటిషన్‌లో అనంతబాబు సవాల్ చేశారు. తల్లి వినతిపత్రం తప్ప వేరే సాక్ష్యం లేదని, ప్రాసిక్యూషన్ తదుపరి దర్యాప్తు చేయడానికి వీల్లేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కోర్టు ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు.

సజ్జలపై కేసు నమోదు చేశారా.. లేదా..?

- పోలీసుల్ని ప్రశ్నించిన హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి

రాజధాని అమరావతి ప్రాంత ప్రజలను సంకరజాతి తెగ అనే వ్యాఖ్యలకు సంబంధించి వైసిపి నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదు చేశారా.. లేదా.. అని పోలీసులను హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు డిజిపికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నారో లేదో చెప్పాలని ఆదేశించింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ సజ్జల వేసిన వ్యాజ్యంను జస్టిస్ వై. లక్ష్మణరావు గురువారం విచారించారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని సీనియర్ లాయర్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోరారు. అయితే ఇప్పటి వరకు కేసు నమోదు చేయలేదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ చెప్పారు. దీంతో పోలీసుల్ని హైకోర్టు పై విధంగా జడ్జీ ప్రశ్నించారు. పోలీసుల వివరణ నిమిత్తం విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

ఎయిర్ ఇండియాకు షోకాజ్ నోటీసులు

న్యూఢిల్లీ : పైలట్లకు విశ్రాంతి, అంతర్జాతీయ విమానాల్లో సిబ్బంది నియామకాల్లో 29 ఉల్లంఘనలపై ఎయిర్ ఇండియాకు డిజిసిఎ నాలుగు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు సమాధానం ఇవ్వడానికి ఎయిర్‌ఇండియాకు 14 రోజుల సమయం ఇచ్చింది. ఈ నోటీసుల విషయంపై ఎయిర్ ఇండియా గురువారం ఒక ప్రకటనలో స్పందించింది. 'గత ఏడాది కాలంలో ఉల్లంఘనలపై డిజిసిఎ నుంచి నోటీసులను అందుకున్నాం. గడువులోగా ఈ నోటీసులకు ప్రతిస్పందిస్తాం.

మా సిబ్బంది, ప్రయాణికుల భద్రతకు కట్టుబడి ఉన్నాం' అని ప్రకటనలో ఎయిర్ ఇండియా తెలిపింది. పైలట్లకు శిక్షణ, సమయపాలన విషయంలో 19 ఉల్లంఘనలు గుర్తించినట్లు డిజిసిఎ తెలిపింది. 2024 జులై నుంచి 2025 జూన్ వరకూ ఇవి జరిగినట్లు తెలిపింది. 2024 జూన్ నుంచి 2025 జూన్ మధ్య ఒక ఫస్ట్ ఆఫీసర్, ఇద్దరు కెప్టెన్లకు వారపు విశ్రాంతి విషయంలో మూడు ఉల్లంఘనలు జరిగినట్లు తెలిపింది.

హిమాచల్ ప్రదేశ్‌లో లోయలో పడ్డ బస్సు

- ఏడుగురు మృతి

సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ బస్సు ప్రమాదానికి గురైంది. ఈఘటనలో ఏడుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు. గురువారం ఉదయం మండి జిల్లాకు 60 కిలోమీటర్ల దూరంలోని సర్కాఘాట్‌లోని మాసెరాన్ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. భారీ వర్షాల కారణంగా రహదారిపై పెద్ద గుంత ఏర్పడిందని, దీంతో బస్సు రహదారి నుండి పక్కకు పడిపోయిందని అధికారులు తెలిపారు. ప్రమాద ఘటనలో ఏడుగురు మరణించగా, 25 మంది వరకు గాయపడినట్లు సిఎం ప్రధాన మీడియా సలహాదారు తెలిపారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (IDFC FIRST Bank)
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN : L65110TN2014PLC097792
రిజిష్టర్డు ఆఫీసు:- కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** నుండి దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ రుణాలు పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు రుణాలకుగాను హామీగా వారి సదరు ఆస్తులు తాకట్టుపెట్టబడినవి. సదరు రుణ ఒప్పందాల నియమాలను పాటించుటలో వారు విఫలంచెందినందున, ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారి రుణాలు ఇరెగులర్‌గా మారినందున ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు వారిచే ఉన్న బకాయి మొత్తాలు దిగువ పట్టికలో మరింత వివరంగా జారీచేయబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాల పై తదుపరి వడ్డీ కూడా వర్తించబడుతుంది మరియు దానిని సదరు తేదీల నుండి వర్తించుతూ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం చార్జ్‌చేయబడుతుంది.

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణం విధానం	రుణగ్రహీతల మరియు సహ-రుణగ్రహీత పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) ప్రకటనల ప్రకారం బకాయి మొత్తాలు
1	14193831	ఆస్తి పై రుణం	1. బాల గంగాధరతిలక్ గాజుల, 2. గాజుల బాల గంగాధర తిలక్, 3. గాజుల హరిచందన, 4. గాజుల జితిన్ కుమార్, 5. ప్రసన్న వెంకటనాగ లక్ష్మి గాజుల.	11.01.2025	INR 1,27,83,705.28/-

ఆస్తి చిరునామా: కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట సబ్-రిజిస్ట్రార్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కొత్తపేట, పాత క్లబ్ రోడ్, టి.ఎస్.నం.1024, పాత మున్సిపల్ వార్డు నం.5, లాక్ నం.3, విజయవాడ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఏరియా, జవహర్ ఆటో నగర్, సర్వే నం.152, బ్లాక్ నం.బి-6, ప్లాట్ నం.7, పాత అసెస్మెంట్ నం.40835, డోర్ నం.54-9-35, అసెస్మెంట్ నం. 276965తో 3600చ.అ.ల ప్లింత్ ఏరియా ఎ.సి.సి.షీట్‌తోపాటు 500చ.గ.లు (418.06చ.మీ.)ల విస్తీర్ణపు సైటు యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** పెరమౌంట్ ప్లాట్ నం.31, **పడమర:** 100అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** పెయ్యాల శ్రీరాములు యొక్క ప్లాట్ నం.8, **దక్షిణం:** చిక్కల మాలయ్య యొక్క ప్లాట్ నం.6.

ఇందుమూలంగా మిమ్ములను కోరబడునది ఏమనగా, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు పై పట్టికలో వివరించినట్లుగా, కాంట్రాక్చువల్ రేటున దానిపై తదుపరి వడ్డీతో వారి సదరు తేదీ నుండి మరియు ఇతర ఖర్చులు మరియు చార్జీలతో మొ॥వాటితో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా పేర్కొనబడినది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు బకాయి వున్న మొత్తాల రియలైజేషన్‌కు ఇందు పై పేర్కొనబడిన తాకట్టుపెట్టిన ఆస్తులపై సార్ఫాసీ యాక్ట్, యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద చర్యలను తీసుకొనుట ప్రారంభించారు. తదుపరి మీరు అమ్మకం/లీజు లేదా ఇతర విధానాల ద్వారా కాని సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద నిషేదింపబడినారు.

సం/-
అధీకృత అధికారి,
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు
తేది: 25.07.2025
ప్రదేశం: విజయవాడ, ఆం.ప్ర.

AUTHUM ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 707, రాజేంద్ర సెంటర్, ఫ్రీ ప్రెస్ జర్నల్ రోడ్డు, నారీమణ్ పాయింట్, ముంబై-400 021.
శాఖ కార్యాలయం : 6-3-248/బి/1, ధృవ ఆర్కేడ్, 3వ అంతస్తు, రోడ్డు నం.1, నవీన్ నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, యొక్క రూల్ 8(2) ప్రకారం) స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఎన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎఐఐఎల్) (గతంలో మెసెర్స్.రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌సిఎఫ్ఎల్) గా పిలిచేవారు, తేది : 10.05.2024 వైడ్ ఎన్‌సిఎల్‌టి ఉత్తర్వు ప్రకారం విభజనను అనుసరించి ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎఐఐఎల్) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 8 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని దానిపై వడ్డీతో తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.
రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా క్రింద వివరించిన తేదిలపై సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 తో చదువుతూ సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతను/ఆమెకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనపరచుకోవడమైనది.
ముఖ్యంగా రుణగ్రహీత/ సహ రుణగ్రహతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("ఎఐఐఎల్") కు మొత్తాన్ని దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.
రుణగ్రహీత/ సహ రుణగ్రహతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం.	లోన్ నం.లు రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతల పేరు మరియు చిరునామా వివరాలు	డిమాండ్ నోటీసుల తేది	స్వాధీనతా తేదీ/ స్వాధీనతా స్థితి	డిమాండ్ నోటీసులోని మొత్తం (రూ.)
1.	1.గంగుల రవికిరణ్ బాబు రెడ్డి, 2. నరసింహా రెడ్డి గంగుల Loan No:- RHHLVIJ000001964	08-05-2025	24.07.2025/ లాంఛనప్రాయ స్వాధీనత	30.04.2025 నాటికి రూ.1,63,33,083.54/- (ఒక కోటీ అరవై మూడు లక్షల ముప్పై మూడు వేల ఎనభై మూడు రూపాయల యాభై నాలుగు మాత్రమే)

ఆస్తుల వివరణ : "కృష్ణాజిల్లా", కంకిపాడు ఎస్.ఆర్.ఓ., పెనమలూరు మండలం, పోరంకి గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.11-100 వద్ద, ఆర్.ఎస్.నం.486/1 తో మొత్తం పరిధి 236.56 చ.గ.లు. లేదా 197.801, స్థిరాస్తి ఖాళీ సైట్, మొత్తం ఆస్తి యొక్క ఆర్.సి.సి. భవనం మూడు అంతస్తుల నిర్మాణంతో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 950 చ.గ.లు. అనగా.. ఒకటవ అంతస్తుతో ప్లింత్ ఏరియా 1900 చ.గ.లు. అనగా.. రెండవ అంతస్తుతో ప్లింత్ ఏరియా 1900 చ.గ.లు. మరియు మూడవ అంతస్తుతో అన్నీ సౌకర్యాలు, ఉడెన్ మెటీరియల్, పవర్ సప్లయి సర్వీస్ నం.6521304008657 మరియు దీని సెక్యూరిటీ డిపాజిట్, ఫిట్టింగులు మరియు ఫిక్చర్లు, లెట్రిన్ మరియు బాత్రూము, మెట్లు, నీరు, డ్రైనేజి, పార్కింగ్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 350 చ.అ.లు. తో ఆర్.సి.సి. భవనం యొక్క అన్నీ సౌలభ్య హక్కులు మరియు హద్దులు : తూర్పు : 15' అ.లు. గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: కిలారు గిరిధర్ ఆస్తి, పడమర : కిలారు లక్ష్మి పెరుమాళ్లు ఆస్తి, ఉత్తరం : వడ్డముడి వెంకట రామయ్య ఆస్తి.

తేది : 24.07.2025
ప్రదేశం : పోరంకి
అధీకృత అధికారి
ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (nido HOME FINANCE)
(గతంలో ఈడల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది) నమోదిత కార్యాలయం : 5వ ఫ్లోర్, టవర్ 3, వింగ్ బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్లా (వెస్ట్), ముంబయి 400070. శాఖా కార్యాలయం చిరునామా : 7-1-24/1/ఆర్‌టి/401 (భాగం), 403 మరియు 404, 4వ అంతస్తు, రొక్సానా టవర్స్, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016.

ఇ-వేలం-చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2022 క్రింద ఇ-వేలం ద్వారా అమ్మకం.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత& హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, **రుణ బకాయిలను రికవరీచేయు వరకు పట్టికలో పేర్కొన్న మొత్తాల రికవరీ కొరకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపికన దిగువ పేర్కొన్న ఆస్తి **విక్రయించబడుతుంది.** రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు రుణం పొందుట కొరకు, **సదరు ఆస్తి నిడో ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)కు **తాకట్టుపెట్టబడినది.** సెక్యూర్డ్ క్రెడిటర్ దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను భౌతికంగా స్వాధీనంచేసుకొన్నారు.

క్ర. సం	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేరు	రికవరీ మొత్తం	రిజర్వ్ ధర మరియు ఇఎమ్‌డి	వేలం తేది మరియు సమయం
1 3.	రమేశ్ వడ్లాని (రుణగ్రహీత), భీమన రమాదేవి (సహ-రుణగ్రహీత)	ఎల్ఎఎన్ నం. ఎల్‌విఐజెఎస్‌టిహెచ్0000096065 కొరకు 22.07.2025 నాటికి **రూ.30,86,676.39 పై.లు** (రూపాయలు ముప్పై లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల డెబ్బై ఆరు మరియు ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) + దానిపై తదుపరి వడ్డీ+ చట్టబద్ధ వ్యయాలు.	**రూ. 24,20,000/-** (రూపాయలు ఇరువై నాలుగు లక్షల ఇరువై వేలు మాత్రమే) **ధరావత్తు: రూ.2,42,000/-** (రూపాయలు రెండు లక్షల నలభై రెండు వేలు మాత్రమే)	**14.08.2025న ఉ॥11గం.ల నుండి మ॥ 12గం.ల మధ్య (5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)**

పరిశీలన తేది& సమయం: 04.08.2025 న ఉ॥11.00గం.లు నుండి మ॥ 3.00గం.లు మధ్య | **భౌతిక స్వాధీనతా తేది: 28.01.2025**

సెక్యూర్డ్ అసెట్ వివరణ: షెడ్యూలు-ఎ: ప్రసాదంపాడు గ్రామం& గ్రామపంచాయతి, విజయవాడ-521108 వద్దగల ఆర్.ఎస్.నం.35/6డి లో 432.77చ.గ.లు లేదా 361.85చ.మీ.ల ఆస్తికిగాను 15చ.గ.లు లేదా 12.54చ.మీ.ల విడదీయలేని భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** కె. రామ్ మోహన్ రావు ఇతరులకు విక్రయించిన ఆస్తి 72.2 అ.లు, **దక్షిణం:** ఎ. శ్రీనివాస రెడ్డి ఆస్తి 73.9అ.లు, **తూర్పు:** 18.0అ.ల వెడల్పు బజారు 53.1అ.లు, **పడమర:** ఎ. శ్రీనివాస రెడ్డి ఆస్తి 53.9అ.లు.
షెడ్యూలు-బి: హనుమాన్ నగర్, ప్రసాదంపాడు గ్రామపంచాయతి, విజయవాడ-521108 వద్దగల ఆర్.ఎస్.నం.35/6డి లో 20చ.అ.ల శ్రీసాయి దీపిక గ్రాండ్, 130చ.అ.ల ఉమ్మడి ఏరియాతోపాటు 525.0చ.అ.ల విస్తీర్ణపు ప్లింత్ ఏరియాతో 1వ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్ 2తో మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఫ్లాట్ నం.ఎఫ్3.

గమనిక : 1. వేలం ప్రక్రియ ఆన్‌లైన్‌లో **https://sarfaesi.auctiontiger.net** ద్వారా నిర్వహించబడును. కేవలం తమ ఇ-మెయిల్, ఐడి ప్రూఫ్, ఫొటోప్రూఫ్, పాన్‌కార్డ్ కలిగి, ఇఎమ్‌డిని DEMAND DRAFT/ NEFT/RTGS ద్వారా చెల్లించిన బిడ్డర్లు మాత్రమే **ఆన్‌లైన్ ఇ-వేలంలో** పాల్గొనేందుకు అర్హులు.
2. ఆసక్తి కలిగిన బిడ్డర్లు తమ ఇఎమ్‌డిని డిమాండ్ డ్రాఫ్ట్/ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టీ ద్వారా చెల్లించాల్సి వుంటుంది. **లబ్దిదారుని పేరు: నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్యాంక్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అకౌంట్ నం.: 65226845199, SARFAESI- Auction,** ఈడల్‌వీజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ **IFSC code: SBIN0001593.**
3. ఇఎమ్‌డితో సహా ఆన్‌లైన్‌లో బిడ్‌ఫారమ్ దరఖాస్తును దాఖలు చేయుటకు చివరి తేది : 05.05.2025
4. విక్రయం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం **https://sarfaesi.auctiontiger.net లేదా శ్రీ.మౌలిక్ శ్రీమలి ఫోన్ 91-6351896643/9173528727** ద్వారా కానీ, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి **Support@auctiontiger.net.** ద్వారా కానీ సంప్రదించగలరు.

మొబైల్ నెం. 7207645328/8885161710/8885462308
తేది : 25.07.2025
సం/- అధీకృత అధికారి
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది)

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (Chola Enter a better life)
కార్పొరేట్ ఆఫీసు: "చోలా క్రెస్ట్", 3వ అంతస్తు, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ చిరునామా: 1వ & 2వ అంతస్తు, డోర్ నెం.44-65/1 ఏ, టౌన్ వార్డ్ నెం.18, బ్లాక్ నెం.2, టి.ఎస్.నెం.1847, ఎస్ఎల్‌వి ఆర్కేడ్, కొల్లా ఫారం సెంటర్, చంద్రమౌలి నగర్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు (ఆం.ప్ర) - 522007.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత/తాకట్టుదారునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిష్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీ మరియు ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్ ద్వారా చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీ పైన కంపెనీ చర్యలను ప్రారంభించును. కంపెనీకి అందుబాటులోన్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అనవసరం.

1	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	బాకీపడిన మొత్తం బకాయిలు
	రుణ ఖాతా నెం: HE01GUN00000018038 డిమాండ్ నోటీసు తేదీ.10.07.2025 : **1) వహాబ్ అబ్దుల్** (దరఖాస్తుదారు), **2) ఆశా పర్వీన్ షేక్** (సహ దరఖాస్తుదారు): ఇరువురి నివాసం: డోర్ నెం.4-7-73/1, ఆజాద్ స్ట్రీట్, రేపల్లె, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522265. **3) వహాబ్ జ్యువెలరీ** (సహ దరఖాస్తుదారు), షాప్ నెం.03, ఎంఆర్ఓ ఆఫీస్ మెయిన్ రోడ్ దగ్గర, రేపల్లె గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522265.	Rs. 50,00,000/-	10.07.2025 నాటికి **రూ.46,10,502/-** వాటిపై వడ్డీతో కలిపి

ఆస్తి షెడ్యూల్: ఆస్తి **వహాబ్ అబ్దుల్** (దరఖాస్తుదారుడు) కు చెందినది: డోర్ నెం.4-7-73/1, బ్లాక్ నెం.7, మున్సిపల్ వార్డ్ నెం.4, డి.నెం.190/2, రేపల్లె మున్సిపాలిటీ రేపల్లె, సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా పరిధిలోని గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 750 చ.అ.లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 570 చ.అ.లతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్‌తోపాటుగా సైట్ యొక్క 230.5 చ.గ.లు (193.62 చ.మీ.ల) విస్తీర్ణంలోని బిల్డింగ్ మరియు స్థలం మొత్తం, దీని **సరిహద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్, **దక్షిణం:** అబ్దుల్ వహాబ్ ఆస్తి, **పడమర:** సయ్యద్ అఫ్జల్ మరియు షేక్ కరిముల్లా ఆస్తి, **ఉత్తరం:** షేక్ జలేక ఆస్తి.

2	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	బాకీపడిన మొత్తం బకాయిలు
	రుణ ఖాతా నెం: ML01GUN0000006893 డిమాండ్ నోటీసు తేదీ: 14.07.2025 : **1) రాకేష్ రోషన్ కొలకలూరి** (దరఖాస్తుదారు),టి2, స్వాతి బిల్డింగ్, పండరీపురం, గుంటూరు, టి.ఎస్ నెం. 21, 20/1, డి.నెం.లు 92,93/సి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. 2) మెసర్స్ మానస పౌల్ట్రీ ఫామ్ (సహ-దరఖాస్తుదారు), డోర్‌నెం.7-246, తక్కెళ్లపాడు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522509. **3) రాకేష్ రోషన్ కొలకలూరి** (దరఖాస్తుదారు), **4) మానస ఓరుగంటి** (సహ దరఖాస్తుదారు), **5) రాధిక కొలకలూరి** (సహ-దరఖాస్తుదారు), డోర్ నెం.5-72-58, 2/2 లేన్, పండరీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522002.	Rs. 24,50,000/-	14.07.2025 నాటికి **రూ.24,83,694/-** వాటిపై వడ్డీతో కలిపి

ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తి **శ్రీ. కొలకలూరి రాకేష్ రోషన్** (దరఖాస్తుదారు)కి చెందినది: **ఐటం 1:** డోర్ నెం.5-72-58, పాత వార్డ్-2, బ్లాక్-1, టౌన్ సర్వే నెం.21, 20/1, 93/సి, 92, 28/ఇ, స్వాతి భవనం, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.టిఎఫ్-2, పండరీపురం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు సిటి, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-522438 పరిధిలోని ఆస్తి కలిగిన మొత్తం భాగం. విస్తీర్ణం 382.5 చ.గ.ల ఖాళీ స్థలం సరిహద్దుగా. **సరిహద్దులు:** ఉత్తరం: అత్తోట జనకమ్మ స్థలం 60-6 అ.లు, తూర్పు: మల్లాది రాధాకృష్ణ మూర్తి స్థలం 57-6 అ.లు, దక్షిణం: 30 అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్డు 59-0 అ.లు, పడమర: 23 అ.ల మున్సిపల్ రోడ్డు 57-7 అ.లు.
ఐటం 2: డోర్ నెం.5-72-58, పాత వార్డ్-2, బ్లాక్-1, టౌన్ సర్వే నెం.21, 20/1, 93/సి, 92, 28/ఇ, స్వాతి భవనం, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.టిఎఫ్-2, పండరీపురం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు సిటి, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-522438 పరిధిలోని ఆస్తి కలిగిన మొత్తం భాగం. విస్తీర్ణం:750 చ.అ.లు, 382.5 చ.గ.ల విస్తీర్ణపు స్థలంలోని 35 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగం. సరిహద్దులు, **సరిహద్దులు:** ఉత్తరం: టిఎఫ్-3 ఫ్లాట్ మరియు ఉమ్మడి గోడ, తూర్పు: ఉమ్మడికారిడార్, దక్షిణం: మున్సిపల్ రోడ్ హద్దు, పశ్చిమం: మున్సిపల్ రోడ్ హద్దు.

తేది: 25-07-2025
ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (Chola Enter a better life)
కార్పొరేట్ ఆఫీసు: "చోలా క్రెస్ట్", 3వ అంతస్తు, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ చిరునామా: 1వ అంతస్తు, డి.నెం.7/308హెచ్, విజయ టాకీస్ రోడ్, పేరం బజార్, మార్కాపూర్, ప్రకాశం జిల్లా-523316.
బ్రాంచ్ చిరునామా: 4వ అంతస్తు, గుప్తా స్క్వేర్, 'బి' బ్లాక్, షాప్ నెం.5, 60 ఫీట్ రోడ్డు, సత్యం థియేటర్ పక్కన, ఒంగోలు- 523001. బ్రాంచ్ చిరునామా: 1వ అంతస్తు, డోర్ నెం.26-2-1120 (కొత్త నెం.26-2-1008, రాజానగర్, 1008/1008 వేదయపాలెం, నెల్లూరు-524004.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత/తాకట్టుదారునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిష్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీ మరియు ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్ ద్వారా చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీ పైన కంపెనీ చర్యలను ప్రారంభించును. కంపెనీకి అందుబాటులోన్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అనవసరం.

1	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	బాకీపడిన మొత్తం బకాయిలు
	రుణ ఖాతా నెం: HE01NGO00000056535 డిమాండ్ నోటీసు తేది: 14.07.2025 : **1) సమీముల్లా షేక్** (దరఖాస్తుదారుడు), **2) రహమ్తుల్లా షేక్** (సహ-దరఖాస్తుదారుడు), **3) అసిఫా షేక్** (సహ-దరఖాస్తుదారుడు), **4) మస్తానీభీ షేక్** (సహ-దరఖాస్తుదారు): అందరి నివాసం: డోర్ నెం.1-30-1, రజకవీది వెల్లంపల్లి, ప్రకాశం, ఆంధ్ర ప్రదేశ్-523211. **5) మెసర్స్ సమీముల్లా జ్యూవెలరీ వర్క్స్** (సహ-దరఖాస్తుదారు), డోర్ నెం.1, భీమతాజువీధి గాంధీ రోడ్ ఒంగోలు, ఆంధ్రప్రదేశ్ - 523001.	Rs. 40,00,000/-	14.07.2025 నాటికి **రూ.41,72,250/-** దానిపై వడ్డీతో కలిపి

ఆస్తి షెడ్యూల్: ఆస్తి **శ్రీమతి మస్తానీభీ షేక్** (సహ-దరఖాస్తుదారు)కి చెందినది: డోర్ నెం.1-30-1, సర్వే నెం-12/1 వెల్లంపల్లి గ్రామం, వెల్లంపల్లి గ్రామ పంచాయతీ, మద్దిపాడు మండలం, ఒంగోలు ఉప జిల్లా, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523211 పరిధిలోని ఆస్తి మొత్తం భాగం, విస్తీర్ణం 184 చ.గ.ల ఆర్‌సిసి దాబా, అసెస్‌మెంట్ నెం.53, ఆర్‌సిసి జి.ఎఫ్-850 చ.అ.లు & ఆర్‌సిసి మొదటి అంతస్తు 850 చ.అ.లు). **సరిహద్దులు:** ఉత్తరం: పాలడుగు కోటేశ్వరరావు స్థలం, తూర్పు: షేక్‌అలీ సాహెబ్ ఇల్లు, దక్షిణం: పంచాయితీ రోడ్డు, పడమర: పాలడుగు కోటేశ్వరరావు ఇల్లు.

2	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	బాకీపడిన మొత్తం బకాయిలు
	రుణ ఖాతా నెం: HE01RKP00000045046 డిమాండ్ నోటీసు తేది: 08.07.2025 : **1) మురళి సోమిశెట్టి** (దరఖాస్తుదారుడు), **2) మెసర్స్ శ్రీ తిరుమల క్లాత్ స్టోర్స్** (సహ-దరఖాస్తుదారుడు), **3) నరసింహ సోమిశెట్టి పవన్‌కుమార్** (సహ-దరఖాస్తుదారు), **4) సోమిశెట్టి సుభాషిణి** (సహ-దరఖాస్తుదారుడు), **5) మాలకొండయ్య సోమిశెట్టి** (సహ-దరఖాస్తుదారుడు), **6) ప్రమీళ సోమిశెట్టి** (సహ-దరఖాస్తుదారు) అందరి నివాసం: డోర్ నెం:11-45-ఏ, మెయిన్ బజార్, కంబం, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ -523333.	Rs. 49,00,000/-	08.07.2025 నాటికి **రూ.47,10,600/-** దానిపై వడ్డీతో కలిపి

ఆస్తి షెడ్యూల్: ఆస్తి **శ్రీ.సోమిశెట్టి మాలకొండయ్య** (సహ-దరఖాస్తుదారు)కి చెందినది: ప్రకాశం జిల్లా, కుంబం సబ్ డిస్ట్రిక్ట్, కంబం గ్రామ పంచాయతీ, కంబం గ్రామం, సర్వే నెం.99-1, ఇంటి నెం.11-45, విస్తీర్ణం: 69 చ.గ.లు, 621 చ..అ.ల ఆర్‌సిసి దాబా, అన్ని సులభమైన హక్కులతో జి.ఎఫ్.621 చ.అ.లు & 621 చ.అ.లు. **సరిహద్దులు:** ఉత్తరం: కజ్జయం శేషసయన బాపురావు ఇంటి జాయింట్ వాల్, తూర్పు: రోడ్డు, దక్షిణం: కజ్జయం శేష సయన బాపురావు ఇంటి జాయింట్ వాల్, పడమర: మెయిన్ రోడ్డు.

3	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	బాకీపడిన మొత్తం బకాయిలు
	రుణ ఖాతా నెం: HE01NLL00000047411 డిమాండ్ నోటీసు తేది: 10.07.2025 : **1) సుజనా ఐతా** (దరఖాస్తుదారు), **2) సురేంద్ర ప్రసాద్ ఐతా** (సహ-దరఖాస్తుదారు): ఇరువురి నివాసం: 24-1-1416, ఫ్లాట్ నం.401, లీలా ప్రైడ్ అపార్ట్‌మెంట్, సుజాతమ్మ కాలనీ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524004. **3) మెసర్స్ ఏవికె స్టార్ పాయింట్,** (సహ-దరఖాస్తుదారు), 21, కృష్ణపురం నవోదయ స్కూల్, కంప సముద్రం, మర్రిపాడు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524312.	Rs. 42,60,000/-	10.07.2025 నాటికి **రూ.40,57,280/-** దానిపై వడ్డీతో కలిపి

ఆస్తి షెడ్యూల్: ఆస్తి **శ్రీమతి సుజన ఐతా** (దరఖాస్తుదారు) కి చెందినది: డాక్యుమెంట్ నెం.1998/ 2015 కింద కవర్ చేయబడిన ఆస్తి-**ఏ-షెడ్యూల్:** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-1 ఏరియా, సుజాతమ్మ కాలనీ, మున్సిపల్ వార్డ్ నెం.24-1, డోర్ నెం.1416 దగ్గర, సర్వే నెం.566-ఏ, విస్తీర్ణం ఎక 7.04 సెంట్లు, పశ్చిమ వైపు బంగ్లా నుండి బంగ్లా వరకు ఉన్న స్థలాన్ని హైదరాబాద్ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్, ఎల్‌పి నెం.57/1991 ద్వారా ఆమోదించబడిన లేఅవుట్ ప్లాన్ ప్లాట్‌లుగా విభజించారు, దీనిలో ఏ-బ్లాక్ ప్లాట్లు, ప్లాట్ నెం.10 యొక్క 54 అంకణాలు 11 చ.అ.లు మరియు ప్లాట్ నెం.11 యొక్క 54 అంకణాలు 11 చ.అ.లు, మొత్తం 108 అంకణాలు 22 చ.అ.లు లేదా 866.44 చ.గ.లు. సైట్ సరిహద్దులు: విభజించబడని స్థలం 41.25 చ.గ.లు తూర్పు: రేబాల సుజాతమ్మ బంగ్లా కాంపౌండ్ వాల్, దక్షిణం: రేబాల సుజాతమ్మ బంగ్లా కాంపౌండ్ వాల్, పడమర: ప్లాట్ నెం.12, ఉత్తరం: లేఅవుట్ రోడ్. **బి-షెడ్యూల్:** పైన పేర్కొన్న ఏ-షెడ్యూల్ ఆస్తిలో **"లీలా ప్రైడ్"** అపార్ట్‌మెంట్ నిర్మించబడింది, దానిలో నాల్గవ అంతస్తు, ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్1 (ఈ ఫ్లాట్ డోర్ నెం. 24-1/ఎఫ్ఎఫ్1), అసెస్‌మెంట్ నెం.103107 923 విస్తీర్ణం 1635 చ.అ.లు (సాధారణ ప్రాంతంతో సహా) ఆర్‌సిసి ఫ్లాట్. **సరిహద్దులుగా:** తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై కొంత విస్తీర్ణం మరియు లిఫ్ట్ కొంత విస్తీర్ణం, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఒపెన్ టు స్కై.

తేది: 25-07-2025
ప్రదేశం: ఒంగోలు/ నెల్లూరు
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

మంత్రి నిమ్మలపై దాడి కేసు సిఐడికి అప్పగింత

- సమగ్రా దర్యాప్తు చేయాలని ఆదేశాలు

ప్రజాశక్తి - పాలకొల్లు (పశ్చిమగోదావరి జిల్లా)

గత వైసిపి ప్రభుత్వంలో మంత్రి నిమ్మల రామానాయుడుపై జరిగిన దాడికి సంబంధించి కేసును సిఐడికి అప్పగించారు. నరసాపురం డిఎస్‌పి విచారణ నేపథ్యంలో తాజాగా దీనిపై లోతుగా దర్యాప్తు జరిపేందుకు సిఐడికి బదలాయిస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ సిఐడి డిఎస్‌పి మోహన్ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. 2022లో వైసిపి ప్రభుత్వ హయాంలో పాలకొల్లు పట్టణంలోని టిడ్కో గృహాల కాలనీ వద్ద ఇళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. అప్పటి మంత్రులు ఆదిమూలం సురేష్, కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యన్నారాయణ, అప్పటి నర్సాపురం ఎంఎల్‌ఎ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. ప్రొటోకాల్ ప్రకారం ఇళ్ల పంపిణీ సభకు ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించాల్సి ఉంది. అయితే అధికారుల పిలుపు మేరకు ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు, అప్పటి ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ వేదికపైకి ఎక్కుతుండగా ప్రొటోకాల్ లేకుండా సభావేదికకు సంబంధం లేని వైసిపి కార్యకర్తలు, మరి కొంతమంది కిరాయి మూకలు వారిని వేధికపైకి రాకుండా నిరోధించి వారిపై భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నిమ్మల రామానాయుడుకు రక్షణగా నిలిచిన వారిపై కూడా భౌతిక దాడికి పాల్పడ్డారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో, డిజిపి, డిఐజి, ఎస్‌పి, కలెక్టర్‌కు రామానాయుడు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదు. అప్పట్లో ప్రతిపక్షనేతగా ఉన్న చంద్రబాబు నాయుడు సైతం డిజిపికి ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకపోగా, తిరిగి ఎదురు కేసులు నమోదు చేసి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అప్పటి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి నర్సాపురం డిఎస్‌పి శ్రీవేద విచారణ చేపట్టారు. పథకం ప్రకారం నిమ్మల రామానాయుడుపై దాడికి పాల్పడ్డారని, ఆ సమయంలో దాడిచేసిన వ్యక్తులు మారణాయుధాలు ధరించారని, విచారణలో సాక్షులు పేర్కొన్నారు. ఈ కేసుపై లోతైన దర్యాప్తు జరపాలని, సిఐడి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేస్తూ సిఐడి డిజిపి ఆదేశాలు జారీచేశారు.

సాగరంలో కలుస్తున్న ఊళ్లు

- సముద్రపు కోతతో కనుమరుగవుతున్న వైనం
- ఉప్పాడ తీరంలో మత్స్యకార గ్రామాలకు తప్పని వెతలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి (కాకినాడ జిల్లా)

ఉప్పాడ తీరం... కాకినాడ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో ఇదొకటి. ప్రతి రోజూ వందలాది మంది ఉప్పాడ సముద్ర తీరానికి వస్తుంటారు. సాగర అందాలను ఆరాధిస్తూ గడుపుతారు. సంద్రానిన చూసి మురిసిపోతారు.. కాని ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు మాత్రం సముద్రాన్ని చూస్తేనే వొణికిపోయే పరిస్థితి దాపురించింది. చిన్న చినుకు వచ్చినా బెంబేలెత్తుతున్నారు. ఆకాశంలో మబ్బులు వస్తే భయంతో భీతిల్లే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాల విధానాలు, పాలకుల నిర్లక్ష్య కారణంగా సముద్రం ముందుకు చొచ్చుకొస్తూ వీరి ఊళ్లను మింగేయడమే దీనికి కారణం. తాజాగా మాయాపట్నం ఘటనే దీనికి కారణం.

అలల తాకిడికి ఉప్పాడలో నిర్మించిన జియో ట్యూబ్ సముద్ర గర్భంలో కలిసిపోవడంతో మత్స్యకార గహాలు కోతకు గురవుతున్నాయి. రూ.14 కోట్లతో నిర్మించిన జియో ట్యూబ్ నిర్వహణ లేకపోవడంతో సముద్రపు అలల తాకిడికి ధ్వంసమైందని మత్స్యకారులు చెబుతున్నారు. 2008లో అప్పటి కాంగ్రెస్ సర్కారు హయాంలో జియో ట్యూబ్ నిర్మాణాన్ని చేపట్టారు. అమీనాబాద్ సమీపం నుంచి ఉప్పాడ శివారు వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర జియో ట్యూబ్‌ను నిర్మించారు. దీంతో ఉప్పాడ గ్రామం సముద్రపు కోతకు గురికాకుండా నిలిచింది. జియో ట్యూబ్ నిర్వహణను అధికార యంత్రాంగం గాలికి వదిలేయడంతో కాలక్రమేణా జియో ట్యూబ్ ధ్వంసమైంది. దీంతో అలల తాకిడికి మత్స్యకార గృహాలు సముద్ర గర్భంలో కలిసిపోతున్నాయి. విపత్తులు సంభవించినప్పుడు సముద్రం ఉగ్రరూపం దాల్చడంతో కొనపాపపేట, ఉప్పాడ, మాయాపట్నం, సూరాడపేటలో వందలాది గహాలు సముద్రంలో కలిసిపోవడం పరిపాటిగా మారింది. గృహాలే కాకుండా ఆలయాలు, ఆర్ అండ్ బి అతిథి గృహం సముద్రంలో ఇప్పటికే కలిసిపోయాయి. ఇప్పటి వరకూ 1,360 ఎకరాలు సముద్రంలో కలిసిపోయాయి. తుపాన్లు సంభవించినప్పుడు తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు ఏ సమయాన్ని ఏం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. తుపాను సమయంలో అధికారులు, రాజకీయ నాయకులు హడావిడి చేస్తూ తీర ప్రాంతాలను పర్యటిస్తూ త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని హామీలను గుప్పించడం అనేది కొనసాగుతూనే ఉంది.. తాజాగా మాయాపట్నం గ్రామం సముద్రకోత బారిన పడింది. రెండు రోజులుగా సముద్రం అల్లకల్లోలంగా మారింది. రాకాసి అలలు గ్రామంలోకి చొచ్చుకు వచ్చాయి. ఫలితంగా తీరప్రాంతంలో ఇళ్లు ధ్వంసం అయ్యాయి. గ్రామంలోనికి కూడా సముద్రపునీరు చొచ్చుకొచ్చింది. అధికారులు తాత్కాలికంగా చర్యలు చేపట్టారు. కాని గ్రామాన్ని మాత్రం ఇంకా భయం ఒణికిస్తూనే ఉంది. రెండు మూడు రోజుల్లో తుపాను హెచ్చరికలు వారిని కంటింపై కునుకు లేకుండా చేస్తున్నాయి

ధ్వంసం అవుతున్న బీచ్ రోడ్డు

ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డు అలల తాకిడికి ధ్వంసం అవుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రమైన కాకినాడకు చేరుకోవడానికి ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డు ఎంతో అనువుగా ఉంటుంది. విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు బీచ్ రోడ్డులోనే ప్రయాణం సాగిస్తూ ఉంటారు.

ఉప్పాడ నుంచి నేమం సమీపం వరకు బీచ్ రోడ్డు ధ్వంసం కావడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతూ ప్రయాణం సాగిస్తున్నారు. అలల తాకిడిని నివారించేందుకు రక్షణగా రాళ్లు వేయడంతో సముద్రుం ఉగ్రరూపం దాల్చినప్పుడు బీచ్ రోడ్డుపైకి రాళ్లు చేరుతున్నాయి. మరోపక్క భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది.

ప్రకటనలకే పరిమితమవుతున్న పవన్‌కళ్యాణ్

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోనే యు.కొత్తపల్లి మండలం ఉంది. ఎన్నికల సమయంలో తాను అధికారంలోకి వస్తే జియో ట్యూబ్‌ను నిర్మించి రక్షణ కల్పిస్తానని హామీలు గుప్పించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆయన డిప్యూటీ సిఎంగా ఉన్నారు. డిప్యూటీ సిఎం అయిన తరువాత కూడా ఆయన జియోట్యూబ్ కోసం ప్రస్తావించారు. కాని ఒక్క జియోట్యూబ్ నిర్మాణానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తాజాగా మాయాపట్నం గ్రామంలో సముద్రం చొచ్చుకు వచ్చింది. ఈ సందర్భంగాను ఆయన స్పందించారు. జియోట్యూబ్, ఇతర రక్షణ చర్యలకు ప్రతిపాదనలు ఇవ్వాలని మరో మారు ప్రకటించారు. ఇప్పటికైనా ఈ ప్రకటనలు కార్యరూపం దాల్చుతాయే లేదో వేచి చూడాలి. జియోట్యూబ్ నిర్మాణానికి రూ.323 కోట్లు అవసరమవుతాయని ఈ మేరకు ప్రతిపాదనలను కేంద్రానికి పంపించామని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. తాజాగా మళ్లీ పవన్‌కళ్యాణ్ ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించడం విశేషం.

రైతులకు అందుబాటులో ఎరువులు

- రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-విజయనగరంకోట

విజయనగరం జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్‌లో 28,673 హెక్టార్లలో వివిధ పంటలు సాగువుతున్నాయని, రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జులై నెలకు యూరియా 6,825 మెట్రిక్ టన్నులు, డిఎపి 4591 మెట్రిక్ టన్నులు, పొటాష్ 290 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 2117 మెట్రిక్ టన్నులు, సూపర్ 585 మెట్రిక్ టన్నులు మొత్తంగా 14,408 మెట్రిక్ టన్నులు అవసరం ఉందని మంత్రి చెప్పారు. ఇప్పటివరకు యూరియా 5008 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని తెలిపారు. డిఎపి కూడా 2908 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని, పొటాషియం 527 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 2,396 మెట్రిక్ టన్నులు సూపర్ పాస్ఫేట్ 680 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని తెలిపారు. గత రెండు రోజులుగా చూసుకున్నట్లయితే మనకు రెండు వాగన్‌ల ఎరువులు వచ్చాయని తెలిపారు. దీనిలో ఆర్‌ఎఫ్‌సిఎల్ కంపెనీ నుంచి 737 మెట్రిక్ టన్నుల యూరియా, సిఐఎల్ కంపెనీ నుండి 634 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరిందని తెలిపారు. ఆర్‌సిఎఫ్ కంపెనీ నుంచి 820 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందని పేర్కొన్నారు. జిల్లాలో ముందస్తుగా వర్షాలు పడటంతో గత ఏడాది తో పోల్చినపుడు సుమారు తొమ్మిది వేల హెక్టార్లలో అధికంగా పంటల సాగు జరిగిందని తెలిపారు. 5వేల మెట్రిక్ టన్నుల యూరియా, 1500 మెట్రిక్ టన్నుల డిఎపి కోసం వ్యవసాయ అధికారుల ద్వారా కమిషనర్‌కు నివేదిక పంపినట్లు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యు.ఎం.ఎఫ్.బి విజయవాడ బ్రాంచి (53130)
ప్లాట్ నెం.14, బ్లాక్ నెం.86, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

దీ. 13.02.2025 తేదీన జారీ చేయబడిన ఇంతకుముందు స్వాధీన నోటీసును మేము ఉపసంహరించుకుంటున్నాము.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **యు.ఎం.ఎఫ్.బి విజయవాడ బ్రాంచి (53130)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: **మెస్సర్స్ శ్రీ రాజరాజేశ్వరి ట్రేడర్స్ మరియు హామీదారు శ్రీమతి బస లక్ష్మి రజని** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 54,33,239.05** (అక్షరాలా యాభై నాలుగు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఐదు పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 13-12-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారము **తేదీ. 21-07-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 54,33,239.05** (అక్షరాలా యాభై నాలుగు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఐదు పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ తూర్పు (గుణదల), కృష్ణాజిల్లా, ప్రసాదంపాడు గ్రామం మరియు పంచాయతీ జిల్లా రిజిస్టర్ ఫైల్, ఆర్.ఎస్.నెం.69/11, డి.నెం.6-192లో మజ్జి హాబిటాట్ అనే పేరు గల అపార్ట్‌మెంట్‌లో మొదటి అంతస్తులో 906.0 చ.అ.ల ఫ్లాట్ ఫ్లింత్ ఏరియా, 194 చ.అ.ల కామన్ ఏరియా, 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు నీటి పారుదల, మార్గాలు మరియు మెట్లు మొదలైన వాటిపై సాధారణ వినియోగాలతో కూడిన ఫ్లాట్ నెం.ఎఫ్3. **ఆస్తి హద్దులు: ఉత్తరం:** కె. పట్టాభి రామయ్య ఇతరులకు విక్రయించిన ఆస్తి, **దక్షిణం:** పంచాయతీ బజార్, **తూర్పు:** కె. నాగేశ్వరరావు మరియు ఉమ్మడి బజార్ ఆస్తి, **పడమర:** ఎం. మాలకొండయ్య గారి ఆస్తి. **ఆస్తి హద్దులు (ఫ్లాట్): ఉత్తరం:** మెట్ల మరియు ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, సాధారణ కారిడార్, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం.

తేది: 21-07-2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండియన్ బ్యాంక్ / Indian Bank / ALLAHABAD
చిలకలూరిపేట బ్రాంచ్
దుర్గా కాంప్లెక్స్, డి.నెం. 141/ఎ, బ్లాక్ 4, జి.టి. రోడ్, పండరిపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616.
ఫోన్ నెం. 08647-253925

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ పార్టీలు జ్యూవెల్/గోల్డ్ లోన్‌ను పొంది మరియు ఎన్ని నోటీసులు ఇచ్చినప్పటికీ నిర్ణీత సమయంలోగా విడిపించుకోవడంలో విఫలమయ్యారు. ఒక వేళ వీరు తాకట్టుపెట్టిన ఆభరణములు ది. **11.08.025** లోగా విడిపించుకోవడంలో విఫలమైతే, వారి యొక్క ఆభరణములను ది. **12.08.2025, సాయంత్రం 4-00 గంటలకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనువారు ధరావత్తు **రూ. 10,000/- ది. 12.08.2025, మ॥ 2-00 గంటలలోపు** చెల్లించవలెను.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	మంజూరైన మొత్తం	లోన్ యొక్క తేది	లోన్ అకౌంట్ నెంబరు	గరిష్ట బరువు
శ్రీ షేక్ పీరుల్లా తండ్రి ఉస్మాన్ 35-268-5, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట	రూ. 2,05,000/-	06.11.2023	7645037551	49.70 Grams

ముఖ్య నియమ నిబంధనలు: 1) రిజిస్టర్డ్ నోటీసులకు పార్టీలు స్పందించలేదు లేదా బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. 2) ఒక వేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3) ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది **మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు** మాత్రమే స్వీకరించబడును. 4) విజయవంతమైన పాటదారుడు వేలం ముగిసిన వెంటనే ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. 5) వేలం సమయంలో మాత్రమే ఆభరణాలు తనిఖీ కోసం అందుబాటులో ఉంటాయి. 6) ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగానే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు లేదా వాయిదావేయు అధికారము బ్యాంకుకు కలదు. 7) వేలములో పాల్గొనేముందు బిడ్డర్లు ఋజువులను సమర్పించవలసి ఉంటుంది. 8) ఆభరణాలు **"ఎక్కడ ఎలా ఉంటే అలాగే"** షరతుల ప్రకారం మరియు బిడ్డర్ యొక్క రిస్క్ మరియు బాధ్యతతోనే వేలంలో విక్రయించబడును. మరిన్ని వివరాల కోసం పై చిరునామాలో బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు.

తేది: 24.07.2025, ప్రదేశం: చిలకలూరిపేట
సం/- బ్రాంచ్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-1, ఢిల్లీ
4వ అంతస్తు, జీవన్ తారా బిల్డింగ్, పార్లమెంట్ స్ట్రీట్, న్యూ ఢిల్లీ-110 001.
టిఎ. 308/2022
కరూర్ వైశ్యా బ్యాంక్
మరియు
శివ నూకల రామ కృష్ణ & ఇతరుల
మధ్య

టు,
(1) శివ నూకల రామకృష్ణ
నివాసం: 4-187, అపార్టుమెంట్ గొలికృష్ణ స్ట్రీట్, రామవరప్పాడు, విజయవాడ (రూరల్), కృష్ణా, ఆం.ప్ర-521108.
(2) టిడిఐ ఇన్‌ఫ్రాకార్ప్ (ఇండియా) లిమిటెడ్
యు,జి,ఎఫ్, వందన బిల్డింగ్, 11, టోల్‌స్టోరీ మార్గ్, కొన్నాఫ్ ప్లేస్, న్యూఢిల్లీ-110001.

ఏదైతే, పై పేరుగల దరఖాస్తుదారు మీ కు విరుద్ధంగా **రూ.40,98,985.66 పై.లు (రూపాయలు నలభై లక్షల తొంభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై ఐదు మరియు అరవై ఆరు పైసలు మాత్రమే)** ల రికవరీ కొరకు కేసును దాఖలుచేశారు మరియు ట్రిబ్యునల్ సంతృప్తి మేరకు సాధారణ విధానంలో మీకు బట్వాడాచేయుట సాధ్యంకాదని చూపారు. కావున, మీరు **27.10.2025న ఉ॥ 10:30 (భా.కా.ప్ర.)**(తదుపరి వివరాల కొరకు దయచేసి, **డిఆర్‌టి వెబ్‌సైట్** www.tribunal.gov.in. **ఫోన్ నం.: 011-23748473** పై సంప్రదించగలరు). **ఎల్‌డి రిజిస్ట్రార్** సమక్షంలో హాజరు కాగలరని ఈ పత్రికా ప్రకటన రూపేనా మీకు ఆదేశించనైనది. పై పేర్కొన్న తేదీన ఈ ట్రిబ్యునల్ సమక్షంలో మీరు గైర్హాజరు ఐన విషయంలో, మీ గైర్హాజరులోనే విచారణ జరిపి నిర్ణయం తీసుకోబడుతుంది.
(1) హైబ్రిడ్ విధానం ద్వారా వారి కేసులకు సంబంధీకులందరు హాజరుకావలెను (సిస్కో వెబెక్స్ విసి లింక్ ద్వారా లేదా కోర్టులో భౌతిక హాజరు ద్వారా).
(2) విసి ద్వారా ఆన్‌లైన్ హాజరు కొరకు అడ్వకేట్స్/లిటిగెంట్స్ అందరు సిస్కో వెబెక్స్ అప్లికేషన్/సాఫ్ట్‌వేర్‌ను డౌన్‌లోడ్ చేసుకోగలరు.
(3) కేసు మరుసటి విచారణ తేదీ కొరకు మీటింగ్ ఐడి& పాస్‌వర్డ్‌ను గౌరవ ప్రిసీడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్/ రికవరీ ఆఫీసర్-1/ మరియు రికవరీ ఆఫీసర్-2 వా రి నుండి పొందవచ్చును, డిఆర్‌టి ఆఫీసు పోర్టల్ వద్ద మరుసటి తేదీకి ఒక రోజు ముందుగానే అందుబాటులో ఉండవలెను, అనగా.,పబ్లిక్ నోటీస్ హెడ్ పరిధిలో డిఆర్‌టి.గవ్.ఇన్.
(4) అడ్వకేట్స్/ లిటిగెంట్స్ సంబంధింత అధికారిని ఫోన్ నం. 23748473 వద్ద సంప్రదించవచ్చును.
ఈ **20 జూన్, 2025న** ఈ ట్రిబ్యునల్ ముద్రవేసి నా స్వహస్తాలతో ఇవ్వబడినది.

SEAL
సం/-
ఈ ట్రిబ్యునల్ ఆదేశానుసారం.

పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్
Piramal Finance
సిఐఎన్ : L65910MH1984PLC032639, నమోదిత కార్యాలయం : యూనిట్ నం.601, 6వ అంతస్తు, అమితి భవనం, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్ కుర్లా (వెస్ట్), ముంబై-400070
టి+91 22 3802 4000, www.piramalfinance.com

అనుబంధం 4 స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ...

మహిళల రక్షణే ధ్యేయం

- మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాష్ట్రంలో మహిళలు, బాలికల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. పుట్టపర్తిలో ఆమె మాట్లాడుతూ... మహిళల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సమాజంలోని ప్రతి మహిళ, విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఏదేని అనర్థాలు, ఆగడాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా రక్షణ భద్రత, మహిళా సాధికారికతపై చైతన్యవంతులు కావాలన్నారు. మహిళా చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు, గృహహింస, మహిళా ఉద్యోగులపై వేధింపులు, మైనర్ బాలికలపై వేధింపులు, అత్యాచారాలపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాటిని నిరోధించడానికి కమిషన్ క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతోందన్నారు. కళాశాలలో చదివే అమ్మాయిలు మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ... ఆడపిల్లలు, మహిళల భద్రత కోసం ఈగల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1972ను పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. ఆపద సమయంలో దీనిని ఉపయోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగాలన్నారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని చట్టాలు, హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ఆదినారాయణ, ఎస్‌ఎస్‌ఎ పిఒ దేవరాజు, అంగన్వాడీలు, స్వయం మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళపై లైంగిక వేధింపులు

- బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

ఒంటిరి మహిళపై కన్నేసిన ఓ వ్యక్తి ఆమె అవసరాన్ని ఆసరగా తీసుకుని లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. కుమార్తెకు కెజిబివి పాఠశాలలో సీటు ఇప్పించాలని అడిగినందుకు ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయం సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగు చూడడంతో బాధిత మహిళ ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు, బాధిత మహిళ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డికిపల్లికి చెందిన ఓ మహిళ భర్త గతంలో చనిపోయాడు. అప్పటి నుంచి తన కుమార్తెలు సౌజన్య, కావేరితో కలిసి తన పుట్టినిల్లు నాగిరెడ్డిపల్లి గ్రామంలో నివశిస్తున్నారు. ఇటీవల తన పెద్ద కుమార్తె సౌజన్య 5వ తరగతి పూర్తి చేసుకుంది. హాస్టల్‌లో ఉంటూ 6వ తరగతి చదివితే బాగుటుందని ఆమె భావించింది. ఈ క్రమంలో ఈమెపై బ్రహ్మసముద్రంకు చెందిన వన్నూరుస్వామి కన్నేశాడు. కుమార్తెకు హాస్టల్ సీటు ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఈ క్రమంలో ఆమె ఫోన్ నెంబర్ తీసుకున్నాడు. తాను చెప్తే కేజీబీవీలో సీటు ఇస్తారని, ఇందుకు రూ.10వేలు ఖర్చు అవుతుందని, అది ఇవ్వలేకపోతే తన కోరిక తీర్చాలంటూ అసభ్యంగా మాట్లాడాడు. ఇలా ఒకసారి కాదు.. పలుమార్లు ఫోన్ చేసి వేధించసాగాడు. అతని వేధింపులు అధికం కావడంతో బాధిత మహిళ గురువారం బ్రహ్మసముద్రం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. స్పందించిన ఎస్ఐ నరేంద్రకుమార్ వేధింపులకు గురి చేస్తున్న వన్నూరుస్వామిని అదుపులోకి తీసుకున్నారు.

వాయుసేన ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-శ్రీకాకుళం సిటీ

భారత ప్రభుత్వానికి చెందిన సికింద్రాబాద్ కమాండింగ్ ఆఫీసర్, అగ్నిపథ్ వాయు కంబాటెంట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.సుధ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు 2005 జూలై రెండో తేదీ నుంచి 2009 జనవరి రెండో తేదీ మధ్య జన్మించిన వారై ఉండాలని తెలిపారు. ఇంటర్మీడియట్, డిప్లమో (పాలిటెక్నిక్), ఇంటర్మీడియట్ ఒకేషనల్‌లో 50 శాతం, ఇంగ్లీష్ సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు కలిగి ఉన్న వారు అర్హులని స్పష్టం చేశారు. ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు https://airmenselection.cdac.in, https://agnipatvayu.cdac.in వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'మా ఇళ్లకు దారి చూపండి'

- కొండాపురం గ్రామస్తుల వేడుకోలు

ప్రజాశక్తి-పెనుకొండ (సత్యసాయి)

భూకబ్జాదారుల కారణంగా తాతల కాలం నుంచి ఉన్న సొంత ఇళ్లకు దారి లేకుండా పోయిందని.. మా ఇళ్లకు దారి చూపి న్యాయం చేయాలని సత్యసాయి జిల్లా పెనుకొండ మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన పలువురు మొర పెట్టుకుంటున్నారు. బాధితులు.. ప్రవీణ్ కుమార్‌రెడ్డి, నాగలక్ష్మి, రామాంజనేయరెడ్డి, అంజనరెడ్డి, లక్ష్మీదేవమ్మ, నాగరాజు తదితరులు విలేకరుల వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు.

పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని కొండాపురంలో ఎన్‌పి.నరసింహారెడ్డి, ఎన్‌పి. సూర్యనారాయణరెడ్డి సర్వే నెంబర్-708లోని గ్రామ కంఠం భూమిని కబ్జా చేసి ప్రహరీ నిర్మించడం వల్ల పది కుటుంబాల ఇళ్లకు వెళ్లేందుకు దారి లేకుండా పోయిందన్నారు. ఈ విషయంపై ఆర్‌డిఒ, తహశీల్దార్, కమిషనర్లకు ఫిర్యాదు చేయగా తహశీల్దార్ కంటితుడుపు చర్యగా పరిశీలించి న్యాయం చేస్తామని చెప్పారు. 15 రోజులు గడచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.

120కిలోల గంజాయి స్వాధీనం

- 8 మంది నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి - కంటోన్మెంట్ (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా భోగాపురం మండలం రాజాపులోవ వద్ద పోలీసులు 120 కిలోల గంజాయిని, తొమ్మిది సెల్ ఫోన్లును స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి వకుల్‌జిందాల్ గురువారం మీడియాకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రాజాపులోవ జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా విజయనగరం నుండి మూడు కార్లలో వస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి నుండి 47 ప్యాకెట్లులోగల 120కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుల్లో ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా లంతావూర్ బ్లాక్ బల్లేల్ గ్రామానికి చెందిన కొర్రా కిరణ్ (21), మనోజ్ బిసాయ్ (20), ఉత్తరప్రదేశ్ రాష్ట్రం హాపూర్ జిల్లా లక్ష్మణపుర గ్రామానికి చెందిన బిజేంద్ర (46), ఢిల్లీలోని పాత సీంపూర్ ప్రాంతానికి చెందిన పాజిల్ (30), ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బుదాన్ జిల్లా సక్రి జంగిల్ గ్రామానికి చెందిన ముఖ్తర్ అహ్మద్ (43) అహిర్వారా గ్రామానికి చెందిన రామ్మోహన్ (21), కాశగాని జిల్లా కుల్లి గ్రామానికి చెందిన సోను (34), శిల్పి (30)గా గుర్తించామని తెలిపారు. మరో నిందితుడు అజిత దడక పరారయ్యారని, అతడిని త్వరలో పట్టుకుంటామని ఎస్‌పి చెప్పారు. వీరికి ఒడిశాలో గంజాయి వ్యాపారులతో ఉన్న పరిచయాలతో గంజాయిని కొనుగోలు చేసి, రైలు, కార్లలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు తరలించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో గంజాయిని కార్లలో విజయనగరం మీదుగా విశాఖపట్నం తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి తెలిపారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు:- కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

క్ర. సం.	ఋణ ఖాతా నం.	...
1	121648944	...

తేది: 25.07.2025
ప్రదేశం: కల్లూరు, ఆం.ప్ర.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.

డిమాండ్ నోటీసు

క్ర. సం	ఋణగ్రహీత/సహా-ఋణగ్రహీత పేరు/ ఎల్‌ఎఎన్/శాఖ	...
1	నత్తల పరిసుధ కుమారి, నత్తల ఫ్రాన్సిస్/ MHL00310014883/ విజయవాడ	...
2	మున్నంగి వరాలు, మున్నంగి జోజిబాబు/ MHL00310014162/ విజయవాడ	...

ప్రదేశం : విజయవాడ
తేది : 25.07.2025

స్వతంత్రత కోల్పోయిన ఇసి

- కర్ణాటకలోనూ ఓట్ల అక్రమాలు
- కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్రత కోల్పోయిందని, అనర్హుల ఓట్లను చేర్చేందుకు అనుమతిస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో ఎన్నికల సంఘం చీటింగ్ చేయడానికి అనుమతించిందని, అందుకు సంబంధించిన వంద శాతం ఆధారాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. కర్ణాటకలో ఒక నియోజకవర్గాన్ని పరిశీలించగా, వేల సంఖ్యలో అర్హత లేని కొత్త ఓటర్లను ఎన్నికల సంఘం జాబితాలో చేర్చినట్లు గుర్తించామని తెలిపారు. కొన్ని నియోజకవర్గాల్లో 45 ఏళ్ల నుంచి 65 ఏళ్ల వయసున్న వేలమందిని కొత్త ఓటర్లుగా చేర్పించారని విమర్శించారు. ఓటర్ల తొలగింపు, ఓటర్ల చేరిక, 18 ఏళ్లు పైబడిన కొత్త ఓటర్ల విషయంలో భారీగా మోసాలు జరుగుతున్నాయని, తాము వారిని పట్టుకున్నామని అన్నారు. "90 శాతం కాదు, 100 శాతం రుజువులు చూపిస్తాం" అని అన్నారు. బీహార్‌లో ఇప్పుడు ఇదే విధమైన మోసానికి ఇసి పాల్పడుతోందని విమర్శించారు. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఇసి స్వతంత్రంగా పనిచేయడం లేదని అన్నారు. ఈ తప్పుల నుంచి ఇసి తప్పించుకోలేదని చెప్పారు. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదలిపెట్టబోమని స్పష్టం చేశారు.

లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని అమలు చేయాలి

- సుప్రీం కోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ : పని ప్రదేశాల్లో మహిళల లైంగిక వేధింపుల నివారణ చట్ట (పిఒఎస్‌హెచ్) నిబంధనలను అమలు చేయాల్సిందిగా రాజకీయ పార్టీలకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. న్యాయవాది యోగమాయ ఎంజి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గతేడాది ఈ విషయమై ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించినా ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. ఇతర పని ప్రదేశాల్లో మహిళల మాదిరిగానే రాజకీయ పార్టీల్లో పనిచేసే మహిళలందరికీ లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించేలా కోర్టు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. 2013నాటి ఈ చట్ట పరిధిలోకి రాజకీయ పార్టీలను తీసుకు రావాలని, ఆ చట్టంలో పేర్కొన్న నిబంధనలను, ఇతర విధి విధానాలను అనుసరించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. పిఒఎస్‌హెచ్ చట్టాన్ని రాజకీయ పార్టీలన్నీ అమలు చేయాలని, ఒకవేళ వేధింపులకు సంబంధించి ఫిర్యాదులెదురైతే వాటిని ఎదుర్కొనేందుకు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను (ఐసిసి) ఏర్పాటు చేయాలని కోరారు. మహిళా పార్టీ వర్కర్లకు సురక్షితమైన, అందరికీ అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

కిందిస్థాయిలో ఈ వాతావరణం నెలకొనాలన్నారు. రాజకీయ పార్టీలను కూడా మరే ఇతర పని ప్రదేశాల మాదిరిగానే చూడాలని, అక్కడ పనిచేసే వర్కర్లను కూడా చట్టం కింద ఉద్యోగులుగానే చూడాలని పిటిషన్ పేర్కొంది. యుఎన్ వుమెన్ అండ్ ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ నిర్వహించిన అధ్యయనాల్లో రాజకీయ పార్టీల్లోనే ఇటువంటి లైంగిక వేధింపుల శాతం ఎక్కువగా వుందని వెల్లడైన విషయాన్ని ఆమె పేర్కొన్నారు.

'హరిహర వీరమల్లు'పై ప్రజలకు వాస్తవాలు చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

అంతర్భాగం అయిపోయారని వివరించారు. బ్రిటిష్ వాళ్లకాలంలో సృష్టించిన మన సంపద తరలిపోయిందని, యావన్మంది ప్రజలు ఒక్క తాటి పైకి వచ్చి పోరాడి స్వాతంత్ర్యం సాధించుకున్నామని గుర్తు చేశారు. బ్రిటిష్ వాళ్లు హిందూ ముస్లిం ఘర్షణలు సృష్టించి దేశాన్ని విభజించి వెళ్లిపోయారని, ఈ చారిత్రిక వాస్తవాన్ని కూడా మీరు గుర్తించడం అవసరమని తెలిపారు. గత 11 సంవత్సరాలుగా దేశభక్తి గురించి మాట్లాడుతున్న మోడీ ప్రభుత్వం కోహినూర్ వజ్రాన్ని తిరిగి భారతదేశానికి రప్పించడానికి ఎలాంటి ప్రయత్నమూ చేయలేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అత్యంత పలుకుబడి కలిగిన స్థానంలో ఉన్న పవన్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి లండన్‌లో ఉన్న కోహినూర్ వజ్రాన్ని భారతదేశానికి రప్పించగలిగితే ప్రజలు సంతోషిస్తారని సూచించారు. అది భారతదేశ వారసత్వ సంపదని, ఆ పని చేయకుండా కట్టుకథలతో ప్రజల్లో మత విద్వేషాలు రగిలిస్తే అది దేశానికి, ప్రజలకు నష్టమని గుర్తించాలని శ్రీనివాసరావు కోరారు.

ఎస్‌ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడాలని అన్నాడిఎంకె సభ్యులు ఎం. తంబిదురైకి ప్యానల్ ఛైర్మన్ భువనేశ్వర్ కలిత సూచించారు. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి "ఎస్‌ఐఆర్‌ను వెనక్కి తీసుకోండి" అని నినాదాలు చేశారు. నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష సభ్యులను మాట్లాడటానికి ప్యానల్ ఛైర్మన్ అనుమతి నిరాకరించారు. సభలో మాట్లాడటానికి అవకాశం కావాలంటే, వెళ్లి తమ స్థానాల్లో కూర్చోవాలని సూచించారు.

పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాల ఆందోళన

పార్లమెంట్ ఆవరణలో ఇండియా బ్లాక్ ఎంపిలు ఆందోళన చేశారు. గురువారం పార్లమెంట్ మకరద్వారం వద్ద బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్) పేరుతో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఎంపిలు నిరసన చేపట్టారు. ప్లకార్డులు చేతపట్టుకుని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆందోళనలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ సహా డిఎంకె, టిఎంసి, ఆర్‌జెడి, ఎన్‌సిపి, సిపిఎం, ఎస్‌పి, సిపిఐ, జెఎంఎం తదితర ఇండియా బ్లాక్ ఎంపిలు పాల్గొన్నారు.

21వ శతాబ్దంలో 'ఈస్ట్ ఇండియా కంపెనీ'

- స్వేచ్ఛా వాణిజ్యం ఇండియాకు ప్రమాదకరం..!

ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

భారత్ - బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో ఇండియాకు చాలా ప్రమాదాలు పొంచి ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో బ్రిటన్‌లో భారీగా ఉద్యోగాల కల్పన చోటు చేసుకోనుంది. భారత్‌లోని ఆటోమొబైల్ రంగంలో లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడనున్నాయి. కార్ల దిగుమతిపై ప్రస్తుతం ఉన్న సుంకాలు 100 శాతం నుండి 10 శాతానికి తగ్గించడం ద్వారా బ్రిటన్ కార్లు భారత్‌లో చౌకగా లభించనున్నాయి. దీంతో దేశీయంగా ఈ రంగం దెబ్బతిననుంది. ఫలితంగా ఉద్యోగాలు తగ్గిపోనున్నాయి. వ్యవసాయం, చిన్న, మధ్య తరగతి సంస్థలపై ప్రభావం ఉండవచ్చని ఆందోళనలు నెలకొన్నాయి.

భారత్‌కు లాభ, నష్టాలివే !

- జౌళి, తోలు, రత్నాలు, ఆభరణాలు, సీఫుడ్, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులు పెరుగుతాయి.
- హెల్త్‌కేర్, ఇంజనీరింగ్ సేవలకు యుకె మార్కెట్‌లో అవకాశాలు.
- భారత్‌కు వీసా ప్రయోజనాలు పరిమితం కానున్నాయి.
- కార్లపై దిగుమతి సుంకాలు తగ్గించడంతో ఈ పరిశ్రమ కుదుపునకు లోను కానుంది.
- లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయి.

- వ్యవసాయం, చిన్న, మధ్య తరహా సంస్థలపై ప్రభావం.
- ప్రభుత్వ టెండర్లలోకి యుకె కంపెనీల ప్రవేశంతో స్థానిక కంపెనీలు నిర్వీర్యం.

బ్రిటన్‌కు లాభాలివే

- ఇంగ్లాండ్ కంపెనీలకు విస్తృతావకాశాలు..
- యుకె ఉత్పత్తులపై సుంకాలు 90 శాతం తగ్గింపు
- స్కాచ్ విస్కీ, జిన్‌పై సుంకాలు 150 శాతం నుండి 75 శాతానికి కోత. తదుపరి 40 శాతానికే పరిమితం
- ఎలక్ట్రిక్, లగ్జరీ వాహన ఎగుమతులు పెరుగుతాయి.
- ప్రభుత్వ టెండర్లలోకి ప్రవేశించడానికి అనుమతి.
- ఎగుమతుల అధిక రాబడితో యుకె జిడిపికి భారీ మద్దతు.

ప్రభుత్వ టెండర్లలోకి ప్రవేశం

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా భారత ప్రభుత్వ టెండర్లలో బ్రిటన్ కంపెనీలు ఆధిపత్యం పెంచుకోనున్నాయి. దీని ద్వారా భారత్‌లోని 38 బిలియన్ పౌండ్లు (సుమారు రూ.40 లక్షల కోట్లు) విలువైన ప్రభుత్వ టెండర్లలో పాల్గొనే అవకాశం ఆ దేశ కంపెనీలకు లభిస్తుంది. భారత సంస్థలతో జాయింట్ వెంచర్‌లు లేదా టెక్నాలజీ బదిలీ ఒప్పందాల ద్వారా ఈ టెండర్లలో పాల్గొనవచ్చు. రైల్వే, రోడ్లు, రవాణా మౌలిక సదుపాయాలు తదితర రవాణా రంగంపై, మెడికల్ పరికరాలు, ఆసుపత్రి సేవలు, సోలార్, విండ్ ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాలైన స్మార్ట్ సిటీలు, జలవనరుల నిర్వహణ రంగాల్లో పెట్టుబడులకు ఎర్ర తివాచీ పరిచింది. ఇవి బ్రిటన్ కంపెనీలకు కొత్త ఆదాయ మార్గాలను తెరుస్తాయి. ఒప్పందం ద్వారా యుకె కంపెనీలపై ఉన్న బ్యూరోక్రాటిక్ ఆంక్షలు, లైసెన్సింగ్ అవసరాలు లాంటి నాన్ టారిఫ్ అడ్డంకులు తగ్గించబడతాయి. దీంతో టెండర్ ప్రక్రియలో పాల్గొనడం సులభతరం కానుంది. ఈ అవకాశాలు యుకె కంపెనీలకు భారత్‌లో పెట్టుబడులను పెంచడానికి, స్థానిక భాగస్వామ్యాలను ఏర్పరచడానికి మద్దతును అందించనున్నాయి. ఇది యుకె జిడిపికి అదనంగా 4.8 బిలియన్ల పౌండ్లు (దాదాపు రూ.56వేల కోట్లు) మద్దతును అందించనుందని ఆ దేశం అంచనా. 2040 నాటికి ఇది 15.7 బిలియన్ పౌండ్ల (దాదాపు 1.84 లక్షల కోట్ల)కు పెరగొచ్చని అంచనా. అంతిమంగా 21వ శతాబ్దంలో మళ్లీ ఈస్ట్ ఇండియా కంపెనీలకు భారత్ విస్తృత అవకాశాలు కల్పించనుంది. చౌక ఎగుమతుల ద్వారా ఇక్కడి తయారీ రంగాన్ని దెబ్బతీయనుంది. ఆ ప్రభావం ఉపాధి కల్పనపై తీవ్రంగా పడబోతోంది. దీంతో మళ్లీ ఆంగ్లేయుల పెట్టుబడులపై ఆర్థిక పోరాటం చేయాల్సిన పరిస్థితి రావొచ్చేమోనని సంకేతాలు స్పష్టమవుతున్నాయి.

న్యూస్‌క్లిక్ ఎడిటర్ పుర్కాయస్థకు ముందస్తు బెయిల్

న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, ఎడిటర్ ఇన్ చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థకు రెండు వేర్వేరు కేసుల్లో ఢిల్లీ హైకోర్టు బుధవారం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విదేశీ నిధులు స్వీకరించారంటూ ఢిల్లీ పోలీసులు పెట్టిన కేసు కూడా ఇందులో ఒకటి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తు చేస్తున్న మనీ లాండరింగ్ కేసులో కూడా పుర్కాయస్థకు ఉపశమనం లభించింది. ఈ కేసులు 2020లో నమోదయ్యాయని కోర్టు పేర్కొంది. కానీ ఇప్పటివరకు దర్యాప్తులేవీ పూర్తి కాలేదని, చార్జిషీట్ దాఖలు కాలేదని కోర్టు పేర్కొంది. "దర్యాప్తులకు హాజరు కావాల్సిందిగా దరఖాస్తుదారుని 2023 నుండి ఇంతవరకు పిలిచిన దాఖలాలు కూడా లేవని పేర్కొంది. దరఖాస్తుదారుడు గౌరవప్రదమైన వ్యక్తి. 75 ఏళ్లకు పైబడిన వృద్ధుడు. సమాజంలో ఆయనకంటూ ఒక హోదా వుంది. వున్న సాక్ష్యాధారాలు ఏవైనా డాక్యుమెంటరీ తరహాలోనే వున్నాయి. కాబట్టి వాటిని తారుమారు చేసే అవకాశాలు లేవు, లేదా సాక్షులను ప్రభావితం చేసేందుకు కూడా అవకాశం లేదు." అని కోర్టు పేర్కొంటూ ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అమెరికాలోని వరల్డ్‌వైడ్ మీడియా హోల్డింగ్స్ నుండి రూ.9.59 కోట్ల మేరకు విదేశీ నిధులను న్యూస్‌క్లిక్ స్టూడియో ప్రైవేట్ లిమిటెడ్ స్వీకరించిందని పేర్కొంటూ ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. దీని ప్రాతిపదికన న్యూస్‌క్లిక్ కార్యాలయ ఆవరణల్లో, పలు ఇతర ప్రాంతాల్లో ఇడి సోదాలు నిర్వహించింది. 2021లో ఈ కేసులకు సంబంధించి పుర్కాయస్థ, పాండేలను అరెస్టు చేయకుండా కోర్టు తాత్కాలిక రక్షణ కల్పించింది. 2023 అక్టోబరు 3న పుర్కాయస్థను యుఎపిఎ కింద నమోదైన వేరే కేసులో ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం అరెస్టు చేసింది. పుర్కాయస్థ అరెస్టు చట్టవిరుద్ధమైనదని, వెంటనే ఆయనను విడుదల చేయాలని 2024 మే 24న సుప్రీంకోర్టు ఆదేశించడంతో విడుదల చేసిన సంగతి తెలిసిందే.

బెంగళూరు తొక్కిసలాట ఘటనలో ఆర్‌సిబి, ఇతరులపై క్రిమినల్ చర్యలు

- ప్రకటించిన కర్ణాటక ప్రభుత్వం

తొక్కిసలాట జరిగిన చిన్నస్వామి స్టేడియం (ఫైల్)

బెంగళూరు : బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై జస్టిస్ జాన్ మైఖేల్ డి కున్హా కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ముందుకు వెళ్లాలని కర్ణాటక మంత్రివర్గం గురువారం నిర్ణయం తీసుకుంది. ఈ నివేదికలో అంశాల మేరకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి), కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కెఎస్‌సిఎ), ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డిఎన్ఎ నెట్‌వర్క్, ఇతరులపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇప్పటికే సస్పెండ్ చేయబడిన ఐదుగురు పోలీస్ అధికారులపై శాఖాపరమైన విచారణ ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను రాష్ట్ర క్యాబినెట్ సమావేశం తరువాత మీడియా సమావేశంలో మంత్రి హెచ్‌కె పాటిల్ విలేకరులకు వెల్లడించారు. చట్టపరమైన చర్యల్లో సివిల్, క్రిమినల్ కేసులు రెండూ ఉంటాయని తెలిపారు. తొక్కిసలాట, నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యులనేది కున్హా నివేదిక స్పష్టంగా తెలిపిందని మంత్రి పేర్కొన్నారు. ఆర్‌సిబి విజయోత్సవ వేడుకల సందర్భంగా జూన్ 4న జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటనపై జస్టిస్ కున్హా నేతృత్వంలోని విచారణ కమిషన్ సమర్పించిన నివేదికను కర్ణాటక క్యాబినెట్ గతవారమే ఆమోదించింది.

కరువు రక్కసి కాటేస్తోంది

- గాజాలో అన్నార్తుల ఆర్తనాదాలు
- అస్థిపంజరాలుగా చిన్నారులు
- ఆహార కొరతతో అల్లాడుతున్న లక్షలాది పాలస్తీనియన్లు

ఆహార కేంద్రం వద్ద చిన్నారుల కష్టాలు

గాజా : ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంతో గాజాలో ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. అన్నార్తుల ఆర్తనాదాలతో నగరం ప్రతిధ్వనిస్తోంది. ఎక్కడ చూసినా కరువు విలయతాండవం చేస్తోంది. రెండు లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు ఆహార అభద్రతతో కొట్టుమిట్టాడుతున్నారని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో యునిసెఫ్ ఇటీవల విడుదల చేసిన పోస్ట్ తెలిపింది. వారంతా తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే గాజాలో పెద్ద ఎత్తున ఆకలి మరణాలు సంభవిస్తాయని వందకు పైగా ఎన్జీఓలు హెచ్చరించాయి.

దాడులే కాదు...ఆకలి కూడా చంపేస్తోంది

ఇటీవలి కాలంలో ఆహారం కోసం పంపిణీ కేంద్రాలకు చేరుకునేందుకు ప్రయత్నించిన 800 మంది ప్రాణాలు కోల్పోయారు. గాజా హ్యుమానిటేరియన్ ఫౌండేషన్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల సమీపంలో పొంచి ఉన్న ఇజ్రాయిల్ సైనికులు కాల్పులకు తెగబడడంతో వీరంతా మృత్యువాత పడ్డారు. ఇక వైమానిక దాడులతో ఇజ్రాయిల్ దళాలు ఇప్పటికే అరవై వేల మంది పాలస్తీనియన్లను పొట్టన పెట్టుకున్నాయి. 2023 అక్టోబర్ నుంచి ఇజ్రాయిల్ దళాలు అమానుషంగా ప్రవరిస్తూ పాలస్తీనియన్ల ప్రాణాలను హరిస్తున్నాయి. వీరిలో మహిళలు, అభం శుభం తెలియని చిన్నారులు అధిక సంఖ్యలో ఉండడం విచారకరం.

డొక్కలు ఎండిపోయి...

గాజాలో తొమ్మిది లక్షల మంది చిన్నారులు ఆకలితో అలమటిస్తున్నారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియజేసింది. వీరిలో 70,000 మంది ఇప్పటికే పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. గాజాలోని పేషెంట్స్ ఫ్రండ్స్ బెనెవొలెంట్ సొసైటీ ఆస్పత్రి వార్డులోకి వెళితే ఒళ్లు గగుర్పొడిచే దృశ్యాలు కన్పిస్తున్నాయి. డొక్కలు ఎండిపోయి, అస్థిపంజరాలుగా కన్పిస్తున్న పిల్లలతో ఆ ఆస్పత్రి కిటకిటలాడుతోంది. పడకలు చాలకపోవడంతో ఒక్కో బెడ్‌పై ఇద్దరేసి పిల్లలను ఉంచుతున్నారు. ప్రస్తుతం గాజా నగరంలో చిన్న పిల్లలకు వైద్య సేవలు అందించే బృందాలు రెండు మాత్రమే ఉన్నాయి. ప్రతి రోజూ 200 మందికి పైగా పిల్లలు చికిత్స కోసం ఆస్పత్రిలో చేరుతున్నారు.

దిగ్బంధనమే కారణం

గాజాకు అత్యవసర సహాయ సామగ్రి చేరకుండా ఇజ్రాయిల్ దళాలు అష్టదిగ్బంధనం చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) అధిపతి తెలిపారు. సహాయాన్ని అడ్డుకోవడం, ఆంక్షలు విధించడం వంటి చర్యల కారణంగా గాజాలో ఆకలి సంక్షోభం తీవ్రతరమవుతోందని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రాస్ అధ్వనమ్ గేబ్రియేసస్ హెచ్చరించారు. ఆహార సరఫరాలను మార్చి నుంచే ఇజ్రాయిల్ అడ్డుకోవడంతో ప్రస్తుతం గాజాలో ఆహార నిల్వలు అడుగంటుతున్నాయి. మేలో ఆంక్షలను పాక్షికంగా తొలగించినప్పటికీ సరఫరాలు అరకొరగానే ఉన్నాయి. ఆహారం కోసం వేచి ఉన్న ప్రజలపై ఇజ్రాయిల్ సైనికులు జరుపుతున్న కాల్పులలో మే నుంచి ఇప్పటి వరకూ వెయ్యి మందికి పైగా మరణించారని ఐక్యరాజ్యసమితి తెలిపింది.

ఆకలికి తట్టుకోలేక తమ పిల్లలు గగ్గోలు పెడుతున్నారని, ఏం చేయాలో అర్థం కావడం లేదని పలువురు తల్లిదండ్రులు వాపోయారు. ఆహార పంపిణీ కేంద్రాలు హింసకు మారుపేరుగా మారుతున్నాయి. మరోవైపు గాజాలో పిండి ధరలు పెరిగిపోతున్నాయి. వ్యాపారులు మార్కెట్ ధర కంటే 30 రెట్లు అదనంగా తీసుకుంటున్నారు.

సహాయాన్ని అనుమతించండి
అంతర్జాతీయ మీడియా గ్రూపుల డిమాండ్

సహాయాన్ని అనుమతించాలంటూ గాజాలోని రిమల్ జిల్లాలో జర్నలిస్టులు ఈ నెల 19న నిరసన ప్రదర్శన నిర్వహించారు. గాజాలోకి, బయటకు వెళ్లేందుకు జర్నలిస్టులను అనుమతించాలని అంతర్జాతీయ వార్తా సంస్థలు ఎఎఫ్‌పి, అసోసియేటెడ్ ప్రెస్ (ఎపి), బిబిసి, రాయిటర్స్ ఇజ్రాయిల్‌ను కోరాయి. గాజాలోని జర్నలిస్టులు తమ పిల్లలకు ఆహారం ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారని ఈ సంస్థలు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.

రష్యాలో కూలిన విమానం

- 49 మంది మృతి

మాస్కో : రష్యాలోని తూర్పు అమూర్ ప్రాంతంలో గురువారం ఉదయం ప్రయాణికుల విమానం కూలిపోయింది. ఈ దుర్ఘటనలో 49 మంది మరణించగా, మృతుల్లో ఐదుగురు చిన్నారులు వున్నట్లు అధికారులు తెలిపారు. తొలుత ఈ విమానం అదృశ్యమైందని భావించారు. కొన్ని నిముషాల తర్వాత మంటల్లో దగ్ధమౌతున్న విమాన ప్రధాన భాగం శకలాలను సహాయక హెలికాప్టర్ గుర్తించినట్లు అత్యవసర సేవల విభాగ అధికారి ఒకరు తెలిపారు. అంగారా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎఎన్-24 విమానం గురువారం ఉదయం అమూర్ ప్రాంతంలోని బ్లాగోవెష్‌చెన్స్క్ నుండి చైనా సరిహద్దులోని టిండా పట్టణానికి వెళుతోంది. ఆ సమయంలో విమానంలో 43మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. గమ్యస్థానికి దగ్గర్లో ఉండగా విమానానికి ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోలర్స్‌తో సంబంధాలు తెగిపోయాయని స్థానిక మీడియా తెలిపింది. ఈ విమాన ప్రమాదంలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని పేర్కొంది. విజిబిలిటీ తక్కువగా వున్నా, విమానం దిగడానికి సరైన వాతావరణ లేకపోయినా సిబ్బంది ల్యాండింగ్ కోసం యత్నించడమే ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నట్లు మీడియా పేర్కొంది.

విమానం కూలిన ప్రాంతంలో శకలాలు

61 లక్షలకు పైగా ఓటర్లు తొలగింపు!

- బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాపై ఇసి సమాచారం
- నేటితో ముగియనున్న ఎస్‌ఐఆర్ ప్రక్రియ
- ఆగస్టు 1న జాబితా ప్రచురణ

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న బీహార్‌లోని ఎస్‌ఐఆర్ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. శుక్రవారంతో ఈ ప్రక్రియ ముగియనుంది. ఒకా అవసరమైన పత్రాలు సమర్పించని వారు సుమారు ఏడు లక్షల మంది ఉన్నారు. ఎన్నికల కమిషన్ గురువారం వెల్లడించిన సమాచారం ప్రకారం 91.32 శాత మంది (7.21 కోట్ల మంది) ఓటర్లు ఇప్పటి వరకూ గణన ఫారాలు సమర్పించారు. వీటిని స్వీకరించి డిజిటలైజ్ చేసినట్లు ఇసి తెలిపింది. వీరి పేర్లన్నింటినీ ఆగస్టు 1న ప్రచురించే ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చనున్నారు. ఈ ఏడాది జనవరి ఓటర్ల జాబితా ప్రకారం రాష్ట్రంలో 7,89,69,844 మంది ఓటర్లు ఉన్నారు. ఈ జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) ప్రకారం సవరణ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇసి సమాచారం ప్రకారమే వీరిలో 7.21 కోట్ల మంది ఫారాలు సమర్పించారు. 21.6 లక్షల మంది మరణించిన ఓటర్లు కాగా, మరో 31.5 లక్షల మంది ఓటర్లు రాష్ట్రం నుంచి శాశ్వతంగా వలస వెళ్లారు. ఏడు లక్షల మంది ఓటర్లు గణన ఫారాలు సమర్పించలేదు. ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్న ఓటర్లు ఏడు లక్షల మంది, గుర్తించలేని ఓటర్లు లక్ష మంది ఉన్నారని ఇసి తన సమాచారంలో వెల్లడించింది. దీని ప్రకారం ఆగస్టు 1న ప్రచురించే ఈ జాబితాలో ఈ 61 లక్షల మంది పేర్లను తొలగించనున్నారు. ఎస్‌ఐఆర్ మార్గదర్శకాల ప్రకారం నూతన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించిన తరువాత ఈ జాబితా కాపీని రాష్ట్రంలోని 12 ప్రధాన రాజకీయ పార్టీలకు అందిస్తారు. ఇసిఐ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచుతారు. ఇప్పటికే బూత్‌స్థాయి ఓటర్ల జాబితాను, ఫారాలు నింపని ఓటర్లు, మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల జాబితాను ఈ నెల 20న అన్ని రాజకీయ పార్టీలతో ఇసి పంచుకుంది. వీటిపై అభ్యంతరాలు తెలపాలని కోరింది.

ముసాయిదా జాబితాపై కూడా అభ్యంతరాలను ఏ ఓటరైనా, లేదా ఏ రాజకీయ పార్టీ అయినా సెప్టెంబర్ 1 వరకూ ఫిర్యాదు చేయవచ్చునని ఇసి చెబుతోంది. ముసాయిదా జాబితాను ఆగస్టు 1న విడుదల చేసినా జాబితాలో ఓటర్లను చేర్చడం, తొలగించడం సెప్టెంబరు 1 వరకూ కొనసాగుతుందని ఇసి తెలిపింది. ఎస్‌ఐఆర్‌పై వస్తున్న విమర్శలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ మాట్లాడుతూ మరణించిన వారి పేర్లు, ఇతర ప్రదేశాల వారి పేర్లు జాబితాలో చేర్చాలా అని ప్రశ్నించారు. అనర్హుల ఓట్ల చేర్పింపు, అర్హుల ఓట్ల తొలగింపు అంశాలపై ఆయన పెదవి విప్పలేదు.

బాంబు పేలుళ్ల కేసులో బాంబే హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

- నిర్దోషులుగా విడిచిపెట్టిన వారు లొంగిపోనక్కర్లేదు
- మోకా కేసుల్లో ఉదాహరణగా చూపరాదన్న ధర్మాసనం

న్యూఢిల్లీ : ముంబై బాంబు పేలుళ్ల కేసులో ఇచ్చిన తీర్పు అమలుపై సుప్రీం కోర్టు స్టే విధించింది. 2006లో జరిగిన ముంబై రైలు పేలుళ్ల కేసులో నిందితులుగా వున్న 12మందినీ నిర్దోషులుగా విడిచిపెడుతూ బాంబే హైకోర్టు తీర్పు ఇచ్చింది. దానిపై మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో అప్పీల్ చేసింది. ఆ అప్పీల్‌ను విచారించిన సుప్రీం, ఈ కేసులో ఇచ్చిన తీర్పును ఇతర కేసుల్లో చట్టపరమైన ఉదాహరణగా చూపాల్సిన అవసరం లేదని పేర్కొంది. మహారాష్ట్ర సంఘటిత నేరాల నియంత్రణా చట్టం (మోకా) కింద నమోదైన కేసులపై విచారణ సాగుతున్న సందర్భంలో ఈ కేసు తీర్పును ఉదాహరణగా చూపరాదని పేర్కొంది. ఇప్పుడు బాంబే హైకోర్టు తీర్పుపై స్టే ఇచ్చినందున జైలునుండి విడుదలైన నిందితులందరూ మళ్లీ లొంగిపోవాల్సిన అవసరం లేదని కూడా ఈ సందర్భంగా సుప్రీం స్పష్టం చేసింది. జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, ఎన్.కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన బెంచ్ ముందు మహారాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, తీర్పు అమలుపై తాత్కాలికంగా స్టే విధించాలని కోరారు. బాంబే హైకోర్టు తీర్పులోని న్యాయపరమైన తప్పులు మోకా కింద ఇతర కేసుల విచారణను ప్రభావితం చేయరాదని, అందువల్ల ఆ తీర్పు అమలుపై స్టే విధించాలని కోరుతున్నామని తెలిపారు. "వారిని వెనక్కి జైలుకు తీసుకురావడానికి మేం స్టే కోరడం లేదు. అది మా ఉద్దేశం కూడా కాదు, కానీ చట్టానికి సంబంధించి హైకోర్టు ఇచ్చిన కొన్ని నిర్ధారణలు మోకా కింద సాగుతున్న విచారణలను ప్రభావితం చేస్తున్నాయని సొలిసిటర్ జనరల్ పేర్కొన్నారు. "నిర్దోషులందరూ విడుదలయ్యారు, వారిని వెనక్కి జైలుకు తీసుకువచ్చే ఉద్దేశ్యం లేదు." అని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీని సుప్రీంకోర్టు తన ఇంటీరియమ్ ఉత్తర్వుల్లో నమోదు చేసింది. "అయితే చట్టానికి సంబంధించి సొలిసిటర్ జనరల్ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకుని హైకోర్టు ఇచ్చిన తీర్పును ఏ పెండింగ్ ట్రయల్స్‌లోనూ ఉదాహరణగా పరిగణించరాదని పేర్కొంటున్నాం. అందువల్ల ఈ తీర్పు అమలుపై స్టే విధిస్తున్నాం." అని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

థాయ్‌లాండ్, కంబోడియాల మధ్య ఘర్షణ

- సరిహద్దు వెంబడి యుద్ధవాతావరణం
- దాడుల్లో 20 పైగా సామాన్య పౌరులు మృతి

బ్యాంకాక్ : థాయ్‌లాండ్, కంబోడియా దేశాల సరిహద్దు వివాదం ఘర్షణలకు దారి తీసింది. గురువారం ఎఫ్-16 యుద్ధ విమానాలతో కంబోడియా సైనిక స్థావరాలపై దాడి చేసామని థాయ్ సైన్యాధికారి రిచా సుక్సువాసన్ ప్రకటించారు. ఈదాడితో ఇరుదేశాల సరిహద్దు వెంబడి యుద్ధవాతావరణం నెలకొంది. థాయ్ సైన్యం దాడి తమ దేశ సార్వభౌమత్వంపై దాడిగా కంబోడియా రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది.

వివాదం ఎలా మొదలైంది :

ఇరు దేశాల మధ్య 817 కి.మీ సరిహద్దు ఉంది.ఈ ప్రాంతంలో ఉన్న ప్రీహ్‌విహార్, టా మోన్ థామ్ దేవాలయాలు రెండు దేశాలకు చారిత్రకంగా, సాంస్కృతికంగా పవిత్రమైనవి. అయితే సున్నితమైన ఈ ప్రాంతం సరిహద్దు ఘర్షణలకు కేంద్రంగా మారిపోయింది. గత నెలలో కంబోడియా మాజీ ప్రధానితో ఫోన్ సంభాషణల లీక్ కావడంతో షినవత్రా అధ్యక్ష పదవి కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇటీవల మందు పాతర పేలి ఇద్దరు థాయి సైనికులు తీవ్రంగా గాయపడ్డారు, దీనికి కంబోడియా కారణమని థాయ్ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే రెండు దేశాలు పరస్పరం దాడులకు పాల్పడుతున్నాయి. తమ దేశాల దౌత్యవేత్తలను తిరిగి పిలిపించాయి. గత రెండు దశాబ్దాల నుండి ఉభయ దేశాల నడుమ సరిహద్దు వివాదం నెలకొని ఉంది. ఈ ఘర్షణలు దీర్ఘకాలం కొనసాగితే పరిస్థితులు మరింత దిగజారిపోతాయని చర్చల ద్వారా సమస్యని పరిష్కరించుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

రాష్ట్రంలో ఎస్‌ఐఆర్ వద్దు

(మొదటిపేజీ తరువాయి)

జాగ్రత్తలు తీసుకుని చేపట్టాలని కోరారు. టిడిపి ప్రతినిధులుగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, పార్టీ కార్యాలయ కార్యదర్శి ఎస్.రాజశేఖర్ తమ పార్టీ వైఖరిని సిఇఒ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా బీహార్ మోడల్ ఎస్‌ఐఆర్ అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తే ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందని పేర్కొన్నారు. ఎపిలో 2002లో ఎస్‌ఐఆర్ నిర్వహించి జాబితాలను ఖరారు చేశారని, తాజా రివిజన్‌ను 2002 నుంచి కాకుండా విభజన అనంతరం 2014లో జరిగిన ఎన్నికల జాబితాలను ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల సలహా సంప్రదింపులతోనే ఇది జరగాలని విజ్ఞప్తి చేశారు. జీరో డోర్ నంబరు విధానం రద్దు, వివిపాట్ స్లిప్‌లలో కనీసం 50 శాతం లెక్కించడం, ఇసిఐ యాప్‌ను ఆఫ్‌లైన్‌లో కూడా పని చేసే విధంగా అవకాశం ఇవ్వడం, తదితర అంశాలను టిడిపి సిఇఒ దృష్టికి తీసుకువచ్చింది. వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ గత ఎన్నికల్లో పోలింగ్ ముగిశాక 51 లక్షల ఓట్లు అధికంగా పోలయ్యాయన్నారు. ఇవిఎంలు లేకుండా బ్యాలెట్ పేపర్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. వివిప్యాట్‌ల పనితీను సమీక్షించాలన్నారు. బిజెపి నుంచి ఆ పార్టీ నాయకులు కిలారు దిలీప్ హాజరై ఇవిఎంలపై ఎటువంటి సందేహాలు లేవన్నారు. అంతకు ముందు వివిధ పార్టీల నేతలతో సిఇఒ మాట్లాడుతూ.. సాధారణంగా జరిగే ఓటర్ల జాబితా సరవణతోపాటు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను దేశ వ్యాప్తంగా అమలు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోను ఎస్‌ఐఆర్‌ను అమలు జరుగుతందని, ఎప్పటి నుంచి అమలు చేసే అంశాన్ని ఇసిఐ తదుపరి ఆదేశాల మేరకు ఉంటుందని అధికారులు ఈ సందర్భంగా పార్టీల దృష్టికి తెచ్చారు.

చిన్నారి

జీవన సారథం
శ్రమ శక్తి ఈ ప్రపంచంలో చాలా ఉన్నతమైనది. దాన్ని జయించే శక్తి మరే శక్తికీ లేదు.

మీ కోసం
చింతపండు ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే అది నిల్వ చేసే డబ్బాలో రాళ్ల ఉప్పు వేయాలి.

JEEVANA జీవన the family

పర్యావరణ వీరులు

రాజారాం తోట అనే గ్రామంలో బుజ్జి అనే అమ్మాయి ఉంది. తనకి ప్రకృతితో గడపడం చాలా ఇష్టం. బుజ్జి స్నేహితుడు గోపాలం. గోపాలం అన్ని పనులూ చురుకుగా చేస్తాడు. అతనికి అందరికీ సహాయపడటమంటే చాలా ఇష్టం. ఒక రోజు బుజ్జి, గోపాలం కలిసి తమ గ్రామం దగ్గర ఉన్న అటవీ ప్రాంతానికి వెళ్ళారు. అక్కడ చాలా చెట్లు నరికివేసి ఉన్నాయి. స్కూల్లో సైన్స్ టీచర్ ఆ వారం లోనే చెట్లు, ప్రాణ వాయువుకు మూలం అన్న విషయం చెప్పారు. బుజ్జి, గోపాలానికి ఆ విషయం జ్ఞప్తికి వచ్చి, చాలా బాధపడ్డారు. ఎందుకు చెట్లు నరికివేస్తున్నారో వారికి అర్థం కాలేదు. ఆ రాత్రి బుజ్జి, గోపాలం వారి గ్రామ పెద్దను కలసి, విషయం తెలుసుకున్నారు.

చెట్లను నరికివేయడానికి అధికారులు అనుమతి ఇచ్చారని తెలిసి చాలా బాధపడ్డారు. ఎలాగైనా చెట్లని రక్షించాలని ఒక ఆలోచన చేశారు. గ్రామంలోని పిల్లలందరినీ పోగేశారు. ఓ రాత్రి సమయంలో చెట్లని నరుకుతున్న వైపు పిల్లలందరూ వెళ్లారు. అప్పుడు అక్కడ, చెట్లను నరకడంతోపాటు మోసగాళ్లుచేస్తున్న గంజాయి సాగు కనిపించింది.

ప్రమాదకరమైన పంటను పండిస్తున్న ఆ ముఠా ఆట కట్టించాలనుకుని పిల్లలంతా అధికారులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి మోసగాళ్ల పనిపట్టారు. చెట్ల నరికివేత ముసుగులో మోసగాళ్లు చేస్తున్న దందాని చాకచక్యంగా పట్టుకున్న పిల్లలను అధికారులు, పోలీసులు అభినందించారు. గ్రామ ప్రజలు కూడా పిల్లల ధైర్యాన్ని మెచ్చుకున్నారు. చెట్లని నరకకుండా ఆపినందుకు బుజ్జి, గోపాలానికైతే చెప్పలేని సంతోషమేసింది. పిల్లల మార్గదర్శకత్వంలో, గ్రామంలో మరిన్ని చెట్లు నాటే కార్యక్రమాలు నిర్వహించారు.

- డా.చిట్యాల రవీందర్, 77988 91795.

నేను గీసిన బొమ్మ

కల్యాణ్ నాయక్, 6వ తరగతి, ఇంటిగ్రేటెడ్ దోర్నాల స్కూల్, తిమ్మాపురం గ్రామం, దోర్నాల, ప్రకాశం జిల్లా.



బృంద, 9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హవేలి ఘణపూర్, మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సామరస్య దేశంలో సిగ్గులేని పనులు..

'మొదట వాళ్లు యూదుల కోసం వచ్చారు. నేను మాట్లడలేదు. ఆ తరువాత వారు...' అన్న ప్రఖ్యాత కవిత విభజించబడిన మనుషుల స్థితికి, నిస్సహాయతకి అద్దం పడుతుంది. ఇప్పుడు ఉత్తర భారతదేశంలో ఒక వర్గం ప్రజలపై జరుగుతున్న అణిచివేతని చూస్తుంటే ఇది పదే పదే గుర్తుకు వస్తోంది. అక్కడ మతం పేరుతో మనుషులని వేరు చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు అని చూడకుండా వేధిస్తున్నారు. వాళ్లు ఉండడానికి నీడ లేకుండా చేస్తున్నారు. బతకడానికి బతుకుదెరువు లేకుండా వ్యాపారాలు మూయించేస్తున్నారు. ఈ దేశం మీది కాదని కట్టుబట్టలతో తరిమేస్తున్నారు. గూడు లేక, కూడు లేక, ఆదరించే నీడ లేక ఆ ప్రజలు మౌనంగా రోదిస్తున్నారు.

అసోం..

మే 25, అసోంలోని బార్‌పేట్ జిల్లాకి చెందిన హజీరా ఖాటూన్(60), షోనా భాను (58)ని పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయానికి పిలిపించారు. కొన్నేళ్లుగా వారిపై మోపబడిన 'ఫారినర్ కేసెస్'ని కొట్టివేసేందుకు తీసుకెళ్తున్నట్లు ఇంటికి వచ్చిన పోలీసులు చెప్పారు. ఆ మాటలు విన్న ఆ ఇద్దరు మహిళల ముఖాలు సంతోషంతో వెలిగిపోయాయి. సంవత్సరాల తరబడి వారు చేసిన పోరాటం ఫలితం ఇచ్చిందని సంబరపడిపోయారు. ఆ ఉత్సాహంతో మారు మాట్లాడకుండా ఆ పోలీసుల వెంట వెళ్లిపోయారు.

షోనా

అక్కడికి వెళ్లాక, కొన్ని గంటలకే వారిని ఓ గదిలో నిర్బంధించారు. ఆహారం, నీరు ఇవ్వకుండా సాయంత్రం వరకు అలానే వుంచేశారు. ఆ తరువాత.. ఎందుకు? ఏంటి? అన్న ప్రశ్నలకు తావు లేకుండా బలవంతంగా వాళ్లని పోలీసు జీపు ఎక్కించారు. గోల్‌పారా జిల్లాలోని మాటియా ట్రాన్సిట్ క్యాంప్‌కి వాళ్లని తరలించారు. ఈ క్యాంపు 'అక్రమ విదేశీయులు' అని పిలిచేవారిని నిర్బంధించే దేశంలోనే అతి పెద్ద నిర్బంధ కేంద్రం.

2025 మేలో అసోం వ్యాప్తంగా ఈ రకమైన చర్యలు ఎక్కువయ్యాయి. అకస్మాత్తుగా, విస్తృతమైన అణిచివేత అక్కడ కొనసాగుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో బహిష్కరణకి గురవుతున్న వారంతా తూర్పు బెంగాల్ మూలాలకి చెందిన వృద్ధ ముస్లిం జనాభా.

నిర్బంధ కేంద్రం నుంచి కూడా ఈ వృద్ధ మహిళలను తరిమేశారు. మే 27 తెల్లవారుజామున బంగ్లాదేశ్ సరిహద్దు గ్రామం కురిగ్రామ్ వైపు అడవి మార్గం గుండా వెళ్లమని సిఆర్‌పి జవాన్లు వారిని బెదిరించారు. అడవిలో ఆ మహిళలు ఎలా ప్రయాణించి ఉంటారు? వారికెదురైన పరిస్థితిని హజీరా ఇలా చెబుతోంది. 'మేము జంతువుల్లా మిగిలాం. ఆహారం, నీళ్ల లేవు. కూర్చోవడానికి స్థలం లేదు. మోకాలి లోతు నీళ్లల్లో, మండుతున్న ఎండలో అలా నిలబడి ప్రయాణించాం. సరిహద్దుకి చేరేసరికి తడిసిపోయి, దోమలు కుట్టి, చనిపోవడానికి మిగిలిన జీవచ్ఛవాల్లా మిగిలాం' అని రోదిస్తూ ఆమె చెప్పింది.

హజీరా

వాళ్లకి భారతదేశ గుర్తింపు పత్రాలు అన్నీ ఉన్నాయి. అయినా వాళ్లు ఈ దేశస్తులు కాకుండా పోయారు. మతం పేరుతో వారిని, వారి తరతరాలను సొంత దేశంలోనే పరాయివాళ్లుగా చేశారు.

2023 నాటికి 'ఫారినర్స్ ట్రిబ్యునల్' చట్టం ప్రకారం అసోంలో లక్షా 50 వేల మంది ముస్లిం జనాభాని 'ఫారినర్స్'గా ముద్రవేశారు. హజీరా, షానుపై ఈ ముద్ర పడిన తరువాత వారు మూడేళ్లు నిర్బంధ శిబిరాల్లో మగ్గారు. ఆ తరువాత విడుదలైనా తరచూ పోలీసు స్టేషను చుట్టూ తిరిగారు. చివరికి వాళ్లని దేశం నుండి గెంటేశారు.

మహారాష్ట్ర..

నెల రోజులుగా అక్కడ కబేళా వ్యాపారస్తులు నిరసనలు చేస్తున్నారు. ఊకుమ్మడిగా తమ వ్యాపారాలను మూసివేయాలన్న నిర్ణయానికి వారంతా వచ్చారు. దశాబ్దాలుగా 'గో రక్షకులు' పేరుతో మెజారిటీ మతతత్వ మూక చేస్తున్న హింసాత్మక దాడులకు నిరసనగానే వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది తీవ్ర నిరాశ నుండి పుట్టిన ధిక్కారం. ఈ నిర్ణయం వారి జీవనోపాధిని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుందని తెలిసినా వారు వెనక్కి తగ్గలేదు.

ఖురేషీలు అని పిలవబడే అట్టడుగు ముస్లిం సామాజిక వర్గం ఈ కబేళాల నిర్వహణలో తరతరాలుగా ఉంది. గత పదేళ్లుగా ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ దాడికి గురయ్యారు. ఈ నేపథ్యంలోనే ఈ వృత్తిని వదిలివేయమని వాడవాడలా వారు ప్రచారం చేస్తున్నారు. నాగ్‌పూర్‌లో ప్రారంభమైన ఈ ప్రచారం, క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించింది.

'మాంసం కొట్టు విక్రయదారులపై ఒక పథకం ప్రకారం మెజారిటీ మతం వ్యక్తులు దాడులు చేస్తున్నారు'ని గత సంవత్సరం మూకదాడిలో దారుణంగా హింసించబడిన ఓ వ్యక్తి ఆవేదనగా మాట్లాడారు.

ఉత్తరప్రదేశ్..

మత గురువు యోగి ఆదిత్యనాథ్ ఏలుబడిలోఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఈ రకమైన దాడులు నిత్యకృత్యం. ఇప్పుడవి మరింత దూకుడుగా అమలవుతున్నాయి. 'లవ్‌జిహాద్', 'ఘర్ వాపసి' వంటి చర్యలతో పాటు తాజాగా మాంసం విక్రయాలపై కూడా నిషేధాలు జారీ చేస్తున్నారు. ఘజియాబాద్ సెంటర్‌లో కెఎఫ్‌సి ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌పై ఇటీవల ఓ మూక, దాడికి తెగబడింది. పవిత్ర మాసంలో మాంసం విక్రయాలు చేస్తున్నారని వారిని నిందించింది. దేశ రాజధాని ఢిల్లీలో సైతం పలు రెస్టారెంట్ల గోడలపై విశ్వ హిందూ పరిషత్ నినాదాల స్టిక్కర్లను అంటించారు. కాశీ, హరిద్వార్‌లో యాత్రల సందర్భంగా దుకాణదారులు తమ స్టాళ్లపై పేర్లను ముద్రించాలని, తద్వారా వారు హిందువులా? ముస్లింలా?, వారు పెట్టే భోజనం తినదగినదా? కాదా? అని తెలుస్తుందని ప్రభుత్వమే ఆదేశాలు జారీ చేసింది.

ప్రాంతాలు వేరైనా ఈ మధ్య కాలంలో మైనార్టీలు కేంద్రంగా దాడులు తీవ్రం చేశారు. ఉత్తరాదిలో ఈ ధోరణి చాపకింద నీరులా దేశమంతా వ్యాపిస్తోంది. సామరస్య దేశంలో ఈ ఉన్మాద పోకడలు చూస్తూ ఊరుకుంటే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ఆ మూక మనదాకా రాలేదని మౌనంగా ఉంటే చివరికి వచ్చేసరికి మనిషి తనంతట తానే అదృశ్యమైపోతాడు. మనిషి స్థానంలో ఉన్మాదం.. వికృతం మాత్రమే మిగిలి వుంటాయి.

లేని చరిత్ర, సాగదీత... 'వీరమల్లు'

ఎంత కాలంగానో ప్రచారం సాగుతున్న పవన్ కళ్యాణ్ సినిమా 'హరిహర వీరమల్లు' గురువారం విడుదలైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ టికెట్ల భారీ పెంపుతో విడుదలైన ఈ సినిమా పవన్ అభిమానుల అంచనాలను అందుకోలేకపోయింది. 16వ శతాబ్దంలో మొఘల్ సామ్రాజ్యం, కోహినూర్ వజ్రం చుట్టూ అల్లిన ఈ కథలో ముస్లిం ద్వేషం పెంచేలా కొన్ని సంభాషణలు సాగాయి. అసలు చరిత్రలో లేని అంశాలను తెర మీదికి తీసుకొచ్చి, దానికి సనాతనం అనే అతుకుడు ప్రక్రియ సాగించటంలో కథలో క్లారిటీ లోపించింది. అవసరం లేని చోట ఆవేశం తప్ప అసలు కథ లేదు. దీంతో, ఇంటర్వెల్ తరువాతి భాగం సాగదీతగా ప్రేక్షకులను నిరుత్సాహపరిచింది. కథను తెరకెక్కించటంలో జరిగిన విపరీత జాప్యం, చాలా సన్నివేశాల రూపకల్పనకు పేలవమైన గ్రాఫిక్స్‌ను వాడడం సినిమా నాణ్యతను దెబ్బ తీసింది. చరిత్రతో ముడిపెట్టి ఒక కల్పిత కథను చెబుతున్నప్పుడు- గొప్ప నైపుణ్యం చూపిస్తే తప్ప దాన్ని ప్రేక్షకులు అంగీకరించరు. రాజమౌళి తీసిన బాహుబలి, మగధీర వంటి సినిమా కథలు కల్పితాలే. కానీ, కథనంలో ఊహించని మలుపులు పుష్కలంగా చూపించారు. ఈ సినిమాలో అలాంటి మలుపులు తక్కువ. కథలో అంతగా అతకని, అవసరం లేని సనాతన భావజాలాన్ని ఇరికించటానికి ప్రయత్నించి, విఫలమయ్యారని పరిశీలకుల భావన. ఈ కథను రాసుకున్న క్రిష్ పూర్తిగా పనిచేస్తే మరోలా వుండేదని, కానీ, ఆ తరువాత స్క్రిప్టులో చాలా మార్పులు చేసి, కథకు పరమార్థం లేకుండా చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. కథ మొదటి భాగం కొంతవరకూ ప్రేక్షకులను కూచోబెడుతుంది. రెండో భాగం అంతకుమించి ఉంటుందని ప్రేక్షకులు భావిస్తారు. కానీ, కథ తక్కువై, ఎలాంటి మలుపులూ లేకుండా నెమ్మదిగా సాగింది. దీనిని రెండు పార్టులుగా తీస్తారని విడుదలకు ముందు ప్రచారం జరిగింది. ఈ సినిమా చూశాక మొదటి భాగంలోనే కథ లేదు.. రెండో భాగంలో చెప్పేదేముంటుంది? అని అభిమానులే వ్యాఖ్యానిస్తున్నారు.

సినిమా సెకండాఫ్‌లో ఢిల్లీకి వెళ్లే బాటలో అడ్డంకులు, ప్రజల సమస్యలు అన్నీ చూపించడంతో సరిపోయింది. క్లయిమాక్స్‌లో పెనుతుఫాను రావడంతో వీరమల్లు.. ఔరంగజేబును కలవడంతో ముగుస్తుంది. అసలు వజ్రం దక్కించుకున్నాడా? లేదా? వేదపండితులు ఏమయ్యారు అనేది చెప్పకుండానే ఎండ్‌కార్డు పడింది. ఏ సినిమా సీక్వెల్ అయినా, తొలి భాగాన్ని అర్థవంతంగా, ఆసక్తికరంగా ముగిస్తూనే- రెండో భాగంపై ఆసక్తిని పెంచాలి. వీరమల్లు అందుకు భిన్నంగా ఉంది.

27 సంవత్సరాల సినీ కెరీర్‌లో పవన్ కళ్యాణ్ అనేక హిట్లు, మరికొన్ని ఫట్లు సొంతం చేసుకున్నారు. ఎఎం రత్నం నిర్మాతగా తెరకెక్కించిన ఖుషి, బంగారం తర్వాత వచ్చిన మూడో సినిమా ఇది. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా మూవీగా తెరకెక్కిన ఈ సినిమా ప్రారంభమైన ఐదేళ్ల తర్వాత విడుదలైంది. క్రిష్ దర్శకత్వంలో కొంత భాగం పూర్తయిన సినిమా, ఆయన తప్పుకున్న తర్వాత ఎఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వంలో పూర్తయ్యింది. చెప్పాలనుకున్న కథకు, పవన్ కళ్యాణ్ సనాతన భావ ప్రచారానికి లంకె సరిగ్గా కుదరలేదు. సాంకేతికంగా చాలా లోపాలు కనిపించాయి. గ్రాఫిక్స్ పేలవంగా తేలిపోయాయని పవన్ అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న సినిమాలకు సైతం అద్భుతమైన వీఎఫెక్స్ వాడుతుండగా- ఈ సినిమాకు చాలా పేవలమైన సీజీ వర్క్ నడిచిందనే చెప్పాలి. వీరమల్లు ఢిల్లీకి వెళుతున్నప్పుడు కొండ చరియలు విరిగిపడడం వంటి సన్నివేశాల్లో గ్రాఫిక్స్ ప్రేక్షకులను గొప్ప అనుభూతి కలిగించవు. ఈ సినిమా విడుదలకు ముందే ఓటీటీ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్ పొందింది.

కాల్పనిక కథతో చరిత్రపై అపోహలు

చారిత్రక వాస్తవాలపై ఆధారపడి కాకుండా ఊహాజనితమైన కాల్పనిక కథతో తీసిన సినిమా ఇది. ఈ ఊహాజనిత చిత్రం మత విద్వేషాన్ని పెంచటానికి దారి తీసే ప్రమాదం ఉంది. మొఘల్ సామ్రాజ్యం, కోహినూర్ వజ్రం లాంటి వాస్తవాలను వక్రీకరించేలా చిత్రంలోని సంఘటనలు చూపించారు. బాధ్యతాయుతమైన దర్శక నిర్మాతలు, ప్రజాదరణ ఉన్న నటులూ వాస్తవిక చరిత్రను దృష్టిలో పెట్టుకోవటం, జాతీయ సమైక్యతకు భంగం కలిగించని రీతిలో కథాకథనాలు ఉండేలా చూసుకోవటం చాలా అవసరం.

సినిమాలో ఏమి చూపించారంటే...

వీరమల్లు చౌర్య నైపుణ్యానికి ఆకర్షితుడై ఒక ప్రాంతీయ రాజు (సచిన్ ఖేడేకర్) అతడి (పవన్ కళ్యాణ్)ని పిలిపించి, విలువైన వజ్రాల గుట్టను దొంగిలించే పనిని అప్పగిస్తాడు: ఆ క్రమంలోనే వీర మల్లుకు దేవదాసి అయిన పంచమి (నిధి అగర్వాల్) తారసపడుతుంది. తరువాత గోల్కొండ నవాబు – వీరమల్లును ఢిల్లీ ఎర్రకోటలో ఉన్న కోహినూర్ వజ్రాన్ని తిరిగి సాధించే పనికి పురమాయిస్తాడు. దానిని సాధించటానికి వీర మల్లు ఏం చేశాడన్నది కథ.

సినిమా నిర్మాణానికి ఐదేళ్లు పట్టడంతో – సాంకేతిక లోపాలు చోటు చేసుకున్నాయి. ఐదేళ్లపాటు ఇదే ప్రాజెక్టుతో కట్టుబడి ఉన్న నిధి అగర్వాల్, పంచమి పాత్రకు తన వంతుగా న్యాయం చేసింది. ఆమె రెండు పాటల్లో కనిపిస్తుంది.

'యానిమల్' చిత్రంలో తన భీకర నటనకు ప్రశంసలు అందుకున్న బాబీ డియోల్ మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్రలో నటించారు. హీరో, విలన్ మధ్య సాగే పోరాటాలు అంతగా ఆకట్టుకోలేదు. సహాయక నటీనటుల్లో సత్యరాజ్ కొంత మెరుగైన పాత్ర పోషించారు. రఘుబాబు, సుబ్బరాజు, సునీల్ పాత్రలు సాధారణంగా ఉన్నాయి. మొత్తానికి పవన్ అభిమానులను సైతం నిరుత్సాహపరిచిన సినిమాగా 'వీరమల్లు' మిగిలిపోతుంది.

ఇదీ, చరిత్ర : కృష్ణానది పరివాహ ప్రాంతంలో లభించిన కోహినూర్ వజ్రం ఆనాడు (దాదాపు 700 ఏళ్ల క్రితం) కాకతీయుల సామ్రాజ్యానికి చేరింది. తర్వాత ఢిల్లీ సుల్తానులకు, వారి నుంచి మొఘల్ చక్రవర్తులకు, వారి నుంచి నాదిర్‌షాకు, వారి నుంచి ఆఫ్ఘనిస్తాన్ రాజులకు చేరింది. వారి నుంచి పంజాబ్ సిక్కురాజుకు, అక్కడి నుంచి బ్రిటీష్ వారికి లభించింది. బ్రిటీష్ వారు దానిని రహస్యంగా లండన్ తరలించారు. అది నేటికీ భారత దేశానికి తిరిగి రాలేదు. ఎవరూ రప్పించలేదు. కోహినూర్ వజ్రమే కాదు; బ్రిటీష్ వారు మనదేశంలోని సంపదనంతా వారి పాలనలో తరలించుకుపోయారు. తరువాత భారతీయులు కులమతాలకు అతీతంగా అందరూ సమైక్యంగా పోరాడి, స్వాతంత్ర్యం సాధించుకోవటం జరిగింది. ఇలాంటి చారిత్రక నేపథ్యాన్ని వక్రీకరిస్తూ, ముస్లిం వ్యతిరేకతను పెంచే సినిమాలు గత కొన్నేళ్లుగా బాలీవుడ్‌లో వచ్చాయి. ముస్లిములను విలన్లు, దేశద్రోహులుగా చూపించారు. ఆవిధంగానే వీరమల్లు చిత్రంలో చేసిన ప్రయత్నానికి ప్రేక్షకాదరణ అంతంతగానే ఉంది. థియేటర్ల వద్ద మొదటిరోజు మిక్స్‌డ్ టాక్ వినిపించింది.

పట్టు జారుతోంది

- పంత్, శార్దూల్ పోరాటం భేష్
- ఇండియా 358ఆలౌట్
- బెన్ స్టోక్స్‌కు ఐదు వికెట్లు
- ఇంగ్లండ్ 225/2

మాంచెస్టర్: నాల్గో టెస్ట్‌లో టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ అర్ధసెంచరీకి తోడు ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నారు. వీర్దిరికి తోడు సుందర్ కూడా రాణించడంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 358పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఓపెనర్లు డకెట్, క్రాలే అర్ధసెంచరీలతో రాణించడంతో భారత్‌కు దీటుగా సమాధానమిస్తోంది. గురువారం రెండో రోజు ఆటముగిసే సమయానికి ఇంగ్లండ్ జట్టు 46 ఓవర్లకు రెండు వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేసింది. ఓపెనర్లు తొలి వికెట్‌కు 166పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

గురువారం ముందుగా భారత్ ఇన్నింగ్స్‌లో తొలి సెషన్‌లో శార్దూల్ ఠాకూర్(41), వాషింగ్టన్ సుందర్(27)లు. ఇద్దరూ అడ్డుగోడలా నిలిచి వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. తొలి సెషన్‌లో వీరిద్దరూ సమయోచితంగా ఆడి ఇంగ్లండ్ బౌలర్లకు పరీక్ష పెట్టారు. సింగిల్స్, డబుల్స్ తీస్తూ.. నెమ్మదిగా స్కోర్‌బోర్డును ముందుకు నడిపించారు. ఆరో వికెట్‌కు కీలకమైన 48 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జంటను విడదీసి స్టోక్స్ విడదీశాడు. దీంతో తొలిరోజు రిటైర్డ్ హర్ట్‌గా క్రీజ్‌ను విడిచిన

వికెట్ కీపర్ రిషభ్ పంత్ క్రీజులోకి వచ్చాడు. పాదం నొప్పిని భరిస్తూనే వికెట్ కాపాడకుంటూనే స్కోర్ బోర్డును పరుగెత్తించాడు. వర్షం కారణంగా ముందుగానే లంచ్ బ్రేక్ ఇవ్వగా అప్పటికి భారతజట్టు 6 వికెట్ల నష్టానికి 321 పరుగులు చేసింది. విరామం తర్వాత ఇంగ్లండ్ పుంజుకుంది. ముఖ్యంగా కెప్టెన్ స్టోక్స్.. సుందర్, అన్షుల్ వికెట్లు తీసి ఎనిమిదేళ్ల తర్వాత ఐదు వికెట్ల ఫీట్ నమోదు చేశాడు. ఓ వైపు సహచరులు ఔటవుతున్నా.. పంత్ మాత్రం పట్టువీడలేదు. ఆర్చర్ ఓవర్లో కళ్లు చెదిరే సిక్సర్.. ఆపై స్టోక్స్ బౌలింగ్‌లో కవర్స్ దిశగా బౌండరీతో అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. ఆ తర్వాత ఆర్చర్ బౌలింగ్‌లో బౌల్డ్ అయిన పంత్.. మరి కొద్ది సేపట్లోకే బుమ్రాను వెనక్కి పంపి భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు. దీంతో భారతజట్టు 114.1ఓవర్లలో 358పరుగుల వద్ద ముగిసింది.

స్కోర్‌బోర్డు...

భారత్ తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)బ్రూక్ (బి)డాసన్ 58, కెఎల్ రాహుల్ (సి)క్రాలే (బి)వోక్స్ 46, సాయి సుదర్శన్ (సి)కర్సే (బి)స్టోక్స్ 61, గిల్ (ఎల్‌బి)స్టోక్స్ 12, పంత్ (బి)ఆర్చర్ 54, జడేజా (సి)బ్రూక్ (బి)ఆర్చర్ 20, శార్దూల్ (సి)డకెట్ (బి)స్టోక్స్ 41, సుందర్ (సి)వోక్స్ (బి)స్టోక్స్ 27, కంబోజ్ (సి)స్మిత్ (బి)స్టోక్స్ 0, బుమ్రా (సి)స్మిత్ (బి)ఆర్చర్ 4, సిరాజ్ (నాటౌట్) 5, అదనం 30. (114.1 ఓవర్లలో ఆలౌట్) 358 పరుగులు. వికెట్ల పతనం: 1/94, 2/120, 3/140, 4/235, 5/266, 6/314. 7/337, 8/337, 9/349, 10/358 బౌలింగ్: వోక్స్ 23-5-66-1, ఆర్చర్ 26.1-3-73-3, కర్సే 21-1-71-0, స్టోక్స్ 24-3-72-5, డాసన్ 15-1-45-1, రూట్ 5-0-19-0

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: క్రాలే (సి)రాహుల్ (బి)జడేజా 84, డకెట్ (సి) జురెల్ (బి)కంబోజ్ 94, పోప్ 20(నాటౌట్), రూట్ 16 (నాటౌట్). అదనం 9. (46 ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 225పరుగులు.

భారత్‌కే మహిళా చెస్ కిరీటం

ఫైనల్లో దివ్యతో తలపడనున్న హంపి
రెండో సెమీస్ టై బ్రేక్‌లో టింగ్జీ - లీపై గెలుపు
ఫిడే మహిళల ప్రపంచకప్

బుటుమి (జార్జియా): ఫిడే మహిళల ప్రపంచకప్ టైటిల్ భారత్‌కు ఖాయమైంది. ఈ టైటిల్‌ను భారత్ తొలిసారిగా వశం చేసుకోనుంది. గురువారం జరిగిన రెండో సెమీస్‌లో తెలుగు తేజం కోనేరు హంపి టై బ్రేక్‌లో చైనాకు చెందిన టింగ్జీ-లీపై 5-3 పాయింట్లతో విజయం సాధించింది. ర్యాపిడ్ టై బ్రేక్ తొలి రెండు గేమ్‌లు డ్రా కావడంతో 2-2పాయింట్లతో సమంగా నిలిచారు. మూడో టై బ్రేక్‌లో హంపి తప్పిదంతో 2-3పాయింట్లతో టింగ్జీ ఆధిక్యత సంపాదించింది. ఆ తర్వాత జరిగిన మూడు టైబ్రేక్‌లను హంపి గెలిచి 5-3 పాయింట్లతో విజయం సాధించింది. దీంతో హంపీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. బుధవారం జరిగిన తొలి సెమీస్‌లో దివ్య దేశ్‌ముఖ్ 1.5-0.5 పాయింట్ల తేడాతో జోంగ్యాయి తాన్(చైనా)పై గెలిచి ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో భారత్‌మహిళలు ఫైనల్‌కు చేరడం ఇదే మొదటిసారి. శనివారం జరిగే ఫైనల్లో ఇద్దరు భారత మహిళా గ్రాండ్‌మాస్టర్లు టైటిల్ కోసం పోటీపడనున్నారు.

క్వార్టర్స్‌కు సాత్విక్ జోడీ

హాంగ్జౌ: చైనా ఓపెన్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ జోరు కొనసాగుతోంది. వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసుకొని క్వార్టర్‌ఫైనల్‌కు చేరారు. గురువారం జరిగిన రెండో రౌండ్‌లో సాత్విక్ జోడి 21-19, 21-19 తేడాతో ఇండోనేషియాకు చెందిన లియో రోలీ కర్నాండో-బగాస్ మౌలానా జంటపై గెలుపొందింది. ఈ మ్యాచ్ 43 నిమిషాలపాటు రసవత్తరంగా సాగింది.

వెలువడినవి

పార్టీ ఎడ్యుకేషన్ సీరీస్
గతితార్కిక భౌతికవాదం
1(బి)
భారతీయ తత్వశాస్త్రం
రూ. 50/-

ఆశయపథం ...అపూర్వ విజయం
రూ. 150/-
అభద్ర మరి కొన్నికథలు
రూ. 150/-
సజీవం కవిత్వం
రూ. 125/-
ప్రజా గానం సామాజిక ఉద్యమ గీతాలు
రూ. 125/-
మీరే ప్రేరణ మీదే సాధన విలువలతో వినూత్న వికాసం
రూ. 180/-
నేనెప్పుడూ కమ్యూనిజానికే సొంతం ఆరుద్ర
రూ. 175/-

PSBH

ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు
visit : www.psbh.in

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68